Crime News

# ది క్రైమ్ న్యూస్

తెలుగు దినపత్రిక

సోమవారం, ఫిబ్రవరి 24, 2025 | సంపుటి - 20 | సంచిక 146 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## విరాట్ అజేయ సెంచరీ..
## పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం..



### చాంపియన్స్ నుంచి ఆతిథ్య జట్టు అవుట్..!

పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. విరాట్ కోహ్లీ అజేయంగా సెంచరీతో అజేయంగా నిలిచాడు. విరాట్‌కు ఇది వన్డేల్లో 51వ సెంచరీ కావడం విశేషం. 111 బంతుల్లో 100 పరుగులు చేసి నాటౌట్ నిలిచాడు. ఇక శ్రేయాస్ అయ్యర్ హాఫ్ సెంచరీతో అలరించాడు. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లో రాణించిన టీమిండియా చాంపియన్స్ ట్రోఫీలో రెండో విజయాన్ని నమోదు చేసింది.

మిగతా 2లో

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా
## జాబ్ క్యాలెండర్

### ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా



**రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్ కు అనుగుణంగా జాబ్ రిక్రూట్మెంట్ క్యాలెండర్ ను అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఆదివారం ప్రజా భవన్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు డిప్యూటీ సీఎం కలిసిన సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. రామగుండంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రాన్ని 100 శాతం జెన్‌కో ఆధ్వర్యంలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల డిప్యూటీ సీఎంకు అసిస్టెంట్ ఇంజనీర్లు కృతజ్ఞతలు తెలిపారు.**

హైదరాబాద్ : జెన్‌కోలో అక్టోబర్ 2024 లో ఇచ్చిన ఎఇ నుంచి ఎడిఇ పదోన్నతులకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వాలని, టీజీ ట్రాన్స్‌కో, డిస్కం కంపెనీల్లో నియామకాలు పదోన్నతుల అంశాలను వారు డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అసిస్టెంట్ ఇంజనీర్ల విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం స్పందిస్తూ ఇటీవల ఇచ్చిన పదోన్నతుల గురించి త్వరలో ఉత్తర్వులు వచ్చేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

2లో

# మహిళా విజేతల చేతుల్లోకి
# ప్రధాని సోషల్ మీడియా ఖాతాలు

### మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా వారికి ఆ బాధ్యత
### 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ ప్రకటన
### ఊబకాయం సమస్యనూ మనవాళ్లు అధిగమించాలి



**మహిళల సాటిలేని స్ఫూర్తిని వేడుక చేసుకోవాలని, గౌరవించాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆదివారం పిలుపు ఇచ్చారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లోని మహిళా విజేతలకు తన వివిధ సోషల్ మీడియా ఖాతాలను తాను అప్పగించగలనని ప్రధాని మోడీ వెల్లడించారు. తన నెలవారీ 'మన్ కీ బాత్'లో మోడీ మాట్లాడుతూ, విజేతలైన ఆ మహిళలు తమ కృషి, అనుభవం గురించి తన సోషల్ మీడియా ఖాతాల్లో వివరించగలరని తెలిపారు. వివిధ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుదలను మోడీ శ్లాఘిస్తూ, 'మహిళల సాటిలేని ఆ స్ఫూర్తిని మనం వేడుక చేసుకోవాలి, గౌరవించాలి' అని విజ్ఞప్తి చేశారు.**

న్యూఢిల్లీ : ప్రధాని ఇదే రీతిలో 2020 మార్చి 8న వివిధ రంగాలకు చెందిన ఏడుగురు ప్రముఖ మహిళలకు తన సోషల్ మీడియా ఖాతాలను అప్పగించారు. 'ఎక్స్', యూట్యూబ్, టెలిగ్రామ్ వంటి వేదికల్లో అనేక లక్షల మంది అనుయాయులు ఉన్న మోడీ సోషల్ మీడియాలో అత్యధికంగా అనుయాయులు ఉన్న ప్రపంచ చేతల్లో ఒకరుగా ఉన్నారు. పెరుగుతున్న ఊబకాయం సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కూడా ప్రజలకు ప్రధాని తిరిగి విజ్ఞప్తి చేశారు. భారత్ ఫిట్‌గా, ఆరోగ్యవంతమైన దేశం కావడానికి అది అవసరమని ఆయన ఉద్ఘాటించారు. ప్రధాని మోడీ ఒక పరిశోధన ఫలితాలను ఉటంకిస్తూ, ప్రతి ఎనిమిది మందిలో ఒకరు ఊబకాయంతో ఇబ్బంది పడుతున్నారని, వారి సంఖ్య గత కొన్ని సంవత్సరాల్లో రెట్టింపు అయిందని తెలియజేశారు. పిల్లల్లో ఇది నాలుగింతలు కావడం మరింతగా కలవరపరుస్తోందని ఆయన చెప్పారు. నూనె వినియోగాన్ని పది శాతం మేర తగ్గించాలని మోడీ పిలుపుఇచ్చారు. ఆ పని చేయవలసిందిగా పది మందికి తాను విజ్ఞప్తి చేస్తానని ఆయన తెలిపారు. వారు అందుకు ప్రతిగా మరి పది మందికి అటువంటి సవాల్ విసరాలని మోడీ కోరారు. ఊబకాయం నివారణకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలకు

2లో

## ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి..
# ఎంపిక చేసిన ఆప్



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకురాలు, మాజీ సీఎం అతిషి ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఎన్నికయ్యారు. ఆప్ శాసనసభా పక్ష సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా ఒక మహిళ ఎంపిక కావడం ఇదే తొలిసారి. ఆదివారం ఆప్ శాసనసభా పక్ష సమావేశం జరిగింది. 22 మంది ఆప్ ఎమ్మెల్యేలు ఇందులో పాల్గొన్నారు. ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి పేరును ఎమ్మెల్యే సంజీవ్ ఝా ప్రతిపాదించారు. ఢిల్లీ సీఎం రేఖ గుప్తాను ఎదుర్కోవడానికి బలమైన మహిళా నేతగా అతిషిని పేర్కొన్నారు. దీంతో ఆప్ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఆమెను ఎన్నుకున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా తనను ఎన్నుకోవడం పట్ల అతిషి హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచినందుకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, పార్టీ ఎమ్మెల్యేకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. 'బలమైన ప్రతిపక్షం ప్రజల గొంతును లేవనెత్తుతుంది. బీజేపీ ఇచ్చిన అన్ని వాగ్దానాలు నెరవేర్చేలా ఆప్ ప్రయత్నిస్తుంది' అని అన్నారు. మరోవైపు ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరిగాయి. 48 స్థానాలను గెలుచుకున్న బీజేపీ

మిగతా 2లో

## భారత్‌లో ట్రంప్ ప్రకంపనలు

### ఎన్నికల్లో అమెరికా సాయంపై దుమారం
### దర్యాప్తు చేయడానికి సిద్ధమైన ఈడీ
### సహాయం నిజం కాదు: వాషింగ్టన్ పోస్ట్

న్యూఢిల్లీ : భారత్‌కు 21 మిలియన్ డాలర్ల సహాయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర ఆరోపణలు దేశంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచేందుకు 21 మిలియన్ డాలర్ల (సుమారు రూ.182 కోట్లు) సహాయాన్ని భారత్‌కు అందించడం ద్వారా 2024 సాధారణ లోక్‌సభ ఎన్నికల్లో అమెరికా జోక్యం చేసుకుందని వస్తున్న ఆరోపణలపై వివిధ కేంద్ర సంస్థలతో దర్యాప్తు చేయించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది. 'నీకది.. నాకిది' తరహాలో ఇదో కిక్‌బ్యాక్ పథకమని ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు.

2లో

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం..

### సహాయకచర్యలపై రాహుల్ గాంధీ ఆరా



హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. టన్నెల్ వద్ద జరుగుతున్న సహాయక చర్యల గురించి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ.. సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్నారు. బాధితులను రక్షించేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆరా తీశారు. ఇరువు నేతలు దాదాపు 20 నిమిషాలపాటు మాట్లాకున్నారు. ఘటన జరిగిన వెంటనే మంత్రి ఉత్తమ్ అక్కడికి వెళ్లారని, అక్కడే ఉండి పరిస్థితిని సమీక్షిస్తున్నారని చెప్పారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆరపరేషన్‌లో పాల్గొంటున్నాయన్నారు. క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. సొరంగంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేయాలని రాహుల్ సూచించారు. అయితే ప్రమాదం జరిగి 24 గంటలు గడుస్తుండటం, సహాయక చర్యలకు ఆటంకాలు ఏర్పడటంతో సొరంగంలో చిక్కుకున్నవారు సజీవంగా ఉన్నారా అనే అనుమానాలు

మిగతా 2లో

## భారత్‌లో 7 ప్రాజెక్టులకు యుఎస్ ఎయిడ్ నిధులు

### అవి 'ఓటర్ల సంఖ్య పెంపుదల'తో సంబంధం లేనివి
### ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక




2

న్యూఢిల్లీ : భారతీయ ఎన్నికలపై ప్రభావంలో యుఎస్ ఎయిడ్ పాత్ర ఉందనే ఆరోపణలతో రాజకీయ వివాదం రేగుతున్న నేపథ్యంలో ఆ సంస్థ 202324లో 750 మిలియన్ డాలర్లు విలువ మేరకు ఏడు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తాజా వార్షిక నివేదిక వెల్లడించింది. 202324కు సంబంధించిన ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం, 'ప్రస్తుతం భారత ప్రభుత్వంతో

## అప్పుడు రేవంత్ రెడ్డి
# బిజెపిలో చేరుతారు

### కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి
### బిజెపి రక్షణ కవచంగా నిలిచింది
### గతంలో కాళేశ్వరం ప్రమాదంపైన అఘామేఘాలపై స్పందించిన కేంద్రం..సుంకిశాల,ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంపై స్పందించడం లేదు
### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ఢిల్లీలోని బిజెపి ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా నిలబడుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. సిఎం రేవంత్ రెడ్డిని, తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి ఎందుకు కాపాడుతుందో అన్న అంశం మిలియన్ డాలర్ ప్రశ్నగా మారిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సరైన సమయంలో బిజెపిలో చేరుతానని హామీ ఇచ్చి లోపాయికారి ఒప్పందం చేసుకోవడం వల్లనే తెలంగాణ కేంద్ర మంత్రులతో సహా మొత్తం బిజెపి నాయకులు రేవంత్ రెడ్డిని కాపాడుతూ రక్షణ కవచంగా నిలుస్తున్నారని ఆరోపించారు.**



హైదరాబాద్ : రాజకీయంగా ఢిల్లీలో కొట్లాడుతూ తెలంగాణలో మాత్రం బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్ని రకాల రక్షణలను కల్పిస్తూ కాపుకాస్తుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాదాపు 15 నెలల కాలంలో ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అనేక స్కామ్‌లకు పాల్పడుతున్నా, కేంద్ర ప్రభుత్వం కనీసం ఇప్పటిదాకా స్పందించలేదని అన్నారు. ఒకప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదంపైన ఆగమేఘాల మీద స్పందించి కేంద్ర ప్రభుత్వ సంస్థలను రంగంలోకి దించి, విచారణల పేరుతో వేధింపులకు పాల్పడిన బిజెపి ప్రభుత్వం ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో సుంకిశాల ప్రాజెక్టులో రిటైనింగ్ వాల్ కూలిన ప్రమాదంతో పాటు తాజాగా ఎస్ఎల్‌బిసి

2లో

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ క్యాలెండర్

విద్యుత్ ఉద్యోగులంతా తెలంగాణలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా తీవ్రంగా శ్రమించాలని, విద్యుత్ సంస్థలో ఉద్యోగం సేవా భావనతో కూడినదని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టు హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, ఏఈలు యాదగిరి, సమీర్, పిల్లి రాజు, అనిల్ రెడ్డి, నాగరాజు, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో 7 ప్రాజెక్టులకు యుఎస్ ఎయిడ్ నిధులు

భాగస్వామ్యంలో యుఎస్ ఎయిడ్ మొత్తం 750 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో ఏడు ప్రాజెక్టులను అమలు చేస్తోంది'. 202324 ఆర్థిక సంవత్సరం కోసం ఏడు ప్రాజెక్టుల కింద యుఎస్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎస్ ఎయిడ్) మొత్తం రూ. 97 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 825 కోట్లు) మేరకు బాధ్యత తీసుకుందని ఆ నివేదిక తెలియజేసింది. ద్వైపాక్షిక ఆర్థిక సహాయ పథకాలకు సంబంధించిన నోడల్ విభాగమైన ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఆ నివేదికలో 202324లో నిధులు సమకూర్చిన ప్రాజెక్టుల వివరాలు కూడా పంచుకున్నది. ఆ సంవత్సరం వోటర్ల సంఖ్య పెంపుదల కోసం ఏవిధమైన నిధులూ సమకూర్చలేదు. కానీ వ్యవసాయ, ఆహార భద్రత కార్యక్రమం, నీరు, పారిశుద్ధం, హైజీన్ (వాష్), పునర్వినియోగ ఇంధన శక్తి, విపత్తు నిర్వహణ, ఆరోగ్య రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఎలాన్ మస్క్ సారథ్యంలోని డోజ్ (ప్రభుత్వ సామర్థ విభాగం) తాము 'వోటర్ల సంఖ్య' పెంపుదల కోసం భారత్‌కు 21 మిలియన్ డాలర్ల గ్రాంట్‌ను రద్దు చేశామని ప్రకటించిన తరువాత ఈ నెల ప్రథమార్ధంలో రాజకీయ వివాదం రేగింది.

# భారత్‌లో ట్రంప్ ప్రకంపనలు

## కాంగ్రెస్ వైపే అందరి చూపు

మస్క్ ఆధ్వర్యంలోని డోజ్ శాఖ చేసిన ఆరోపణలతో అన్ని వేళ్లూ విపక్ష కాంగ్రెస్ వైపు తిరిగాయి. కేంద్రంలోని బీజేపీని గద్దె దించడానికి అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ ద్వారా రాహుల్ గాంధీయే ఆ సహాయాన్ని అందుకున్నారంటూ బీజేపీ నేతలు దాడికి దిగారు. బీజేపీ హయాంలోనే ఇది జరిగిందని ఆరోపణలు రావడంతో దర్యాప్తుకు కేంద్రం ఆదేశించింది. ఎక్కడి నుంచి దర్యాప్తు చేయాలి? ఈ అంశంపై దర్యాప్తు ఎలా, ఎక్కడి నుంచి ప్రారంభించాలి అనే అంశాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పరిశీలిస్తున్నది. మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేద్దామంటే దీనికి సంబంధించి దేశంలో ఇంతవరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అందుకే సీబీఐ, పోలీసు శాఖల సహాయం తీసుకోవాలని ఈడీ యోచిస్తున్నది. ఈ నిధుల అంశంపై భారత్‌లో రాజకీయ దుమారం చెలరేగింది. అమెరికా ఆరోపణలపై ఇప్పటికే భారత విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా చర్య భారత్ ఎన్నికలలో జోక్యం చేసుకోవడమేనని ఆరోపించింది. దీనిపై దర్యాప్తు చేయాలని నిర్ణయించింది. ఇది రాజకీయ విమర్శలకు కూడా తావిచ్చింది. ఈ అంశం వెల్లడి వెనుక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హస్తం ఉందని బీజేపీ ఆరోపించింది. యూఎస్‌కు చెందిన ఫైనాన్సియర్ జార్జి సోరోస్‌తో కుమ్మక్కై ప్రధాని మోదీపై ద్వేషాన్ని సృష్టించడం ద్వారా భారత దేశ ప్రజాస్వామ్యం, సార్వభౌమాధికారాన్ని దెబ్బతీయడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేస్తున్నదని విమర్శించింది. భారత్‌లో డీప్ స్టేట్ ఆస్తులను నిలబెట్టుకోవడానికి ఈ నిధులను వినియోగించారని బీజేపీ ఆరోపించింది. ఈ వ్యవహారాన్ని తేల్చేందుకు సమగ్ర దర్యాప్తు అవసరమని బీజేపీ నేత ప్రదీప్ భండారి పేర్కొన్నారు. డోజ్‌ది తప్పుడు వాదన.. ఒక పక్క ట్రంప్ ఆరోపణలు భారత్‌లో తీవ్ర ప్రకంపనలు సృష్టించగా, అలాంటిదేమీ లేదని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. భారత్‌కు 21 మిలియన్ డాలర్ల సహాయం చేసినట్టు ట్రంప్ ఆరోపించారని, అయితే దానికి సంబంధించి ఎలాంటి రికార్డులు లేవని ఆ పత్రిక ఒక కథనంలో పేర్కొంది. అసలు భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచే పథకం కానీ, దానికి నిధుల సహాయం కానీ ఏమీ లేవని స్పష్టం చేసింది.దీనిపై కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా మాట్లాడుతూ బీజేపీని ఓడించడానికి రాహుల్ గాంధీ విదేశీ సహాయం కోరారని ఆ పార్టీ నేతలు చేసిన ఆరోపణలు అబద్ధమని తేలాయన్నారు. ఈ నిజం బయటకు వచ్చిన తర్వాత బీజేపీ నేతలు నీళ్లు నములుతున్నారని విమర్శించారు. వారు ముఖం ఎక్కడ పెట్టుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం..

వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలంలో పెద్దమొత్తంలో బురద పేరుకుపోవడం, నీరు ఊరుతున్నది. కరెంటు సరఫరా నిలిచిపోవడంతోపాటు ఆక్సిజన్ సరఫరా లేకపోవడంతో సందేహం నెలకొన్నది. సహాయక చర్యల్లో 24 మందితో కూడిన ఆర్మీ బృందం పాల్గొంటున్నది. అదేవిధంగా 130 మంది ఎన్డీఆర్ఎఫ్, 24 మంది హైడ్రా బృందం, 24 మందితో కూడిన సింగరేణి కాలరీస్ రెస్క్యూ టీమ్, 120 మంది ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొంటున్నారు.

# తెలంగాణలో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్.. ఎందుకో తెలుసా..?

హైదరాబాద్ : మందు బాబులకు బ్యాడ్ న్యూస్. ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు మద్యం దుకాణాలను మూసివేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. 25వ తేదీ సాయంత్రం 4 గంటల నుంచి 27 సాయంత్రం 4 గంటల వరకు వైన్ షాపులు మూసి ఉండనున్నాయి. మద్యం దుకాణాలతో పాటు కల్లు దుకాణాలు, బార్లు, రెస్టారెంట్లు కూడా బంద్ కానున్నాయి. వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ స్థానానికి, మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ స్థానానికి 27న ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి కూడా అదే రోజు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల పరిధిలో మద్యం దుకాణాలను మూసివేయనున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



# అప్పుడు రేవంత్ రెడ్డి బిజెపిలో చేరుతారు

సొరంగంలో జరిగిన పెను ప్రమాదాలపైన కనీసం స్పందించడం లేదని చెప్పారు. గతంలో ఎన్‌డిఎస్ఏ, ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలు కేంద్రం ఆదేశాల మేరకు స్పందించిన విధంగానే కనీసం జరిగిన ప్రమాదాలపైన విచారణ చేసి, కారణాలు కనుక్కొని ప్రజలకి వివరిస్తాయా..లేదా..?.. ఎప్పటిలాగానే ఇక్కడి కాంగ్రెస్ ముఖ్యమంత్రిని కాపాడేందుకు ప్రయత్నం చేస్తాయా..? అన్న విషయాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సాక్ష్యాదారాలతో ఫిర్యాదు చేసినా కేంద్రం మౌనం వహిస్తున్నది. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ బిజెపిపైన విమర్శలు చేస్తూ పోరాటం చేస్తున్నానని చెప్పుకొని తిరుగుతుంటే, ఆశ్చర్యంగా ఇక్కడ తెలంగాణలో మాత్రం కాంగ్రెస్, బిజెపి పార్టీలు కలిసి పనిచేస్తున్న విషయం అనేకసార్లు స్పష్టమైందని కెటిఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం యొక్క 1337 కోట్ల కేంద్ర పట్టణాభివృద్ధి, పురపాలక శాఖ నిధులను రేవంత్ రెడ్డి తన సొంత బావమరిదికి అప్పనంగా కట్టబెట్టి, అమృత్ పథకంలో చేసిన స్కాం తాలూకు పూర్తి వివరాలను కేంద్ర ప్రభుత్వానికి స్వయంగా వెళ్లి అందజేశామని, అయితే సాక్ష్యాలు అందించినా.. ఇప్పటిదాకా కనీసం కేంద్రం స్పందించకుండా రేవంత్ రెడ్డిని కాపాడుతుందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వయంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ నిర్మాణరంగ సంస్థల నుంచి చదరపు అడుగుకి 150 రూపాయల చొప్పున రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ఆర్ఆర్ టాక్స్ పేరిట పన్నును వసూలు చేస్తుందని చెప్పిన అంశం పైన ఇప్పటిదాకా బిజెపి ఒక్క మాట కూడా మాట్లాడలేదు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రి పొంగులేటిపైన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేసి, భారీగా నగదుతో పాటు ఆస్తులను గుర్తించినట్లుగా వార్తలు వచ్చి ఐదు నెలలు దాటిన ఇప్పటిదాకా కనీసం ప్రకటన కూడా చేయలేదు అన్నారు. తాను చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అవినీతి పైన, అరాచకాల పైన వెంటనే స్పందించి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కెటిఆర్ డిమాండ్ చేశారు.

# మహిళా విజేతల చేతుల్లోకి ప్రధాని సోషల్ మీడియా ఖాతాలు

నచ్చజెప్పేందుకు ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా సహా ప్రముఖ వ్యక్తులు కొందరి సందేశాలను ప్రధాని ఈ సందర్భంగా వినిపించారు. ఈ నెల 28న జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పరిశోధన శాలలు లేదా నక్షత్ర శాలలు సందర్శించడం ద్వారా 'ఒక రోజు సైంటిస్ట్' అయ్యేందుకు ప్రయత్నించవలసిందిగా ప్రజలకు మోడీ తన రేడియో ప్రసంగంలో విజ్ఞప్తి చేశారు. 'స్పేస్, సైన్స్ వలె భారత్ శీఘ్రంగా పటిష్ఠమైన గుర్తింపు పొందుతున్న మరొక రంగం ఉంది అది ఎఐ అంటే కృత్రిమ మేధ. ఇటీవల నేను భారీ ఎఐ మహాసభలో పాల్గొనేందుకు పారిస్ వెళ్లాను. అక్కడ ఈ రంగంలో భారత ప్రగతిని ప్రపంచం కొనియాడింది. మన దేశంలో ప్రజలు ఇప్పుడు ఎఐని ఎలా వినియోగిస్తున్నారో ఉదాహరణలు కూడా మనం చూస్తున్నాం' అని ఆయన చెప్పారు. బోర్డు పరీక్షలకు హాజరవుతునన విద్యార్థులను 'సంతోషంగా, ఒత్తిడి రహితంగా' ఉండవలసిందని మోడీ కోరారు. కొత్త విధానం 'పరీక్ష పే చర్చా' వివిధ వర్గాల నుంచి అభిమానాన్ని చూరగొన్నదని ఆయన తెలియజేశారు. ప్రస్తుతం సాగుతున్న చాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్ గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, ఈ రోజుల్లో సర్వత్రా క్రికెట్ వాతావరణం ద్యోతకం అవుతోందని చెప్పారు. 'క్రికెట్‌లో ఒక సెంచరీ కలిగించే అనుభూతి గురించి మన అందరికీ తెలుసు. కానీ ఈరోజు నేను మీతో క్రికెట్ గురించి మాట్లాడబోవడం లేదు. కానీ అంతరిక్షంలో భారత్ సాధించిన అద్భుత సెంచరీ గురించి మాట్లాడుతున్నాను. క్రితం నెల దేశం ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని తిలకించింది. ఇది కేవలం ఒక సంఖ్య కాదు, ప్రతి రోజు స్పేస్ సైన్స్‌లో కొత్త పుంతలు తొక్కాలన్న మన సంకల్పాన్ని కూడా ఇది ప్రతిబింబిస్తోంది' అని ప్రధాని తెలిపారు. 'మన అంతరిక్ష ప్రస్థానం ఒకింత నింపాదిగా మొదలైంది. ప్రతి అడుగులో సవాళ్లు ఎదురయ్యాయి. కానీ మన సైంటిస్టులు ముందుకు సాగుతూనే వాటిని అధిగమించారు. క్రమేణా ఈ రోదసి ప్రస్థానంలో మన విజయాల జాబితా నిడివి పెరుగుతూనే ఉన్నది. ప్రయోగ వాహక నౌకల ఉత్పత్తి, చంద్రయాన్, మంగళ్‌యాన్, ఆదిత్య ఎల్1 లేదా ఒక్క రాకెట్‌తో ఏకబిగిని 104 ఉపగ్రహాలను రోదసిలోకి పంపడమనే కనివిని ప్రయోగం వంటివి ఇస్రో విజయాల పరిధి సువిశాలమైనదని చాటుతున్నాయి' అని మోడీ చెప్పారు. గడచిన పది సంవత్సరాల్లోనే ఇతర దేశాల ఉపగ్రహాలు అనేకం సహా సుమారు 460 ఉపగ్రహాలను ప్రయోగించినట్లు ఆయన తెలియజేశారు. ఇటీవలి సంవత్సరాల్లో మరొక ముఖ్య అంశం భారత రోదసి శాస్త్రవేత్తల బృందంలో మహిళల భాగస్వామ్యం నిరంతరం పెరుగుతుండడం అని మోడీ పేర్కొన్నారు, 'ప్రస్తుతం రోదసి రంగం మన యువజనులకు ఫేవరైట్ కావడంచూసి నేను చాలా ఆనందిస్తున్నాను' అని ఆయన చెప్పారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా పాటిస్తున్నట్లు మోడీ చెబుతూ, భారత 'నారీ శక్తి'కి సెల్యూట్ చేయవలసిన ప్రత్యేక సందర్భం ఇది అని అన్నారు. హన్సా మెహతా కృషి గురించి ప్రధాని ప్రధానంగా ప్రస్తావిస్తూ, జాతీయ పతాకం తయారీ నుంచి దాని కోసం తమ ప్రాణాలు త్యాగం చేయడం వరకు దేశవ్యాప్తంగా మహిళల తోడ్పాటును ఆమె వెలుగులోకి తెచ్చారని చెప్పారు.

# విరాట్ అజేయ సెంచరీ.. పాకిస్తాన్‌పై భారత్ ఘన విజయం..

పాక్ విధించిన లక్ష్యాన్ని టీమిండియా 42.3 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 244 పరుగులు చేసింది. ఐసీసీ టోర్నీలో మరోసారి పాక్‌పై టీమిండియా ఎదురేలేదని నిరూపించింది. ఈ ఓటమితో పాకిస్తాన్ చాంపియన్స్ ట్రోఫీ నుంచి దాదాపుగా వైదొలిగినట్లే. దుబాయి వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలుత పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలౌట్ అయింది. పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను బాబర్ ఆజం, ఇమామ్ ఉల్ హక్ తొలి వికెట్‌కు 41 పరుగులు జోడించారు. ఈ జోడిని హార్దిక్ పాండ్యా విడగొట్టాడు. పాండ్యా బౌలింగ్‌లో బాబర్ వికెట్ కీపర్ రాహుల్‌కు క్యాచ్ ఇచ్చి అవుట్ అయ్యాడు. 26 బంతుల్లో ఐదు ఫోర్ల సహాయంతో 23 పరుగులు చేసి బాబర్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత ఇమామ్ ఉల్ హక్ రన్ అవుట్ అయ్యాడు. 26 బంతుల్లో 10 పరుగులు మాత్రమే చేశాడు. 47 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన పాకిస్తాన్ ఇన్నింగ్స్‌ను సౌద్ షకీల్, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఇద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. షకీల్ తన వన్డే కెరీర్‌లో నాల్గో అర్ధ సెంచరీ సాధించాడు. ఈ భాగస్వామ్యాన్ని అక్షర్ పటేల్ బ్రేక్ చేశాడు. రిజ్వాన్‌ను అక్షర్ క్లీన్ బౌల్డ్ చేశాడు. 77 బంతుల్లో మూడు ఫోర్లతో 46 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఆ తర్వాత పాకిస్తాన్ వరుస వికెట్లు కోల్పోయింది. కొద్దిసేపటికే షకీల్ 76 బంతుల్లో ఐదు ఫోర్లతో 62 పరుగులు చేసిన హార్దిక్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. తైబ్ తాహిర్ (4), సల్మాన్ అలీ ఆఘా (19) పరుగులు చేసి అవుట్ అయ్యారు. ఆ తర్వాత షాహిద్ అఫ్రిది డకౌట్ కాగా.. నషీమ్ షా 14, హరీస్ రవుఫ్ 8 పరుగులు చేసి అవుట్ అయ్యారు. కుల్దీప్ మూడు వికెట్లు, హార్దిక్ పాండ్యాకు మూడు, హర్షిత్ రాణా, అక్షర్, జడేజా తలో వికెట్ దక్కింది. ధాటిగా టీమిండియా బ్యాటింగ్.. ఇక 242 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 42.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేరుకుంది. కెప్టెన్ రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించగా.. ఆది నుంచే రోహిత్ శర్మ పాక్ బౌలింగ్‌పై ఎదురుదాడి చేశాడు. వరుస ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో షాహిన్ అఫ్రిది వేసిన ఫుల్ లెన్త్ బాల్‌కు క్లీన్ బౌల్డ్ అయ్యాడు. రోహిత్ 15 బంతుల్లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 20 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరాడు. ఆ తర్వాత శుభ్‌మన్ గిల్‌తో కలిసి విరాట్ కోహ్లీ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. 52 బంతుల్లో ఏడు ఫోర్ల సహాయంతో 46 పరుగులు చేసిన గిల్ అవుట్ అయ్యాడు. రెండో వికెట్‌కు 69 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. గిల్ అవుట్ అయ్యాక బ్యాటింగ్‌కు వచ్చిన శ్రేయాస్ అయ్యర్ విరాట్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులెత్తించాడు. ఈ క్రమంలోనూ విరాట్, అయ్యర్ ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు. ఇద్దరూ మూడో వికెట్‌కు 104 పరుగులు జోడించారు. 67 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 56 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. హార్దిక్ పాండ్యా (8), అక్షర్ పటేల్ (3నాటౌట్)తో కలిసి టీమిండియాను గెలుపు తీరాలకు చేర్చాడు. పాక్ బౌలర్లలో షాహిన్ అఫ్రిదికి రెండు, అబ్రార్, ఖుష్దిల్ షాకు చెరో వికెట్ దక్కాయి. వన్డేల్లో విరాట్ 51వ సెంచరీ.. వన్డేల్లో విరాట్ కోహ్లీ 51వ సెంచరీని నమోదు చేశాడు. 111 బంతుల్లో 100 పరుగులు చేసిన తర్వాత అతను నాటౌట్‌గా నిలిచాడు. అయితే, ఒక దశలో పాకిస్తాన్ విరాట్ సెంచరీ చేయకుండా ఉండటానికి కుట్ర చేసినట్లుగా అనిపించింది. షాహిన్ అఫ్రిది పదేపదే వైడ్లు వేయడంతో సెంచరీని అడ్డుకునేందుకు ప్రయత్నించినట్లుగా అంతా భావించారు. 43వ ఓవర్‌లో భారత్ గెలిచేందుకు నాలుగు పరుగులు అవసరం కాగా.. కోహ్లీ సెంచరీ చేసేందుకు ఐదు పరుగులు అవసరం. 43వ ఓవర్ మొదటి బంతికి కోహ్లీ ఒక పరుగు తీశాడు. అక్షర్ ఆ తర్వాత బంతికి ఒక పరుగు తీయగా.. మూడో బంతిని విరాట్ ఫోర్‌గా మలిచి సెంచరీని పూర్తి చేసుకోగా.. టీమిండియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. విరాట్ కోహ్లీ వన్డేల్లో 14వేల పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. వన్డేల్లో వేగంగా 14వేల పరుగులు చేసిన క్రికెటర్‌గా ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. కోహ్లీ 287 వన్డే ఇన్నింగ్స్‌లో 14వేలు పూర్తి చేసి.. టీమిండియా దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ చేసి.. ఈ మైలురాయిని అందుకున్నాడు. హారిస్ రవూఫ్ బోలింగ్‌లో ఫోర్ కొట్టిన విరాట్.. టీమిండియా మాజీ ప్లేయర్ సచిన్, శ్రీలంక ఆటగాడు కుమార సంగక్కరను అధిగమించాడు. టోర్నీ నుంచి దాదాపుగా పాక్ అవుట్.. చాంపియన్స్ ట్రోఫీలో ఆతిథ్య జట్టు పాకిస్తాన్ ఆశలు అడియాశలయ్యాయి. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా విజయం సాధించి.. రేసులో ఉండాలని భావించిన పాకిస్తాన్‌కు నిరాశే ఎదురైంది. టీమిండియాపై పరాజయంతో టోర్నీపై ఆశలు గల్లంతయ్యాయి. డిపెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన ఆ దేశానికి తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై ఘోర పరాజయం పాలైంది. టోర్నీలో నిలువాలంటే.. టీమిండియాపై తప్పనిసరిగా సరిగా గెలువాల్సిన పరిస్థితి. ఈ మ్యాచ్‌లో విజయంతో టీమిండియా సెమీస్‌కు చేరువైంది. అదే సమయంలో, పాకిస్తాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి దాదాపుగా నిష్క్రమించింది. లేదంటే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది. గ్రూప్–ఏలో పాయింట్ల పట్టికలో నాలుగు పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నది. పాకిస్తాన్ నాలుగో స్థానంలో ఉన్నది. ఆడిన రెండు మ్యాచుల్లోనూ ఘోర పరాజయం పాలైంది. పాకిస్తాన్ ఈ నెల 27న బంగ్లాదేశ్‌తో తలపడనున్నది. టీమిండియా మూడో మ్యాచ్‌ను మార్చి 2న న్యూజిలాండ్‌తో ఆడుతుంది.



## ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలిగా అతిషి.. ఎంపిక చేసిన ఆప్

దేశ రాజధానిలో తిరిగి అధికారంలోకి వచ్చింది. ఆప్ 22 సీట్లలో విజయం సాధించగా కాంగ్రెస్ ఒక్క స్థానంలో కూడా గెలువలేకపోయింది. సోమవారం నుంచి మూడు రోజులపాటు ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి.

# పాక్, బంగ్లాదేశ్ మధ్య మళ్లీ వాణిజ్య బంధం

## పాక్ రేవు నుంచి బంగ్లాదేశ్‌కు బియ్యం నౌక పయనం

ఇస్లామాబాద్ : 1971లో దేశ విభజన తరువాత పాకిస్తాన్, బంగ్లాదేశ్ సరాసరి వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించాయి. మొదటిసారిగా ప్రభుత్వ ఆమోదిత సరకుల నౌక పోర్ట్ ఖాసిమ్ నుంచి బయలుదేరిందని ఒక మీడియా వార్త తెలిపింది. పాకిస్తాన్ వాణిజ్య సంస్థ (టిసిపి) ద్వారా 50 వేల టన్నుల పాకిస్తానీ బియ్యం కొనుగోలుకు బంగ్లాదేశ్ అంగీకరించింది. ఈ మేరకు ఈ నెల ప్రథమార్ధంలో ఒక ఒప్పందం కుదిరింది. 'మొదటిసారిగా ప్రభుత్వ కార్గోలో పాకిస్తాన్ జాతీయ నౌకాయాన సంస్థ (పిఎన్ఎస్‌సి) నౌక బంగ్లాదేశ్‌లోని ఒక రేవులో లంగరు వేస్తుంది. సాగరయాన వాణిజ్య సంబంధాల్లో అది గణనీయమైన మైలురాయి అవుతుంది' అని 'ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' వార్తా పత్రిక తెలియజేసింది. తూర్పు పాకిస్తాన్ 1971లో పాకిస్తాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ పేరిట స్వతంత్ర దేశంగా అవతరించింది. సరకుల రవాణా 1971 తరువాత పునరుద్ధరించిన అధికారిక వాణిజ్యయ సంబంధాలకు తొలి సంకేతం అయింది. ఈ నెల ప్రథమార్ధంలో ఖరారు చేసిన ఒప్పందం కింద బంగ్లాదేశ్ టిసిపి ద్వారా పాకిస్తాన్ నుంచి 50 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకుంటుంది. నౌకల ద్వారా రవాణా రెండు దశలుగా జరుగుతుంది. తక్కిన 25 వేల టన్నుల బియ్యాన్ని మార్చి ప్రథమార్ధంలో బంగ్లాదేశ్‌కు పంపుతారు.

# బిసి అభ్యర్థులకు కెసిఆర్ మద్దతు ఇవ్వాలి: జాజుల

## బిసి అభ్యర్థులకు మద్దతిచ్చి మీ విశ్వసనీయత నిలుపుకోండి

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు కోరుతూ కెసిఆర్‌కు జాజుల లేఖ

హైదరాబాద్: తెలంగాణలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థులైన నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ నియోజక వర్గం నుండి పూల రవీందర్, అలాగే కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్ మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ నుండి ప్రసన్న హరికృష్ణ, ఇదే ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి మల్క కొమురయ్యలకు మద్దతు ఇచ్చి గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కెసిఆర్)ను కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్థులను నిలుపునందున, బీసీల అభ్యర్థనను దృష్టిలో పెట్టుకొని చట్టసభల్లో బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని ఇంకా పెంచాల్సిన గురుతర బాధ్యతను మీ భుజాలకు ఎత్తుకొని ఈ ఎన్నికల్లో బీసీలకు మద్దతు ఇచ్చి బీసీల పక్షపాతిగా నిలబడాలని కోరారు. ఈ మేరకు కెసిఆర్‌కు ఆయన ఆదివారం లేఖ రాశారు. ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ తరపున మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, ఉపాధ్యాయ యూనియన్లు ఏకపక్షంగా రెడ్డి సామాజిక వర్గానికి మద్దతుగా నిలిచాయని, రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన వారిని గెలిపించాలని ఇప్పటికే ఆ రెండు పార్టీలు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్సీలుగా బీసీలకు అవకాశం ఇవ్వని కారణంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అంతా ఏకమై ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు నియోజకవర్గాల నుండి బీసీ అభ్యర్థులను బరిలో నిలపడం జరిగిందని జాజుల ఆ లేఖలో వివరించారు. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, మీ కుమార్తె కవిత కూడా బీసీ విషయాలపై తరచూ సభలు, సమావేశాలు నిర్వహిస్తుండడం, బీసీల కోసం తాను కూడా కొట్లాడుతానని ముందుకు రావడం అభినందనీయమేనని అన్నారు. అయితే కవిత బీసీ వాదం ఎత్తుకున్నప్పటి నుండి బీసీ సమాజం నుండి కొన్ని ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నానని ఆ లేఖలో వెల్లడించారు. నిజంగా కవిత బీసీల కోసం చిత్తశుద్ధితో వ్యవహరిస్తే టిఆర్ఎస్ పార్టీ తరపున, అలాగే కవిత స్వయంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని సవివరంగా విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. 60 శాతం పైగా ఉన్న బీసీ జనాభా నేడు చట్టసభల్లో 18 శాతం కూడా రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా తరతరాలుగా అన్యాయం జరుగుతూనే వస్తున్నదని, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత కూడా బీసీలకు సామాజిక న్యాయం జరుగుతుందని బీసీ సమాజం ఎంతో విశ్వసించినప్పటికీ నేటి వరకు నెరవేరడం లేదని అన్నారు బీసీలను అన్ని రాజకీయ పార్టీలు కరివేపాకు లాగా వాడుకుని జెండాలు మోసే కార్యకర్తలుగా, ఓట్లు వేయించుకోవడానికి ఉపయోగించుకుంటున్నారే తప్ప రాజకీయ అధికారంలో జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించడం లేదని పేర్కొన్నారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రజాస్వామ్య పార్టీగా తెలంగాణ ఉద్యమ నాయకుడిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న రాజకీయవేత్తగా, బీసీల విషయంలో సామాజిక న్యాయం సాధించే ఈ దశలో బీసీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు టిఆర్ఎస్ పార్టీ తరపున మద్దతు ప్రకటించాలని, ఈ చారిత్రక అవసరాన్ని మీకు ప్రత్యేకంగా గుర్తు చేస్తూ మీకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# సమాజ సేవకు మహా సంకల్పం అవసరం

## • పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్

**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** సమాజ సేవకు మహాసంకల్పం అవసరమని పీఏసీఎస్ చైర్మన్ కాకి రాల హరిప్రసాద్ అన్నారు. తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ జన్మదినం సందర్భంగా ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన యువకులు రక్తదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ మాట్లాడుతూ.... రక్తదానం మహాదానమని, ఆపద సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు రక్తం అవసరం అవుతుందన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూత అందించాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేసే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. యువత సేవా కార్యక్రమాలను రూపొందించుకొని ముందుకు సాగడం అభినందనీయమన్నారు. రాజకీయాలు ప్రజల బాగు కోసమేనని, ప్రజలను అభివృద్ధికి తీసుకురావడమే ధ్యేయంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, కాకిరాల అభిమానులు, పలు గ్రామాల నాయకులు తదితరులు, పాల్గొన్నారు.





# పట్టభద్రులు, టీచర్స్‌తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదు...

## • బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి23(ది క్రైమ్ న్యూస్): జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని , మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్సర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనవడ సాధించలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల , టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల, టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా .నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని, నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడు ఆయన మాట్లాడింది, కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేతకాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులపైనే ఉందన్నారు. ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. అందుకే కాంగ్రెస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా నిలబెట్టే లేకపోయిందని ఎద్దేవా చేశారు. కమిషన్ల ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని, ప్రజాభవన్ వేదికగా ఈ తంతు జరుగుతుందన్నారు. మైనార్టీలు గుడ్డిగా కాంగ్రెస్‌కు ఓటు వేసే రోజులు పోయాయన్నారు. మైనార్టీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, మైనార్టీలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్ధిక్ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

# నేటి ముఖ్యమంత్రి ప్రచార సభను విజయవంతం చేయండి

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నేడు సాయంత్రం నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభకు నియోజకవర్గంలోని పట్టభద్రులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేంద్ర రెడ్డికి మద్దతుగా పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగిస్తారని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.కావున నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ప్రకటించే పట్టభద్రులు,ప్రజలు తప్పనిసరిగా అధిక సంఖ్యలో హాజరై ప్రచారసభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.



# మీ ఓటుతో ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి గెలుపుకు సహకరించండి

## - కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రెడ్డిగాని రాజు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూరు,లక్ష్మీదేవిపల్లి గ్రామాల్లో 47మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా ఆదివారం కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు రెడ్డిగాని రాజు ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్డిగాని రాజు మాట్లాడుతూ.... తెలంగాణలో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు నెలకొల్పి నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య,మధ్య తరగతి విద్యార్థులకు ఫీజులో వెసులుబాటు కల్పించడంతో పాటు తన విద్యాసంస్థల్లో ఉపాది అవకాశాలు కల్పిస్తూ నిరుద్యోగులకు బాసటగా నిలుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించేందుకు రెండు గ్రామల్లోని ప్రతీ ఒక్క పట్టబద్రులు తమ విలువైన ఓటును నరేందర్ రెడ్డికి వేసి సహకరించాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరివేద రంగారెడ్డి, గ్రామ శాఖ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, వర్ణ పద్మా కరుణాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కాల్వ కుమార్, బొంతపల్లి అనిల్,యువజన నాయకులు నీలం జగపతి రెడ్డి, గంకిడి రామ్ రెడ్డి, మాటూరి మల్లేశం, సముద్రాల రవీందర్, నాగరాజు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# డాంబర్ కంపెనీ లారీ ఢీకొని... యువకుడి మృతి

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్ల వద్ద లారీ ఢీకొట్టడంతో యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... హుజురాబాద్ మండలం సిర్సపల్లికి చెందిన వెంగళదాస్ మహేష్ (18)అనే యువకుడు క్యాటరింగ్ పని చేసుకుంటూ చదువు కుంటున్నాడు. కరీంనగర్ లో జరిగే ఓ పెళ్లివేడుకకు క్యాటరింగ్ చేసేందుకు ఆదివారం తెల్లవారుజామున మహెష్ తన ద్విచక్ర వాహనంపై కరీంనగర్ వెళుతున్న క్రమంలో చెంజర్ల వద్ద రహదారి నిర్మాణానికి ఏర్పాటు చేసిన డాంబర్ కంపెనీ ముందు కంపెనీకి చెందిన లారీ డీకొట్టింది.స్థానికులు గమనించి 108వాహనం ద్వారా కరీంనగర్ లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మహేష్ మృతిచెందాడు.మృతడి తండ్రి వెంగళదాస్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మానకొండూర్ సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు.



# దేవంపల్లిలో ప్రశాంతంగా ముగిసిన గురుకుల సాధారణ ప్రవేశ పరీక్ష

**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో విద్యార్థులకు సీటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం సాదారణ ప్రవేశ పరీక్ష నిర్వహించగా కరీంనగర్ జిల్లాలో మొత్తం 3,914 గురుకుల సీట్ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 96 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరై పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు కరీంనగర్ జిల్లా గురుకులాల కో-ఆర్డినేటర్ , మానకొండూర్ దేవంపల్లి ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తెలిపారు. ఈ సందర్భంగా గోలి జగన్నాథం మాట్లాడుతూ......ఎండాకాలం కావడంతో దేవంపల్లి పరీక్షా కేంద్రంలో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు రేణికుంట బాబు ఆద్వర్యంలో విద్యార్థులతో వచ్చిన తల్లిదండ్రుల సౌకర్యార్థం టెంట్లు, తాగునీటిని వసతిని ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ గోలి జగన్నాథం తెలిపారు.పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో పనులు పరిశీలించిన శాసన సభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి23(ది క్రైమ్ న్యూస్):** కుల గణనకు సంబంధించి, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రేపటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ ఎస్ ఆర్ ఆర్ కళాశాల మైదానంలో పనులు పరిశీలించిన శాసన సభ్యులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మైలారం చెరువు, కాలువను సందర్శించిన మండల కాంగ్రెస్ నాయకులు




**గన్నేరువరం(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం మైలారంలోని ఊర చెరువులోకి డి8 కాలువ ద్వారా నీటిని నింపాలని స్థానిక రైతులు ఇటీవల ఎమ్మెల్యే కవ్వంపల్లిని కోరగా చెరువు, కాలువను పరిశీలించాల్సిందిగా మండల నాయకులను ఎమ్మెల్యే ఆదేశించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి ఆదివారం మైలారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి రాములు, మార్కెట్ డైరెక్టర్ నర్సయ్య స్థానిక రైతులతో కలిసి కాలువను, చెరువును సందర్శించి సంభందిత అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గవ్వ వీరయ్య, పురంశెట్టి బాలయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపోలు నవీన్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దేశరాజ్ అనిల్, నాయకులు సతీష్ రెడ్డి, బండి మహేష్, శ్రీనివాస్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నూకల రవి,రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలంపల్లిలో అంగరంగ వైభవంగా నవగ్రహా, ఆంజనేయ శిఖర ప్రతిష్ఠాపన



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లిలోని శివ-ఆంజనేయ ఆలయంలో నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన, ఆంజనేయ శిఖర ప్రతిష్టాపన మహొూత్సవాలను ఆదివారం ఆలయ నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మయూరగిరి పీఠాధిపతులు ప్రముఖ జ్యోతిష్య -వాస్తు - ఆగమ శాస్త్ర పండితులు నమిలికొండ రమణాచార్యుల ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా విగ్రహమూర్తులకు జల, ధాన్య, పలపుష్పా దివాసములతో అభిషేకములు, మహా పూర్ణాహుతి గావించి వేద పండితులు రామకృష్ణమాచార్యులు,ఆలయ పురోహితులు లక్ష్మీనరసింహ చార్యులు, వినయ్, వివేక్, ఆకాష్ గీతాచార్యుల మహమంత్రోచ్చారణల నడుమ విగ్రహలను ప్రతిష్టించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రతిష్టాపనను తిలకించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ, అన్న ప్రసాదాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వహకులు గ్రామ మాజీ సర్పంచులు , మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డ్ మెంబర్లు ఆలయానికి వచ్చే చుట్టుపక్కల గ్రామాల్లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ గాడ్గే బాబా జయంతి వేడుకలు...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి23(ది క్రైమ్ న్యూస్):** సంత్ గాడ్గే బాబా 149 వ జయంతిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా రజక సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ నగరంలోని స్థానిక కోర్ట్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మడేల్ సంఘం జాతీయ కో ఆర్డినేటర్ కొల్లూరి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ సంత్ గాడ్గే మహరాజ్ ప్రభావం డా బీఆర్ అంబేద్కర్ పై ఉన్నది అని మహారాష్ట్ర సమాజం పైన ఆయన సామాజిక బోధనల ప్రభావం ఉంది. వారి ఆశయాలు భావజాలం ఈ సమాజం కు ఎంతో మార్గదర్శిగా ఉంటుంది అని అన్నారు. కావున ఈ ప్రభుత్వం ప్రతి జిల్లాలో వారి విగ్రహం నెలకొల్పి వారి స్మృతిభవనం నిర్మాణం చేపట్టాలి, అలాగే వారి జయంతిని స్వచ్ఛ భారత్ దినోత్సవం గా ప్రకటించి ఘనంగా నిర్వహించి భవిష్యత్తులో ఇంకా చాలా మంది వారి అడుగుజాడల్లో నడిచి సమ సమాజం నిర్మాణం కోసం కృషిచేయాలని కోరుతున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమానికి రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసల సంపత్, రజక సంఘం నేతలు పూసల శ్రీకాంత్, కొత్తకొండ శ్రీనివాస్ భుత్కూరి శివకృష్ణ, పంతంగి రవి, మునిగంటి అశ్విన్. గుండెటి రాజు (స్వరస్వతి నగర్) అధ్యక్షులుబాలరాజు (విద్యానగర్) అధ్యక్షులు కాల్వల మదు (తిమ్మాపూర్) ఉపాధ్యక్షులు కొల్లూరి కుమార్, జంగాలపల్లి శంకర్, గంగాధర సంపత్, మల్లేష్. వెదిరే వెంకటేష్, కల్లేపల్లి కిరణ్, కల్లేపల్లి శ్రీకాంత్ మడేల్ సంఘం నాయకులు పాల్గొన్నారు

## సంపాదకీయం

# చెదిరిపోతున్న ఐటీ కల

గత రెండు దశాబ్దాలుగా మధ్యతరగతి ప్రజల మనస్తత్వాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. మరింత మెరుగైన జీవితాన్ని ఆశిస్తున్న తల్లిదండ్రులు తాము కష్టపడుతూ పిల్లలను ఐటీ ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని కలలుగన్నారు. తమ పిల్లాడు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అని చెప్పుకోవాలని ఉవ్విళ్లూరారు. కానీ, ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వారి ఆశలను చిదిమేస్తున్నది. భవిష్యత్తులో ఐటీ ఉద్యోగాలను కృత్రిమ మేధ అమాంతం మింగేస్తుందన్న భయాలు నెలకొన్నాయి. ఇన్ఫోసిస్ మైసూర్ క్యాంపస్ ఇటీవల 400 మంది ట్రైనీ ఉద్యోగులను తొలగించడం ఏఐ ఇస్తున్న హెచ్చరికగానే భావించాలి. నిజానికి భారత్‌లో అత్యధిక వేతనాలు చెల్లిస్తున్నది ఐటీ రంగమే. అయితే, కృత్రిమ మేధ రాకతో ఇప్పుడు దీనిని గత చరిత్రగానే చెప్పుకోవాలి. నెలకు రూ.20 వేల నుంచి రూ. 25 వేలు అందుకున్న ఇద్దరు ఫ్రెషర్ల స్థానంలో రూ. 17 వేలు మాత్రమే చెల్లించి ఏఐతో వారి సేవలను భర్తీ చేసుకునే వెసులుబాటు ఇప్పుడు ఐటీ కంపెనీలకు లభించింది. అదే నెలకు రూ. 17,500 ఖర్చు చేస్తే పీహెచ్‌డీ స్థాయి ఏఐ ఏజెంట్‌ను యాక్సెస్ చేసుకొని నెలకు రూ. 70 వేల నుంచి రూ. లక్ష వేతనం చెల్లిస్తున్న ఉద్యోగులను భర్తీ చేసుకోవచ్చు. బడా ఐటీ కంపెనీలకు ఈ విషయం రెండేండ్ల క్రితమే తెలుసు. 2022 ఏడాది చివరలో వచ్చిన 'చాట్‌జీపీటీ' ప్రపంచవ్యాప్తంగా ఐటీ రంగంలో పెను ప్రకంపనలే సృష్టించింది. టెక్ కంపెనీలకు ఇది ఒక రకంగా వరం కాగా, మరో రకంగా ముప్పు కూడా పొంచి ఉన్నది. మరీ ముఖ్యంగా భారత్‌లోని ఐటీ కంపెనీలకు ఏఐ భయం పట్టుకుంది. ఇక్కడి సంస్థల్లో చాలావరకు విదేశీ కంపెనీలకు పనిచేస్తాయి. వారికి కావాల్సిన విధంగా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి అందిస్తాయి. వారి డాటాను డిజిటలైజ్ చేస్తాయి. అయితే, ఇప్పుడు విదేశీ కంపెనీలు భారత్‌కు ఔట్ సోర్సింగ్ ఇవ్వడానికి బదులు చాట్‌జీపీటీకే ఆ పని అప్పగించే అవకాశం ఉన్నది. 'స్టెబిలిటీ ఏఐ' రూపకర్త ఇమాద్ మొస్టాక్ 2023 జూలైలోనే ఈ పరిణామాన్ని అంచనా వేశారు. ఏఐ వల్ల తొలుత ఉద్యోగాలు కోల్పోయేది భారత్‌లోని ఐటీ కోడర్లేనని హెచ్చరించారు. భారత్‌లోని కోడ్ రైటర్ల కంటే ఏఐ మరింత మెరుగ్గా పనిచేస్తుందని, భారతీయ కంపెనీలు ఇందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. గత రెండేండ్లుగా చూసుకుంటే ఐటీ ఉద్యోగాల సంఖ్య క్రమంగా పడిపోతున్నది. దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో వంటివి 2023-24 నుంచి ఉద్యోగుల సంఖ్యను కుదిస్తున్నాయి. వేతన పెంపుదలను కూడా ఆలస్యం చేస్తున్నాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) గణాంకాల ప్రకారం.. క్లరికల్ స్టాఫ్, టెక్నీషియన్లు కాకుండా ఇండియాలో దాదాపు రెండు కోట్ల మంది వైట్‌కాలర్ ఉద్యోగాలు చేస్తున్నారు. మేజర్ ఐటీ కంపెనీల్లో టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, టెక్ మహీంద్రా టాప్-5లో కొనసాగుతున్నాయి. ఐటీ ఉద్యోగాలు సాధిస్తే తమ బతుకులు గాడిన పడతాయన్న ఆశతో దేశంలోని మధ్యతరగతి ప్రజలు తమ పిల్లలను కంప్యూటర్ సైన్స్ డిగ్రీ వైపు బలవంతంగా పంపుతున్నారు. ఇందుకోసం సంపాదించుకున్న మొత్తాన్ని ఐటీ చదువులకు వెచ్చిస్తున్నారు. దేశంలో ప్రస్తుతం13 లక్షల మంది విద్యార్థులు కంప్యూటర్ సైన్స్ కోర్సులు చేస్తున్నారు. నిజానికి ఐటీ జాబ్ సౌకర్యవంతమైన జీవితానికి గ్యారెంటీ మాత్రమే కాదు.. విదేశాల్లో, మరీ ముఖ్యంగా అమెరికా వంటి దేశాల్లో ఉద్యోగానికి అది తలుపులు తెరుస్తుంది. విదేశీ కంపెనీలు భారత్‌లోని టెక్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకోవడం వెనుక బలమైన కారణమే ఉంది. ఎందుకంటే భారత్‌లోని టెక్ కంపెనీలు చాలా తక్కువ ధరకే ప్రాజెక్టులు చేసి పెడతాయి. దీనినిబట్టి అర్థం చేసుకోవాల్సింది ఒకటి ఉంది. రానున్న రోజుల్లో ఐటీ రంగంలో ఉద్యోగాలు పెరిగినా వేతనం మాత్రం తగ్గుతుంది. ప్రస్తుతం పెద్ద పెద్ద ఐటీ కంపెనీలు కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్లకు మధ్యస్థంగా నెలకు రూ. 20 వేల నుంచి రూ. 25 వేల వరకు ఆఫర్ చేస్తున్నాయి. పదేండ్ల క్రితంతో పోలిస్తే ఇది చాలా తక్కువ. 2015లో వాస్తవ కొనుగోలు శక్తి రూ. 25 వేలు ఉంటే ప్రస్తుతం అది రూ. 40 వేలుగా ఉన్నది. అప్పట్లో వేతన పెంపు కూడాఎక్కువగా ఉండటంతోపాటు క్రమం తప్పకుండా ఉండేది. ఇప్పుడా స్థాయికి చేరుకోవాలంటే చాలా కాలం పడుతుంది. 'బ్లూమ్‌బర్గ్' సర్వే ప్రకారం వచ్చే కొన్ని సంవత్సరాల్లో వాల్‌స్ట్రీట్‌లో ఏకంగా 2 లక్షల ఉద్యోగాలు మాయమయ్యే అవకాశం ఉన్నది. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో సగానికి పైగా ఉద్యోగాలను ఏఐ మింగేస్తుందని సర్వే అంచనా వేసింది. భారత్‌లోని మధ్యతరగతికి ఇది మరో ఎదురుదెబ్బనే చెప్పాలి. ఎందుకంటే వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఎక్కువ శాతం ఆర్థిక రంగంలోనే ఉన్నాయి. ఇక, తాజా పరిణామాలు మధ్యతరగతికి ఒక గుణపాఠంగానే భావించాలి. పిల్లలకు ఇష్టం లేకున్నా కంప్యూటర్ సైన్స్ వైపే వెళ్లాలంటూ వారిపై ఒత్తిడి తీసుకురావడం మానుకోవాలి. గత రెండు దశాబ్దాలుగా ఐటీ ఉద్యోగాలు స్థిరంగా పెరుగుతున్నప్పటికీ, సూపర్ టాలెంట్ ఉంటే తప్ప ఇప్పుడు మనుగడ సాగించలేని పరిస్థితులున్నాయి. అయితే, ఇది ఒక్క ఇండియాకే పరిమితమైన సమస్య కాదు. ప్రతి చోటా ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. అమెరికాలో కొవిడ్‌కు ముందున్న కాలంతో పోలిస్తే సాఫ్ట్‌వేర్ డెవలపర్స్ ఉద్యోగాలు 35 శాతం పడిపోయాయి. ముఖ్యంగా చాట్ జీపీటీ వచ్చాక ఉద్యోగాల్లో క్షీణత మొదలైంది. మరో చేదు నిజం ఏంటంటే.. ఏఐ ప్రభావం ఒక్క టెక్ రంగానికే పరిమితం కాదు, ప్రతి రంగంలోనూ ఇది ఉద్యోగాలను భర్తీ చేయగలదు. 'బ్లూమ్‌బర్గ్' సర్వే ప్రకారం వచ్చే కొన్ని సంవత్సరాల్లో వాల్‌స్ట్రీట్‌లో ఏకంగా 2 లక్షల ఉద్యోగాలు మాయమయ్యే అవకాశం ఉన్నది. బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో సగానికి పైగా ఉద్యోగాలను ఏఐ మింగేస్తుందని సర్వే అంచనా వేసింది. భారత్‌లోని మధ్యతరగతికి ఇది మరో ఎదురుదెబ్బనే చెప్పాలి. ఎందుకంటే వైట్‌కాలర్ ఉద్యోగాల్లో ఎక్కువ శాతం ఆర్థిక రంగంలోనే ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారి ఒక తరం.. వారి తల్లిదండ్రుల కంటే తక్కువ సంపాదించే ప్రమాదంలో పడింది. ఉద్యోగాలు రాని యువతీయువకులు వారి తల్లిదండ్రులపైనే ఆధారపడతారు. వివాహాలు ఆలస్యమవుతాయి. ఇది వారిని మానసికంగా కుంగదీస్తుంది. నిరాశ పెరుగుతుంది. చిన్నచిన్న విషయాలకే గొడవలు పడటం సర్వసాధారణం అయిపోతుంది. భారతదేశంలో నాలుగు దశాబ్దాలుగా మధ్యతరగతి ప్రజలు ఐటీ కలల చుట్టూనే తిరుగుతున్నారు. కాబట్టి తర్వాతి తరమైనా ఆనందంగా జీవించాల్సిన అవసరం ఉన్నది. స్నేహితులతో గడపడం, పార్కులో ఓ సాయంత్రం అలా వాకింగ్ చేయడం, పుస్తకం చదవడం, ఆడిపాడటం ద్వారా ఆనందాన్ని వెతుక్కోవాలి. సూర్యుడు ఉదయించడానికి ముందు వచ్చే చీకటి కాలానికి మధ్యతరగతి ప్రజలు సిద్ధంగా ఉండాలి.

# నిజాయితీ కొరవడుతున్న కేసులు




### అసలు దోషులను పట్టించుకోని బిజెపి ప్రభుత్వం

న్యూఢిల్లీ : రాజకీయ ప్రత్యర్థులను వేధించడమే లక్ష్యంగా మోడీ సర్కారు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడానికి బరితెగిస్తోందన్న విమర్శలు కొనసాగుతున్నాయి. తమకు అనుకూలంగా ఉన్నవారిని ఒక రకంగా లేనివారిని మరో రకంగా చూస్తున్నారు. జగన్ విషయంలో చేసిన ఆరోపణలపై బిజెపి నేతలు స్పందించడం లేదు. జగన్ లోపాయకారిగా బిజెపికి అనుకూలంగా ఉన్నాడని విమర్శలు ఉన్నాయి. తెలంగాణలో కూడా కెసిఆర్ అనుకూలంగా ఉన్నందువల్లే ఆయనపైనా ఈగ వాలనీయలేదని అంటుఎన్నారు. ఈ విషయమై ఎన్ని విమర్శలు చేసినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో నామమాత్రపు మార్పు కూడా కనిపించడంలేదు. గతంలోనే ప్రతిపక్షాలన్నీ కలిసి మూకుమ్మడిగా అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. అయినా.. ఇడి, సిబిఐ వంటి సంస్థలను తమ జేబు సంస్థలుగానే మోడీ ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపక్షనేతలను నయానో, భయానో లొంగదీసుకోవడానికి, అలా లొంగని వారిని కేసులతో వేధించడానికి ఆ సంస్థలను దుర్వినియోగపరుస్తున్న తీరుపై రాజకీయ పార్టీల్లో ఆందోళన చెందుతున్నాయి. పొంగులేటి, గ్రంధి శ్రీనివాస్ లాంటి వారిని తప్ప పెద్ద తలకాలయ జోలికి వెళ్లడం లేదు. దర్యాప్తు సంస్థల దుర్వినియోగానికి తాజా నిదర్శనం. బిజెపి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా గట్టిగా పోరాడుతున్నందునే ఇడి విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే స్థితి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆప్ అధ్యక్షుడు కేజ్రివాల్‌తో పాటు ఆ పార్టీకి చెందిన పలువురు నాయకులు ఇడి బాధితులుగా మారడానికి కారకులెవరో అందరికీ తెలిసిందే. ప్రత్యేకహోదా కోసం నిలదీసినందుకు ఇడి తనను వేధిస్తోందంటూ  గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ ఏకంగా రాజకీయాలకు గుడ్‌బై చెప్పడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే బిజెపి దుర్నీతికి, దుర్వినియోగానికి ఉదాహరణాలెన్నో! 2014వ సంవత్సరంలో నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి గత ఏడాది జనవరి వరకు దేశ వ్యాప్తంగా 121 మంది రాజకీయ నేతలపై ఇడి కేసులు పెట్టి విచారణ చేపట్టింది. వీరిలో 115 మంది అంటే 95 శాతం మంది ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు చెంది, బిజెపిని గట్టిగా వ్యతిరేకించేవారే కావడం గమనార్హం. ఇలా కేసులు నమోదైన వారు బిజెపిలో చేరితే వెంటనే వారిపై నమోదైన కేసులను ఎత్తివేయడం, వారిలో కొందరికి ప్రభుత్వ పదవులను సైతం కట్టబెట్టడం మోడీ సర్కారు బరితెగింపునకు మరో నిదర్శనం. మరోవైపు ఇడి కేసుల్లో నేరం రుజువై శిక్షపడినవి చాలా తక్కువ. అధికారిక లెక్కల ప్రకారం 2011 నుండి ఇడి 1600 కేసులు నమోదు చేసి, 1800 దాడులను ఇడి నిర్వహించింది. అయితే, నేరం రుజువై శిక్ష పడింది మాత్రం కేవలం 10 మందికి మాత్రమే! గడిచిన 18 ఏళ్లలో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్‌ఏ) కింద 5,422 మందిపై ఇడి కేసులు పెట్టి దర్యాప్తు చేయగా, 23మందికి మాత్రమే శిక్ష పడింది. ఇది కేవలం 0.5శాతం మాత్రమే!  దర్యాప్తు సంస్థలకు లేని ప్రత్యేక అధికారాలు ఇడి కి ఉండటమే కారణంగానే అంతా ఇడి అంటే భయపడుతున్నారు.  ముఖ్యంగా న్యాయస్థానాల అనుమతి లేకుండానే ఆస్తులు జప్తు చేసే అధికారం ఒక సారి కేసు నమోదైతే నేరం చేయలేదని రుజువు చేసుకునే బాధ్యత నిందితునిపైనే మోపడం వంటి అధికారాలను ఇ.డి కి అప్పగించారు. ప్రస్తుత పార్లమెంటులోని ప్రతిపక్ష సభ్యుల్లో దాదాపు 90 శాతం మంది ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉన్నట్లు ఇటీవల విడుదలైన ఒక నివేదిక పేర్కొంది. తీవ్ర స్థాయిలో జరుగుతున్న ఈ అధికార దుర్వినియోగాన్ని అరికట్టి, దర్యాప్తు సంస్థల నిష్పాక్షికతపై ప్రజానీకంలో తిరిగి నమ్మకం కలిగించాల్సి ఉంది.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

### తక్షణ చర్యలు తీసుకునేలా ఒత్తిడి పెంచాలి

న్యూఢిల్లీ : బంగ్లాదేశ్  హిందువుల పరిస్థితులపై  ప్రభుత్వం, ఇక్కడి విపక్ష నేతలు పెద్దగా స్పందించడం లేదు. అక్కడ హిందువుల తమపై దాడులకు నిరసనగా ఇటీవల వరుసగా ర్యాలీలతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారత్‌లో చీమ చిటుక్కుమన్నా మైనార్టీల గురించి ప్రస్తావించే ప్రపంచ దేశాలు, కమ్యూనిస్టులు కూడా స్పందించడం లేదు. బంగ్లాదేశ్ లో ఇటీవల హింసాత్మక ఘటనలకు బలైన వారి చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేయాలి. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం భారత్ ఒత్తిడి పెంచాలి. బంగ్లాదేశ్‌లో హిందువుల ఆలయాలు, ఇళ్లు, వ్యాపార సంస్థలపై దాడిని నిరసిస్తూ ఢాకా, తదితర ప్రాంతాల్లో వేలాదిమంది హిందువులు ఆందోళనలు నిర్వహించారు.  మైనారిటీలను వేధిస్తున్నవారిపై విచారణ వేగవంతానికి ప్రత్యేక ట్రైబ్యునళ్లను ఏర్పాటు చేయాలని, పార్లమెంటులో 10 శాతం సీట్లను మైనారిటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసాత్మక దాడులు పెరగడాన్ని నిరసిస్తూ  ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వివిధ మానవహక్కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం వద్ద కూడా  ఆందోళన నిర్వహించారు. కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.

# కేజ్రీవాల్ సమక్షంలో..

### ఆప్‌లో చేరిన పంజాబీ నటి సోనియా మాన్

చండీగఢ్: పంజాబీ నటి సోనియా మాన్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరింది. కీర్తి కిసాన్ యూనియన్ నేత బల్దేవ్ సింగ్ కుమార్తె అయిన ఆమె ఆదివారం ఆమ్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం స్వీకరించింది. ఆప్ పంజాబ్ విభాగం ఈ విషయాన్ని ఎక్స్‌లో పేర్కొంది. 'కీర్తి కిసాన్ యూనియన్ నాయకుడు ఎస్ బల్దేవ్ సింగ్ కుమార్తె, పంజాబీ నటి సోనియా మాన్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఆప్‌లో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీ కుటుంబంలోకి ఆమెకు స్వాగతం' అని పోస్ట్ చేసింది. కాగా, పంజాబీతోపాటు, హిందీ, మరాఠీ, మలయాళం, తెలుగుతో సహా పలు భాషా చిత్రాల్లో సోనియా మాన్ నటించింది. ఆమె తొలి చిత్రం 'హైడ్ అండ్ సీక్'. 2014లో 'కహైన్ హై మేరా ప్యార్' సినిమాతో హిందీలో తెరంగ్రేటం చేసింది. 2020లో హ్యాపీ హార్డీ, హీర్ చిత్రాల్లో నటించింది. మరోవైపు 2018లో హత్యకు గురైన పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలాతో సహా ప్రసిద్ధ సింగర్స్‌తో కలిసి సోనియా మాన్ పని చేసింది. కిసాన్ యూనియన్ నేత అయిన ఆమె తండ్రి బల్దేవ్ సింగ్‌ను 1980లో ఖలిస్తానీ ఉగ్రవాదులు కాల్చి చంపారు.


# రెండు గంటలు ట్రాఫిక్‌లోనే

### అయినా పదినిమిషాల్లో ఫుడ్ డెలివరీ

బెంగళూరు : మన దేశంలో ట్రాఫిక్ జామ్ అంటే ముందుగా గుర్తొచ్చేది కర్ణాటక రాజధాని బెంగళూరు మహానగరమే. స్వల్ప దూరానికే గంటలు గంటలు వేచి చూడటం నగర పౌరులకు నిత్యం అనుభవమే. వాహనాల ట్రాఫిక్‌తో ప్రయాణం నరకప్రాయంగా ఉండే నగరాల జాబితాలో బెంగళూరుది దేశంలోనే అగ్రస్థానం. ఇక్కడ కిలోమీటరు దూరానికి గంటల తరబడి రోడ్లపైనే పడిగాపులు కాయాల్సి వస్తుంది. దీంతో ప్రజలు తమ ట్రాఫిక్ కష్టాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంటారు. అలా, ఇటీవలే ఓ నెటిజన్ బెంగళూరు ట్రాఫిక్‌కు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. అర్పిత్ అరోరా అనే నెటిజన్ ఈనెల 5న ఎక్స్‌లో ఓ ట్వీట్ పెట్టాడు. దాదాపు రెండు గంటల పాటు తాను ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయినట్లు చెప్పారు. అయితే ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. పీక్ ట్రాఫిక్ ఫుడ్ డెలివరీకి మాత్రం ఎలాంటి ఆటంకం కలిగించకపోవడం. రెండు గంటల పాటు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయిన అతడు.. అక్కడి నుంచే ఫుడ్ ఆర్డర్ చేయగా 10 నిమిషాల్లోనే డెలివరీ అయినట్లు చెప్పారు. అయితే, ఫుడ్ తినడం అయిపోయినా కూడా ట్రాఫిక్ మాత్రం ముందుకు కదలడం లేదంటూ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం అతడి ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. 'బెంగళూరు మహానగరంలోనే ఇలాంటివి సాధ్యం' అంటూ చమత్కరిస్తున్నారు.  కాగా, సిలికాన్ వ్యాలీగా పేరుగాంచిన బెంగళూరు మహానగరంలో ట్రాఫిక్ కష్టాల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. రోజురోజుకూ నగరం లో ట్రాఫిక్ పెరిగిపోతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, పాఠశాల, కళాశా లలకు వెళ్లే విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. ప్రపంచంలో ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగరాల్లో బెంగళూరుది రెండో స్థానం. ఇక్కడ 2-3 కిలోమీటర్ల ప్రయాణానికే గంటల సమయం పడుతోంది. పని మీద బయటకు వెళ్లాలంటనే ట్రాఫిక్ బారులను చూసి పౌరులు బెంబేలెత్తిపోతున్నారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు అద్దం పట్టే ఘటనలు ఇప్పటికే సోషల్ మీడియాలో అనేకం వెలుగులోకి వచ్చాయి. సుదీర్ఘ ట్రాఫిక్ జామ్‌ను తప్పించు కునేందుకు అనేకమంది నగర వాసులు మెట్రో రైలు వంటి పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను అనుసరిస్తున్నారు. నగరంలోని 95 శాతం మంది వాహనాల యజమానులు కూడా ఇదే చెబుతున్నారని పలు స్వచ్ఛంద సంస్థలు నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.

# సత్యానిష్ఠే.. ఏకైక మార్గం

'భావనమే' జీవనం. జీవ దేహం కేవలం ఒక ఉపకరణం. ఇంద్రియ గ్రహణం, ప్రజ్ఞ, ఉద్వేగాలు, అభ్యాసం, అస్తిత్వరూపం, నిర్ణయాలు, పట్టుదల, అనుభూతి విస్తృతి.. అన్నీ భావప్రపంచమే. అయితే .. ఈ భావప్రపంచం సత్య, శాంత, స్పష్ట సమర్థతతో, సుసంస్కారంతో సాగాలంటే.. శరీరం సంతులిత సమర్థతతో పనిచేస్తూ ఆరోగ్యంగా ఉండటం అత్యవసరం. కానీ, తగినంత ఆరోగ్యంగా ఉన్నవారిలో కూడా చాలావరకు భావప్రపంచం సమర్థతతో పనిచేయకపోవడం కీలకమైన సమస్య. అందులోనూ అధికారం, ధనం, విద్య (మేధస్సు) ఉన్నవారిలో ఈ దోషం ఉండటం సమాజానికి ప్రబలమైన సమస్య. భావప్రపంచాన్ని సంస్కార బలంతో నడుపగలిగింది సదా 'సత్యనిష్ఠ'. సత్యజీవనం.. విద్య. అసత్య జీవనం.. అవిద్య. దైనందిన మానవ జీవనం సత్యాసత్యాల 'మిశ్రమం'. 'సమానతా భావమయమైన' సరళ జీవనం, సమష్టి శాంతి, నిర్భయత, ఆరోగ్యం, కృషి, పరస్పర ఆదరణ, ఆధ్యాత్మిక సాధన, సంతృప్తి, ఆనందా నుభవం ఇవన్నీ అనివార్యంగా సత్యాన్ని ఆశ్రయించి సాగుతుంటాయి. 'ఆధిక్యతాభావమయమైన' సంపద్గత జీవనం, కాంక్ష , ప్రకృతిశోషణ, ఘర్షణ, హననం, ఆక్రమణ, ప్రాణ నష్టం, భయం ఇవి అసత్యాన్ని ఆశ్ర యించి సాగుతాయి. మానవ 'జీవితాన్ని శాసించవలసిన సత్యాలు.



ఆధ్యాత్మికం

## వాతావరణన్ని కలుషితం చేసే
# ప్లాస్టిక్ విక్రయాలు నిలిపివేయాలి

**• సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22( ది క్రైమ్ న్యూస్):** వాతావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ కవర్లు ప్లేట్లు గ్లాసులు ఇతరత్రా విక్రయాలను నిలిపి వేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ పేర్కొన్నారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్లేట్ల తయారీ, దుకాణ యజమానులకు మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, సమాజంలో నిత్యం ప్లాస్టిక్ వాడకం అధికమవుతుందని తద్వారా వాతావరణం పూర్తిగా కాలుష్యం అవుతుందని ఎక్కడ చూసినా కవర్లు కుప్పలు కుప్పలుగా కనబడుతున్నాయని నిత్యం ప్రతి వ్యాపారి వేలాది కవర్లను వినియోగదారులకు వివిధ సామాగ్రి తో అందిస్తున్నారని తద్వారా కవర్ల వాడకం అధికమవుతుందని, అలాగే రోడ్లు డ్రైనేజీలు ఖాళీ స్థలాలలో విపరీతంగా గుట్టలుగా ప్లాస్టిక్ నిల్వలు పేరు కు పోతున్నాయని వీటిని పశువులు సైతం మేయడంతో జీర్ణం కాకపోవడంతో అవి అనేక సందర్భాలలో మృత్యువాత పడుతున్నాయని వివరించారు. హెూటల్ యజమానులు సైతం పేపర్ గ్లాసుల పేరుతో అందిస్తున్న టీ కాఫీ లాంటివి ఆ గ్లాసులో తాగడంతో అది రోగాలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని హెూటల్ వ్యాపారులు పేపర్ గ్లాసులు నిలిపివేయాలని సూచించారు. వివిధ వివాహ ది శుభకార్యాలలో పేపర్ ప్లేట్లు గ్లాసులు వేల సంఖ్యలో వినియోగించడంతో అవి మానవాళి మనుగడకు ముప్పుగా మారుతున్నాయి అన్నారు. ఒక్క కవరు భూమిలో కలిసిపోయేందుకు అనేక సంవత్సరాలు పడుతున్నాయని తద్వారా భూమి సైతం తన సౌ రవత్వాన్ని కోల్పోతుందని 15 రోజులలో వీటిని నిలిపివేయాలని తక్షణమే పేపర్ బ్యాగులు, జనపనారా సంచులు విక్రయాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు




అధిక్రమిస్తే తరచు దాడులు నిర్వహిస్తామని అధిక మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు దుకాణ లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సానిటరీ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, మండల కేంద్రంలోని విక్రయిదారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, పారదర్శకత బీజేపీతోనే సాధ్యం

**• బీజేపీ రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి**

**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** అభివృద్ధి, పారదర్శకత కావాలంటే బీజేపీ నే గెలిపించాలని, బీజేపీ రామగుండం నియోజకవర్గం ఇన్చార్జి కందుల సంధ్యారాణి పట్టణ ఓటర్లను కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కాలనిలో చేపట్టిన ఎన్నికల ఇంక్లైన్ కాలనీలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం పట్టణ బీజేపీ కమిటీ చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమె స్థానిక కుటుంబాలను ఓట్లు అభ్యర్థించారు. ఓటర్లను కలిసిన ఆమె మాట్లాడుతూ.. బీజేపీ అభ్యర్థుల గెలుపు మాత్రమే ప్రజల ఆకాంక్షలకు న్యాయం జరుగుతుందన్నారు. అభివృద్ధి, పారదర్శకత పాలన, యువత భవిష్యత్తు దృష్ట్యా ప్రతి ఓటు విలువైనదని, ఈ మేరకు ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని బీజేపీ అభ్యర్థులకు ప్రాధాన్యతనిస్తూ.. ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన హామీలను



అమలు చేయడంలో రాష్ట్ర పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. ఈ నెల 27న జరిగే ఎన్నికలలో ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్-మెదక్ నిజామాబాద్ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సిహెచ్. అంజిరెడ్డి, ఉమ్మడి కరీంనగర్-ఆదిలాబాద్-మెదక్-నిజామాబాద్ జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎం. కొముురయ్య లకు ప్రాధాన్యతనిచ్చి ఓట్లు వేసి గెలిపించాలని సంధ్యారాణి కోరారు. ఇంకా ఈ ప్రచారంలో నాయకులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, ముకిరి రాజు, డి. శ్రీనివాస్, ఎ. కుమార్, ఐ. అనిల్, లింగం నాయక్, వేణుగోపాల్ రావు, ఎం. బాలయ్య, బి. దేవేందర్, మనోహర, నాగేందర్, లక్ష్మణ్, శ్యాం, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రపురిలో ప్రసిద్ధిగాంచిన పంచ శివాలయాలు

**• శివరాత్రికి ముస్తాబవుతున్న ఆలయాలు • మహిమాన్విత శివలింగానికి నిత్య పూజలు**
**• దక్షిణ భారతదేశంలోనే పశ్చిమ ముఖంగా వెలిసిన ఏకైక శివలింగం**





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** మహా శివరాత్రి పర్వదినమున పురస్కరించుకొని మంథని పట్టణంలోని శివాలయాలను అందంగా అలంకరిస్తున్నారు. ఈనెల 26న మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన మంత్రపురి లోని శ్రీ ఓంకారేశ్వర, శ్రీ భిక్షేశ్వర, శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర, శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయాల్లో నిర్వహించబడే శివపార్వతుల కళ్యాణ మహెూత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. పంచ ముఖాలు కలిగిన భోళా శంకరునికి మంత్రపురిలో ఐదు శివాలయాలు వందల సంవత్సరాలుగా ఎంతో ప్రసిద్ధిగాంచాయి. ముఖ్యంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయంలో పశ్చిమ ముఖంలో వెలసిన శ్రీ భిక్షేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. కాశీ తర్వాత పశ్చిమ ముఖద్వారంగా వెలసిన ఏకైక శివ లింగంగా శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. శ్రీ భిక్షేశ్వర స్వామి భక్తులకు భిక్ష పెట్టేవాడుగా చెప్పబడుతుంది. గతంలో బోడగుడిగా పిలువబడే శ్రీ భిక్షేశ్వర దేవాలయానికి కీర్తిశేషులు మహావాది విస్సయ్య కుమారుడు నరసయ్య శిఖరాన్ని కట్టించారు. ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత సంతరించుకుంది. ఆలయ ముఖద్వారంలో ప్రవేశించగానే మొదట లింగ రూపంగా దక్షిణామూర్తి దర్శనమిస్తారు. అనంతరం భిక్షేశ్వర స్వామి, అన్నపూర్ణ అమ్మ వారు, నందీశ్వరుడు కొలువుతీరి ఉండడం విశేషం. గర్భగుడిలో ఎంతో పెద్దదిగా పశ్చిమ ముఖంగా శ్రీ భిక్షేశ్వర స్వామి కొలువు తీరి భక్తులకు దర్శనమిస్తుంటారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వంటి ఎందరో ప్రముఖులు ఈ ఆలయంలోని శ్రీ భిక్షేశ్వర స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా చాగంటి తన అనేక ప్రవచనాల్లో ఈ ఆలయ ప్రాముఖ్యతను తెలుపుతూ ఎంతో మహిమాన్వితం కలిగిన ఈ ఆలయాన్ని భక్తులు దర్శించుకుంటే వారి జన్మ సార్థకం అవుతుందని తెలిపారు. శివరాత్రి పర్వదినం రోజున అర్ధరాత్రి నిషిదళం పెట్టడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి "నిషి" దలాన్ని సమర్పిస్తుంటారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ ఆలయంలో అర్ధరాత్రి 12 గంటలకు నిషిదలాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. శివునికి పంచ ముఖాలు ఉన్నట్లు మంథనిలో కూడా పంచ శివాలయాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ప్రతి సోమవారం ఈ ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ బిగ్తేశ్వర స్వామి, గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ శీలేశ్వర - శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయాల్లో నిత్యం పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. శ్రీ శీలేశ్వర సిద్దేశ్వర స్వామి దేవాలయాన్ని లోకే మనోహర్, లోకే శరత్ సోదరులు అన్ని రకాల హంగులతో పునరుద్ధరించారు. అలాగే గోదావరి తీరంలో శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ సురాభాండేశ్వర స్వామి దేవాలయాల కూడా ఉన్నాయి. శివరాత్రి రోజున భక్తులు పూర్తిగా ఉపవాస దీక్ష ఆచరిస్తూ ఈ శివాలయాల్లోని స్వామివారికి నిషిదలాన్ని సమర్పిస్తూ పునీతులవుతారు.



# క్రీడలతో మానసిక ప్రశాంతత..

**- ఐపీఎస్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్**
**- ప్రిన్సిపల్ కృష్ణప్రియ - ఆకట్టుకున్న అన్యువల్ స్పోర్ట్స్ మీట్**




**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22(ది క్రైమ్ న్యూస్ ):** క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో శనివారం అన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్, రన్నింగ్ మొదలైన క్రీడలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, ప్రశాంతత లభిస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని గ్రామీణ క్రీడాకారులు సైతం జాతీయస్థాయిలో రాణిస్తున్నారని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యలు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కలెక్టరేట్లో సోమవారం నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావద్దని విజ్ఞప్తి చేశారు. ఈనెల 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో అధికారులంతా క్షేత్రస్థాయిలో ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రసన్న హరికృష్ణకు ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ గురుదక్షిణ మద్దతు

**- ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రసన్న హరికృష్ణకి తమ మద్దతు ప్రకటిస్తున్నట్లు ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ గురుదక్షిణ మద్దతు తెలుపుతున్నట్లు నారమళ్ళ విజయ్ పేర్కొన్నారు. ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్ మాట్లాడుతూ, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ మరియు ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా మద్దతు ప్రసన్న హరికృష్ణ గారికి అని తెలిపారు, గత ఐదు నెలలుగా మంచిర్యాల,చెన్నూరు ,బెల్లంపల్లి ,రామగుండం పెద్దపల్లి, మంథనిలోనీ గురువులతో సమావేశాలు నిర్వహించి, అందరి అభిప్రాయాలతో, తమ మద్దతు ప్రసన్న హరికృష్ణ గారికి అని నిర్ణయించారు, ముఖ్యంగా ప్రైవేట్ గురువులకి, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరికృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విజయ్ అన్నారు. ఫిబ్రవరి 27వ తారీఖున జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు గురువులందరూ ప్రసన్న హరికృష్ణ గారికి ఓటు వేసి గెలిపించాలని విజయ్ కుమార్ కోరారు

# ప్రైవేట్ టీచర్స్ మద్దతు ప్రసన్న హరికృష్ణ కే

**- ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అధ్యక్షులు విజయ్ కుమార్**




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ ( గురుదక్షిణ ) మద్దతు ప్రసన్న హరికృష్ణ కేనని వ్యవస్థాపక అధ్యక్షులు నారమళ్ళ విజయ్ కుమార్ అన్నారు ఆదివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మా మద్దతు ప్రసన్న హరికృష్ణ కే అని తెలిపారు, గత ఐదు నెలలుగా మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి, రామగుండం, పెద్దపల్లి, మంథని లోనీ గురువులతో సమావేశాలు నిర్వహించి అందరి అభిప్రాయాలతో తమ మద్దతు ప్రసన్న హరికృష్ణ కే అని నిర్ణయించారు, ముఖ్యంగా ప్రైవేట్ గురువులకి , ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రసన్న హరి కృష్ణ హామీ ఇవ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు విజయ్ కుమార్ తెలిపారు. 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు గురువులందరూ, ప్రసన్న హరికృష్ణ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజయ్ కుమార్ కోరారు.

# విద్యా వేత్తలు కాదు - విద్యా వ్యాపారవేత్తలు

- డబ్బుల కట్టలతో టికెట్ తెచ్చుకున్నారు - ఓటమి భయంతోనే - నా పై కుట్రలు చేస్తున్నారు
- ఉద్యమకరుడిగా అరెస్టులకు అదరలేదు బెదిరింపులకు బెదరలేదు
- జై తెలంగాణ అని నినాదించేది నేనొక్కడినే- సర్దార్ రవీందర్ సింగ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** విద్యావేత్తలు కాదు వాళ్లు వ్యాపారవేత్తలని ఎమ్మెల్సీ ఎన్నికలలో డబ్బుల కట్టలతో టిక్కెట్లు తెచ్చుకున్నారని, ఓటమి భయంతోనే తనపై కుట్రలు చేస్తున్నారని కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ సంచలన ఆరోపణలు చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని ఆర్కే గార్డెన్ లో ఆదివారం మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్, కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తనపై కుట్రలు జరిగాయని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారని హైకోర్టును ఆశ్రయిస్తే విచారణకు ఆదేశించారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులందరూ డబ్బుల కట్టలతో టికెట్ తెచ్చుకున్నవారే అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి ఓటు వేసిన వేసిన కాంగ్రెస్ ఖాతలోకే పోతుందని, పట్టభద్రులు మోసపోవద్దని హెచ్చరించారు.

ఉద్యమకరుడిగా అరెస్టుల అదరకుండ బెదిరింపులకు బెదరకుండా ఇన్నేళ్లుగా ప్రజాక్షేత్రంలో అండగా ఉన్నానని గుర్తుచేశారు. పోటీ చేసే అభ్యర్థులు ఎవరైనా మీ సమస్యలు పట్టించుకున్నారా ? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు, మంత్రులు కలిసి ప్రసన్న హరికృష్ణ ను బీఆర్ఎస్ పార్టీలో చేరమని పంపించారని తనకు బీ ఫాం రాకుండా కుట్రలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. నాలుగు నెలల క్రితమే మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసన్న హరికృష్ణకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వదని చెప్పిన వీడియో వైరల్ గా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో ప్రసన్న హరికృష్ణ కు ముందునుంచే సంబంధాలు ఉన్నాయని వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు విద్య వ్యాపారం , పుస్తకాల వ్యాప్తర స్వలాభం కోసమే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న నాయకులు మీకోసం ఏనాడైనా ధర్నాలు రాస్తారోకోలు దీక్షలు నిరసనలు చేశారా? అంటూ ప్రశ్నించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా ప్రజల ఆశీర్వాదంతో నేను పోటీ చేసిన ప్రతి ఎన్నికలలో విజయం సాధించానని గుర్తుచేశారు. తనపై అక్రమంగా కుట్రలు చేస్తున్నారని నామినేషన్ వేసే సమయంలో కూడా మా వాహనాలను అడ్డగించి, మంత్రుల వాహనాలను లోపలికి అనుమతించడం పట్ల ఫిర్యాదు చేస్తే ఎన్నికల నిబంధనలు పాటించని వారిపై ఇంకా చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. కేవలం తన పేరు సీరియల్ నెంబర్ లో ముందు వరుసలో రావాలని కుట్రలు చేసి నరేందర్ రెడ్డి పేరును అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గా మార్పులు చేసి అన్యాయం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా అధికారులు ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఓటరు వివరాలు బహిర్గతం చేస్తున్నారని పూర్తి ఆధారాలతో బట్టబయలు చేశారని కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఓటరు వివరాలను బహిర్గతం చేసే %జఅతీఎశ్రీఎ.ఎశీఎ% అనధికార వెబ్‌సైట్‌పై భారత ఎన్నికల సంఘం కు ఫిర్యాదు చేశానని చెప్పారు. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల ఆర్టికల్ 21 ప్రకారం గోప్యతా చట్టాలు మరియు ఎన్నికల డేటా భద్రతను తీవ్రంగా ఉల్లంఘించడాన్ని వెబ్‌సైట్, వారి పేరు మరియు మొబైల్ నంబర్‌ని ఉపయోగించి గ్రాడ్యుయేట్ ఓటరు వివరాలను వెతకడానికి వినియోగదారులను చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న పూర్తి ఓటరు వివరాలు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి వెబ్సైట్ లో ఏలా పొందుపరచారని ప్రశ్నించారు. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ రాజ్యాంగ నిబంధలను పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటరు జాబితా ను అధికారులు ఏ విధంగా అనధికార వెబ్సైట్ కు అందించారో వివరించాలని ధ్వజమెత్తారు. ఇది సున్నితమైన ఓటరు వివరాలను బహిర్గతం చేస్తుంది, గుర్తింపు చౌర్యం, ఎన్నికల మోసం మరియు రాజకీయ ప్రయోజనాన్ని దుర్వినియోగం చేసే ప్రమాదానికి దారి తీస్తుందని మండిపడ్డారు. ఈ వెబ్‌సైట్ మహిళా ఓటర్ల వ్యక్తిగత సమాచారాన్ని వారి వయస్సు, మొబైల్ నంబర్, చిరునామా మరియు వృత్తితో పాటు తప్పుడు వ్యక్తుల చేతిలోకి వస్తే విషాదకరమైన పరిణామాలను కలిగి ఉంటుంది, వెబ్‌సైట్ ఈసిఐ లేదా సీఈఓ తెలంగాణ నుండి ఎటువంటి అధికారిక ప్రమాణీకరణ లేదా అధికారాన్ని పేర్కొనలేదని అన్నారు. ఇవి గాంధి భవన్ ఎన్నికల లేక భారతీయ ఎన్నికల కమిషన్ నిర్వహించే ఎన్నికల అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల ప్రమేయం వల్లే ఓటరు జాబితా వివరాలు లిక్ అయ్యిందని పేర్కొన్నారు. లంచం తీసుకొని వ్యవహిస్తున్న అధికారులు గాంధీ భవన్ లో కుర్చీ వేసుకొని కూర్చొని ఎన్నికల జరపండి అంటూ మండిపడ్డారు. ఇలాంటి అక్రమాలు , అన్యాయాలు చేసేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని చెప్పారు. ఎన్ని సార్లు కేసులు పెట్టిన ఫిర్యాదులు చేసిన పట్టించుకోని ఎన్నికల కమిషనర్ అధికారిని వెంటనే మార్చాలని కోరారు. వెబ్‌సైట్, యొక్క చట్టబద్ధతను పరిశోధించండి మరియు బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవలని అన్నారు. ఓటర్ల గోప్యతను కాపాడేందుకు, ఎన్నికల సమగ్రతను కాపాడేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంపై సత్వర విచారణ జరిపించి క్రిమినల్ కేసులు పెట్టాలని కోరుతున్నా ఇంకా స్పందించలేదని అన్నారు. ప్రభుత్వ ప్రిన్సిపాల్, ఉద్యోగులు కలిసి ఒక ప్రైవేట్ ఇన్స్టిట్యూట్ విన్నర్ పబ్లికేషన్స్ ను పెట్టుకొని విద్యను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. వీళ్లంతా బడి దొంగలు, పిల్లలకు పాఠాలు చెప్పకుండా ప్రసన్న హరికృష్ణ బడి దొంగగా సొమ్ము చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ఆరోపించారు. విద్యావంతులనీ చెప్పుకుంటూ పోటీ చేస్తున్నవారు విద్యావేత్తలు కాదని, విద్య వ్యాపారవేత్తలు అని అన్నారు. నేను విద్యార్థి దశ నుంచే ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొని, మేయర్ గా రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ గా అనేక పథకాలకు శ్రీకరం చుట్టనని పేర్కొన్నారు. ఒకరూపాయికే అనేక అభివృద్ధి పథకాలకు పెద్దపీట వేశామని అన్నారు. కుటుంబంలో పెద్దదిక్కు మృతి చెందితే దహన సంస్కారాలకు ఆర్థిక ఇబ్బందులు గురికావడం చూసి దేశంలోనే ఎక్కడలేని విధంగా కేవలం ఒక్క రూపాయికే అంత్యక్రియల (అంతిమ యాత్ర )పథకానికి శ్రీకారం చుట్టనని పేర్కొన్నారు .రాత్రి రాత్రి బట్టలు తెల్లబట్టలు రాజకీయాలకు రాలేదని అను నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ కోసమే తన జీవితాన్ని దారపోసానని అన్నారు. ఉద్యోగానికి రాజీనామా చేస్తే ఎన్నికల్లో పోటీ చేసే అవసరం ఏముంది ? ఇన్నేళ్లుగా అభ్యర్థులకు ప్రజాసేవ గుర్తులేదా అని మండిపడ్డారు. కరోనా సమయంలో ఏ ఒక్క నాయకుడు మీకు సహాయం చేశారా ? ఇప్పుడే మీకు గుర్తుకు వచ్చారా అని అన్నారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే నేతలకు మండలిలో అవకాశం ఇస్తే ప్రశ్నించే గొంతుకనై గళమెత్తి పట్టభద్రుల హక్కుల కోసం పోరాడుతానని భరోసా ఇచ్చారు. 317 జీవో ఉద్యోగులకు శాపంగా మారిందని , వారికి అండగా నిలిచి రద్దు కోసం పోరాడుతానని అన్నారు. ప్రైవేట్ టీచర్లకు శ్రమ దోపిడి కాకుండా పూర్తి 12 నెలల జీతాన్ని అందించేలా పీఎఫ్ పొందుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతిఒక్క పట్టభద్రులకు కేవలం ఒక రూపాయికే తోనే ఐదు లక్షల ఇన్సూరెన్స్ బీమా పథకాన్ని స్వయంగా అందజేస్తున్న అని హామీ ఇచ్చారు. కేవలం ఎన్నికల పేరుతో పట్టభద్రులను మభ్య పెట్టి మోసం చేస్తారు అని హెచ్చరించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 11 పై తనకు మొదటి ప్రాధాన్యత (1) ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా ఫార్వర్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది తేజ్ దీప్ రెడ్డి కోమటిరెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు దాసరి ఉష,పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, పెంచాల శ్రీధర్ , బెక్కం ప్రశాంత్, గోట్టం మహేష్, రాజు యాదవ్, పల్లె మధు, మెట్టు సమ్మయ్య , సలేంద్ర శ్రీనివాస్, జైపాల్, లవన్ కుమార్ లతో పాటు విద్యార్థి ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి...

- రాష్ట్ర క్రెడిట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర క్రెడిట్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి కోరారు. ఆదివారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అమలులో అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ముందు ముందుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 56 వేల ఉద్యోగాలను ఇచ్చిందని అన్నారు. రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాబోయే కాలంలో మరో రెండు లక్షల ఉద్యోగాలను కల్పించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తుందని అన్నారు .కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని అధికారంలోకి వచ్చినంక పదేళ్ల కాలంలో ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు .ఈ కార్యక్రమంలో ఈ విలేకరుల సమావేశంలో కిసాన్ రాష్ట్ర సెక్రటరీ సెక్రెటరీ శశిభూషణ్ కాచే,, భూంపల్లి రాజయ్య, కుక్క రవి కొంతం శ్రీనివాస్, కమ్మగొని చౌదరి, పాపారావు, శీలరాపు మల్లయ్య, ముథం కొమురయ్య, వడ్లకొండ శంకర్, చింతపండు మధు, జంగిల్ కుమార్, బూస తిరుపతి, సజ్జనపు చొక్కాయ్య, మారబోయిన ముత్యాలు, బంగారు మహేష్, కోలేటి సురేష్,మట్ట నర్సయ్య, యాదగిరి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ జాతీయ జెండా ఎగరేశారు

**ధర్మారం ఫిబ్రవరి 23 (ది క్రైమ్ న్యూస్ ):** అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో అనవాయితీగా వస్తున్న దేశావ్యాప్తంగా జాతీయ పతాకం ఎగురవేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి అన్నారు. రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ అదేశలా మేరకు ధర్మారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆదివారం రోజు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో జెండాను ఎగరవేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మారం మండల శాఖ ప్రధాన కార్యదర్శి సంగేమ్ రాజకుమార్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ రఫీ, ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఉడ్నాల శెంకరయ్య, గాజుల నర్సయ్య, ఆవుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అధ్యక్షులుగా మహిళలు

- మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి





**శామీర్ పేట, ఫిబ్రవరి 23 (ది క్రైమ్ న్యూస్) :** మేడ్చల్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమ లత ఆదివారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్ చెందిన కట్ట మీనా కుమారిని మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి, మేడ్చల్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టీఏ)మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమ లతలు చేతుల మీదుగా మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కట్ట మీనా కుమారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ (నాని), ధర్మకర్తలు వలందాస్ మురళి గౌడ్, నానిగళ్ళ హరిగోపాల్, మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మా రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,తదితరులు ఉన్నారు.

## శ్రీ అక్కన్న మాదన్న దేవాలయంలో పల్లీ ఆర్ట్స్ యుట్యూబ్ భక్తి గీతం పోస్టర్ను విడుదల



**శామీర్ పేట, ఫిబ్రవరి 23 (ది క్రైమ్ న్యూస్):** ఉద్దెమర్రి అక్కన్న మాదన్న దేవాలయం లో పల్లీ ఆర్ట్స్ యుట్యూబ్ భక్తి గీతం పోస్టర్ను విడుదల చేశారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడుచింతల పల్లి మండలం ఉద్దెమర్రిలో అతిపురాతనమైన అక్కన్న మాదన్న లు నిర్మించిన శ్రీ విష్ణు శివాలయంలో మహా శివరాత్రి సందర్భంగా కళారత్న బీ్న%శీ% రచించిన భక్తి గీతం పోస్టర్ ను ఉద్దెమర్రి మాజీ సర్పంచ్ దోసకాయల వెంకటేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రజలు దైవాన్ని నమ్మినప్పుడే దైవం మనందరిని రక్షిస్తుందని అన్నారు. అంతకు ముందు స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరంభక్తి గీతం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పల్లి ఆర్ట్స్ ఎండి, ప్రొడ్యూసర్ సుజాత రెడ్డి, డైరెక్టర్ రాఘవ రెడ్డి, పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బొద్దుల వెంకటగిరి ప్రసాద్, ఆలయ కమిటీ సభ్యులు రవీందర్ గౌడ్, సామల రాజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతులనర్సింలు, జాహింగిరి, తుమ్మ సత్యనారాయణ, జనార్దన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు

స్టేట్ లెవెల్ అవార్డ్స్ సాధించిన కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** మంథని పట్టణానికి చెందిన కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమీ హైదరాబాదు వారు నిర్వహించిన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అవార్డులు సొంతం చేసుకున్నారు. పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న పూజశ్రీ రాష్ట్రస్థాయి మొదటి బహుమతి, ఐదో తరగతి చదువుతున్న రిషిత, ఏడవ తరగతి చదువుతున్న హాసిని, తొమ్మిదో తరగతి చదువుతున్న శ్రీహిత, పదవ తరగతి చదువుతున్న దేవన్ష్ ప్రతిభ కనబరిచారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, ప్రొఫెసర్ రమేష్ రెడ్డి, సంస్థ డైరెక్టర్ మేరాజ్ అవార్డులు అందజేశారు. విద్యార్థులను కృష్ణవేణిస్కూల్‌ప్రిన్సిపాల్,సిబ్బంది అభినందించారు.

# సిఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయండి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా నేడు జిల్లా కేంద్రంలో భారీసభ
- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కో-ఆర్డినేటర్ లతో ప్రత్యేక సమావేశం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ వచ్చేలా కృషి చేయండి
- నేటి సిఎం రేవంత్ రెడ్డి సభకు పట్టభద్రులు తరలిరావాలని పిలుపు...



**హుజరాబాద్ ఫిబ్రవరి 23 (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరును ఓటు వేసేలా చూడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంభందించిన ముఖ్యమైన ఎన్నిక అని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ బలోపేతం చేస్తే, బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులతో పాటు 317 జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగకల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని, ఇటీవల దావోస్ పర్యటనలో లక్షా డెబ్బై వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని దీనిద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయనీ తెలిపారు. సోమవారం జరిగే పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎన్నికలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి హుజురాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు.

# కీలకమైన సమయంలో రంగంలోకి దిగిన సబ్బని వెంకట్

- వెంకట్ కదలికలపై బిజెపి... కాంగ్రెస్ అభ్యర్థుల నిఘా !
- తన వర్గం పట్టభద్రులతో వెంకట్ రహస్య మంతనాలు
- వెంకట్‌ను ఎవరు ఎవరి కోసం రంగంలోకి దింపారో తెలిసేది ఎలా ?



**జమ్మికుంట ఫిబ్రవరి 23 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ తదితర ఉమ్మడి జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగడానికి కేవలం కొద్ది సమయం మాత్రమే ఉన్న తరుణంలో ప్రముఖ సామాజికవేత్త... రాజకీయ విశ్లేషకులు... జెన్ ప్యాక్ అనే మల్టీ నేషనల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ గా పనిచేస్తున్న సబ్బని వెంకట్ ఆదివారం రంగంలోకి దిగడం చర్చనీయాంశంగా తయారైంది. గత కొద్దిరోజులుగా హైదరాబాదులో ఉద్యోగరీత్యా బిజీబిజీగా ఉంటున్న వెంకట్ తన స్వగ్రామమైన హుజురాబాద్ మండలం సిరిసపల్లి గ్రామానికి ఆదివారం మధ్యాహ్నం హుటాహుటిన తరలి రావడం వెనుక కారణాలు ఏమై ఉంటాయో అర్థం కావడం లేదని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. తన పర్యటనకు ముందే అందుబాటులో ఉన్న పట్టభద్రులందరినీ అప్రమత్తం చేసిన వెంకట్ ఆదివారం రాత్రి ఒక రహస్య సమావేశంలో మూడు గంటల పాటు వారితో చర్చలు జరిపినట్లు తెలిసింది. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట ఇల్లంతకుంట వీణవంక హుజురాబాద్ కమలాపూర్ వావిలాల చెల్పూరు శంకరపట్నం మానకొండూర్ సుల్తానాబాద్ తదితర ప్రాంతాల నుండి వెంకట్ అనుచరులుగా గుర్తింపు పొందిన పట్టభద్రులు ఈ రహస్య సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. పైన పేర్కొన్న మండలాలకు సంబంధించిన మెజారిటీ పట్టభద్రుల ఓట్లను సంపాదించుకోవాలని గత రెండు మూడు వారాలుగా బిజెపి కాంగ్రెస్ పార్టీలు వేర్వేరుగా విశ్వ ప్రయత్నాలు చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఈ తరుణంలో వెంకట్ అనుకోకుండా రంగంలోకి రావడం వల్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి లాభం జరగబోతున్నదా లేక భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి లబ్ధి చేకూరబోతున్నదా అనే విషయంలో తర్జనభర్జన జరుగుతున్నది. రాజస్థాన్ రాష్ట్ర రాజధాని జైపూర్ పర్యటనలో ఉన్నటువంటి సబ్బని వెంకట్ ఆగమేఘాల మీద హైదరాబాద్ రావడం... అక్కడనుండి తన ప్రాంతమైన హుజురాబాద్ రావడంలోని ఆంతర్యం ఏమిటో తెలుసుకునే ప్రయత్నంలో బిజెపి కాంగ్రెస్ పార్టీలకు చెందిన "వేగులు" తలమునకలైనట్లు తెలుస్తోంది. భారతీయ జనతా పార్టీకి నష్టం కలిగించడం కోసం వెంకట్ ను అధికార కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దించిందా లేక కేంద్ర బిజెపి మంత్రులు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం కోసం వెంకట్ ను ఈ కీలక సమయంలో సద్వినియోగం చేసుకోవాలని భావించి ఆయనను అనూహ్యంగా రంగంలోకి దించిందా అనే విషయం తేలాల్సి ఉంది. గత సంవత్సర కాలంగా హుజురాబాద్ పాత తాలూకాను కేంద్ర బిందువుగా చేసుకొని అనేక సామాజిక కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తుండడం... తన వాట్సాప్ గ్రూపులలో వందలాది యువకులను చేర్పించుకొని వారిద్వారా రక్తదాన కార్యక్రమాలను... ఇతరత్రా సేవా కార్యక్రమాలను వెంకట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అదేవిధంగా కరీంనగర్ వరంగల్ సిద్దిపేట పెద్దపల్లి సిరిసిల్ల జగిత్యాల వంటి అనేక జిల్లాలకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రైవేటు కంపెనీలలో ఈయన ఉపాధి కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు చేరువయ్యారు. ఈ రకంగా కొన్ని వందల మంది నిరుద్యోగ పట్టబద్రులు నిత్యం సబ్బని వెంకట్ తో సంబంధాలు కొనసాగిస్తుంటారు. వీరందరితో ఆయనకు బలమైన సంబంధాలు ఉండడం వల్ల అన్న ఏ అభ్యర్థికి ఓటు వేయమంటే ఆ అభ్యర్థికే మద్దతు తెలుపుతామంటూ అనేకమంది పట్టభద్రులు గత రెండు మూడు వారాలుగా బాహాటంగా తమ అభిప్రాయాలను వెల్లడిస్తుండడం గమనార్హం. ఈ పరిస్థితులలో ఆదివారం హుజరాబాద్ పర్యటనకు వచ్చిన వెంకట్ తాను నిర్వహించిన రహస్య సమావేశంలో తన బ్యాచ్ కు ఏ విధంగా "ఓటోపదేశం" ( గీతోపదేశం ) చేశారో తెలియక ప్రస్తుత పట్టభద్రుల ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు టెన్షన్ కు గురవుతున్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల తేదీ సమీపిస్తున్నందున వారు ప్రచార పర్వంలో బిజీ బిజీగా ఉండడంతో వెంకట్ కదలికలను ప్రతిక్షణం గమనించాలని తమ అనుచరులను బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా వెంకట్ నిర్వహించిన రహస్య సమావేశం తర్వాత ఆయన గ్రూపుకు చెందిన పట్టభద్రులు తమతమ గ్రామాలకు వెళ్లిపోవడంతో అసలు ఏమి జరుగుతున్నదో అర్థం కావడం లేదని జమ్మికుంటకు చెందిన ఒక సీనియర్ రాజకీయ నాయకుడు వాపోవడం గమనార్హం. ఇకపోతే ఆదివారం రహస్య సమావేశం తర్వాత తిరిగి హైదరాబాద్ వెళ్ళిపోతానని "లీకులు" ఇచ్చిన వెంకట్... ఆ తర్వాత కొద్దిసేపటికే తాను వెళ్లడం లేదని... ఎన్నికలు జరిగే ఈ నాలుగు రోజులపాటు తాను హుజురాబాద్ నియోజకవర్గం... కరీంనగర్ జిల్లాలోనే ఉంటానని.... 27వ తేదీ గురువారం సాయంత్రం పోలింగ్ ముగిసిన తర్వాత తాను తిరిగి హైదరాబాద్ వెళ్ళిపోతానని సబ్బని వెంకట్ స్పష్టం చేయడంతో రాజకీయ వాతావరణం మరింత హీటెక్కిందని చెప్పక తప్పదు. ప్రధాన పార్టీలలో ఏదో ఒక పార్టీని వెంకట్ తెర వెనుక బలపరుస్తున్నాడా ? లేక ఇండిపెండెంట్ అభ్యర్థులలో బెస్ట్ పర్సన్ ను... గుర్తించి అతడి వైపు మొగ్గుచూపుతున్నాడా అనే విషయం ఎన్నికల నాటికి లేదా పోలింగ్ తర్వాత నైనా తెలుస్తుందని ఎవరికి వారు సర్దిపుచ్చుకుంటున్నారు. మొత్తంగా చూస్తే పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న సమయంలో వెంకట్ హుజరాబాద్ లో అడుగు పెట్టడం... ఆ మరుక్షణమే తన బలగమైన పట్టభద్రులతో రహస్య సమావేశం నిర్వహించడం... పనిలోపనిగా పోలింగ్ ముగిసే వరకు తాను స్థానికంగానే ఉంటానని తన శ్రేణులకు మరి మరి చెప్పడం వెనుక ఆయన ఆంతర్యం ఏమిటో ఎవరికి అంతుచిక్కడంలేదనే వ్యాఖ్యానాలు వినబడుతున్నాయి. మరోవైపు ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా ఈ విషయంలో తగిన సమాచారం రాబట్టడానికి రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

# అధైర్యపడవద్దు అండగా ఉంటా...





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** నమ్ముకున్న వాళ్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అధైర్య పడవద్దని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆదివారం మంథని పట్టణంలో హైకోర్టు న్యాయవాది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇనుముల సత్యనారాయణను మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. ఇటీవల ఇనుముల సత్యనారాయణ తండ్రి, రిటైర్డ్ ఫారెస్ట్ ఉద్యోగి ఇనుముల శంకరయ్య ఆకస్మికంగా మరణించగా, శంకరయ్య దినకర్మలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని శంకరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది శశిభూషణ్ కాచే, నాయకులు గోటికారి కిషన్ జి, వోడ్నాల శ్రీనివాస్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, ఆకుల కిరణ్, సురేందర్ రెడ్డి, సురేష్ రెడ్డి, పాపారావు, మాజీ ఎంపీపీ లక్ష్మీరాజాం, సోషల్ మీడియా ఇన్చార్జి ఆరెళ్ళి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ప్రశంస పత్రాలు అందజేత




**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆదేశానుసారం మంథని మండలంలోని రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయకుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర చరిత్ర పుస్తకం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఉద్యమ ప్రశంస పత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, రాష్ట్ర మహిళా నాయకురాలు అక్కపాక లక్ష్మి, మంథని మండల అధ్యక్షులు కాసిపేట సాంబయ్య, ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, నాయకులు మంథని సంపత్, కుడుదుల లక్ష్మి నారాయణ, రొడ్డ లింగయ్య, ముస్కె ఈశ్వరి, జీముడా కొండన్న, కండేలా సమ్మయ్య, తాటి బుచ్చయ్య గౌడ్, మిర్యాల రామ్ రెడ్డి, ముస్కుల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్‌లో జ్ఞానమాల కార్యక్రమం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** కమాన్ పూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్ఞానమాల కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కమాన్ పూర్ మండల శాఖ అధ్యక్షుడు అంబటి కనకయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీటీసీ బోనాల వెంకటస్వామి మరియు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్ఞానమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ సంవత్సరంలో అడుగుతున్న సందర్భంగా మహనీయుల జ్ఞానమాల కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జ్యోతిరావు పూలే భారతీయులను అజ్ఞానం అనే చీకటి నుండి విజ్ఞానం అనే వెల్తురులోకి తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస నివేదిక కళామండలి రాష్ట్ర అధ్యక్షుడు దాసరి రామస్వామి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు పోనగంటి రాయనరసు, సహాయ కార్యదర్శి దాసరి రామచంద్ర ,మట్ట నరసయ్య, మట్ట రాజయ్య, తోట రాజ్ కుమార్ జంగిపల్లి చిన శ్రీనివాస్ ,చినరాయుడు, దాసరి శంకర్ గన్నెవరపు రాయమల్లు ఆరెల్లి పేరయ్య, కొమ్ము సమ్మయ్య, సుంకిత సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిఐ కార్యకర్త రాజ లింగమూర్తి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం

- దారుణ సంఘటనను సీబీసిఐడి తో విచారణ జరిపించాలి
- దోషులను కఠినంగా శిక్షించాలి
- ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యదర్శి ఓడేటి చంద్రశేఖర్ - మండల అధ్యక్షులు సందేలా శ్రీనివాస్



**రామగిరి (ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** ఆర్టిఐ కార్యకర్త నాగవెల్లి రాజ లింగమూర్తి హత్యను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర కార్యదర్శి ఒడేటీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ దారుణానికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎస్పిని కోరారు. ఈ హత్యకాండను సిబిసిఐడితో విచారణ చేయించి ఈ దారుణానికి సంబంధం ఉన్న ప్రత్యక్ష, పరోక్ష కారకులను వెంటనే తేల్చాలని వారు విజ్ఞప్తి చేశారు. పోలీస్ శాఖలో నిందితులను గుర్తించడానికి ఎంతో టెక్నాలజీ ఉందని జాప్యం చేయడానికి వీలు లేదని వారు అన్నారు. మేడిగడ్డతో పాటు పలు ప్రభుత్వ భూముల విషయాల్లో పలు పిటిషన్లు వేయడం, పలు భూసమస్యలకు సంబంధించిన వివాదాల్లో అతను కీలకంగా వ్యవహరించిన దరిమిలా ఆయనను హత్య చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని వారు పేర్కొన్నారు. అవినీతి, అక్రమార్కులు దాడులను, హత్యలను ప్రోత్సహించడం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని వారు అన్నారు. మనిషిని చంపడం, దాడులు చేయడం అనేది ఇది మంచి సంస్కృతి కాదని ఇలాంటి విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. దోషులు ఏ స్థాయిలో ఉన్న కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల అధ్యక్షులు సందెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలి

- ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్విరామంగా కృషి
- మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో రాత్రి బస చేసి, విద్యార్థులతో ముచ్చటించారు • జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి-23:** ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిర్విరామంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అన్నారు. శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ హర్ష మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల (బాలురు)లో నైట్ హాల్ట్ నిర్వహించారు. గురుకులంలో చదువుతున్న పిల్లలతో కలెక్టర్ (ముఖాముఖి) ఇంటరాక్ట్ అయ్యారు. గురుకులంలో అందిస్తున్న భోజనం నాణ్యత, విద్య, ఇతర వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం గురించి, విద్యార్థుల విజయం కోసం తయారు చేసినటువంటి పరీక్ష ప్రణాళిక విధానాన్ని తెలుసుకొని, విద్యార్థులకు పరీక్షలకు అనుకూలంగా తయారు చేసినటువంటి ప్రణాళికను పరిశీలించి, పరీక్షల సమయంలో ధైర్యంగా ఉండాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని, ఒకే రోజు అద్భుత ఫలితాలు సాధించడం కుదరదని, నిరంతర శ్రమ తోనే ఉన్నత శిఖరాలు చేరుకుంటామని కలెక్టర్ తెలిపారు. గురుకులంలో మరమ్మత్తు పనుల మంజూరైన నిధులు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పిల్లలతో కలిసి జిల్లా కలెక్టర్ (భోజనం)డిన్నర్ చేసిలి, విద్యార్థులకు అందించే భోజన నాణ్యతను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కామన్ డైట్ మెనూ తూ. చ తప్పకుండా పాటించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులతో కలిసి శనివారం రాత్రి జిల్లా కలెక్టర్ హాస్టల్లోనే



నిద్రించారు. అంతకు ముందు మంథని లోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి, డ్యూటీ డాక్టర్లు అందుబాటులో ఉన్నారో లేదో తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చిన వివిధ పేషంట్లతో మాట్లాడారు వారి సమస్యలు, వారికి అందుతున్న చికిత్సపై ఆరా తీశారు. వైద్యులు తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని గురుకులం ప్రిన్సిపాల్ వి. శ్రీనాథ్, ఉపాధ్యాయ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

- నిరుద్యోగ సమస్యను అధిగమిస్తూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- విధ్యా వ్యవస్థను మరింత పతిష్టం చేసేందుకు నియోజకవర్గాల వారిగా చర్యలు
- నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించండి - స్టేట్ ట్రేడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న ఆల్ఫోర్స్ ఉట్కూరి నరేందర్ రెడ్డిని ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలోని ఐఎన్టీయూసీ శ్రీపాద భవన్ కార్యాలయంలో రామగిరి మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు రొడ్డ బాపన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నరేందర్ రెడ్డి విద్యాసంస్థలు నెలకొల్పి గత 35 సంవత్సరాలుగా లక్షలాది మంది విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా, తయారు చేశాడని తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి దశా దిశగా నిలుస్తున్నాడని తెలిపారు. అలాగే నిస్వార్థంగా, నిబద్ధతతో, విధేయతతో, సమిష్టి కృషితో, విశిష్టంగా సమాజం గర్వించే విధంగా అంకితభావంతో పటిష్టమైన ప్రణాళికతో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి ఆశయంగా చదువుల ఒడిలో విజయ పరంపరం కొనసాగిస్తూ, ఆదర్శంగా నిలుస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందజేస్తూ, సమాజ సేవకులుగా గుర్తింపు పొందుతున్నారని ఆయన అన్నారు. అలాగే ప్రస్తుతం విద్యాసంస్థలలో సుమారు 5, వేల కుటుంబాలు ప్రత్యక్షంగాను 2 వేల కుటుంబాలు పరోక్షంగాను ఉపాధి



పొందుతున్నాయన్నారు. 50వేల పైచిలుక విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారని విద్యాసంస్థల సమస్యలను పరిష్కరిస్తూ వాటి పూరోభివృద్ధికై ఉపాధ్యాయుల పక్షాన వారధిగా నిలుస్తున్నాడని ఆయన అన్నారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మార్గదర్శకన ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జాబ్ కాలండర్ ని తూచా తప్పకుండా అమలుకై అహర్నిశలు పాడుతారని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రంధాలయాల పునరుద్ధరణ, విశ్వవిద్యాలయాల అభివృద్ధి, పాత పెన్షన్ విధానం అమలు అలాగే అంతర్జాతీయ క్రీడ ప్రాంగణాలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఉద్యోగులకు బాసట, న్యాయవాదుల రక్షణ చట్టం, మోడల్ స్కూల్ కేజీబీవీ, గురుకుల టీచర్ల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తారని ఆయన అన్నారు. అదేవిధంగా ఉద్యోగుల్లో నైపుణ్యం పెంపొందించడానికి తగు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఆయన కృషి చేస్తారని



అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం కాంగ్రెస్ బలపరుస్తున్నటువంటి నరేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య, వనం రామచందర్ రావు, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షుడు బండారి సదానందం, రామగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, తులసిరామ్, పన్నూరు మాజీ తాజా ఎంపిటిసి చిందం మహేష్, మద్దిరాజ్ కుమార్, బివి స్వామి గౌడ్, నాగపెల్లి మాజీ సర్పంచ్ ఎల్లె రామ్మూర్తి, గడ్డం తిరుపతి, సందెల కుమార్,చందశేఖర్, బంకు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవి నాపై మరింత బాధ్యత పెంచింది

### - అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ గా బాధ్యతలను చేపట్టిన కొలిపాక నాగేశ్వరరావు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** సింగరేణి సంస్థ అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ గా ఆదివారం కొలిపాక నాగేశ్వరరావు డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు సమక్షం లో పదవి బాధ్యతలను చేపట్టారు. వారికి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు, రామగుండం-త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ గని లో పనిచేసే అధికారులు, ఉద్యోగులు సమిష్టి కృషితో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని, అందుకు తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజియం లు గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ టీ.రఘురాం, మేనేజర్ కె.జనార్ధన్ తోపాటు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.




## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి ...

### - తెలంగాణ జన సమితి రాష్ట్రప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు



**హుజురాబాద్ ఫిబ్రవరి 23 (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 27 న జరుగనున్న గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రె అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డికి తెలంగాణ జన సమితి పార్టీ మద్దతు ప్రకటించి ప్రచారం చేస్తున్నట్లు టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామిక వాదులు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నిక ఫాసిస్టు బిజెపి కి వ్యతిరేకంగా జరుగుతున్న ఎన్నికగా ఆయన అభివర్ణించారు. సమగ్ర కుల గణన ద్వారా బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లకు కృషిచేస్తున్న కాంగ్రెస్ కు అండగా వుండాలని, బీఆరెస్ పార్టీ నిరుద్యోగులకు గత పదేళ్లుగా న్యాయం చేయలేకనే నేడు పోటీలోంచి తప్పుకుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికిల్ల స్రవంతి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి మోరె గణేష్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కర్రె సతీష్ యాదవ్, యువజన సమితి నాయకులు పల్లెర్ల శ్రీనివాస్,జిల్లా నాయకులు సయ్యద్, పర్లపెల్లి శ్రీలత,అనిల్, శ్యాం,తీర్థాల కుమార్, జంపన్న, శ్రీకాంత్, ప్రభాస్, కుమార్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 23:** మంథని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ తండ్రి ఆరోగ్యానికి గురి కావడంతో ఆదివారం రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు శ్రీకాంత్ తండ్రిని పరామర్శించారు. పట్టణంలోని మర్రివాడలో ఉంటున్న శ్రీకాంత్ నివాసానికి వెళ్ళిన మంత్రి శ్రీధర్ బాబు అతని తండ్రి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసు కున్నారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని ఎలాంటి అవసరం ఉన్నా తన ఉన్నానని ఆయన అన్నారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శశిభూషణ్ కాచే, జక్కంరంజిత్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాము

### - బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్

**శామీర్ పేట, ఫిబ్రవరి 23 (ది క్రైమ్ న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సురారం డివిజన్ పరిధిలోని న్యూ శివలయనగర్ లోని ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీడివిజన్అధ్యక్షులుపుప్పాలభాస్కర్,విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముకుంద రావు, ఆకుల రాజకుమార్, ప్రసాద్ నాయుడు, డేవిడ్, గోపాల్, అంజన్యులు, మూర్తి, రాజు, రాకేష్, నందు తదితరులు పాల్గొన్నారు.



# ముంబై ఇండియన్స్ 2025 జెర్సీ విడుదల

ఐపీఎల్ 18వ షెడ్యూల్ ప్రకటించబడింది. కొన్ని ఫ్రాంచైజీలు రాబోయే సీజన్ కోసం తమ వ్యూహాన్ని రూపొందించడం ప్రారంభించాయి. ఇదిలా ఉండగా.. శుక్రవారం నాడు ఐపీఎల్ 2025 కోసం ముంబై ఇండియన్స్ తమ కొత్త జెర్సీని విడుదల చేసింది. దీంతో పాటు కెప్టెన్ హార్దిక్ పాండ్యా అభిమానులకు, జట్టు సభ్యులకు తన భావోద్వేగ సందేశాన్ని కూడా ఇచ్చాడు. పాండ్యా, కోర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలకవర్మలతో కలిసి ఫ్రాంచైజీ అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. 2025లో ముంబై ఇండియన్స్ సత్తా చాటుతుందన్నాడు. ముంబై ఇండియన్స్ వారసత్వాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే అవకాశం వచ్చిందని అన్నాడు. నీలం, బంగారు రంగులతో ఈ జట్టు గర్వంగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. ఇది కేవలం జెర్సీ మాత్రమే కాదని.. ఇది మేము ఇచ్చిన వాగ్దానమంటూ హార్దిక్ సందేశం ఇచ్చాడు. ముంబై ఇండియన్స్ కొత్త జెర్సీ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఎప్పటిలాగే ముంబై ఇండియన్స్ జెర్సీలో నీలం, బంగారు రంగులను నిలుపుకుంది. నీలం రంగు జట్టు నమ్మకం, ఆత్మవిశ్వాసం, అపారమైన సామర్థ్యాన్ని సూచిస్తుంది. బంగారు రంగు గర్వం, విజయం, శ్రేష్ఠతను సూచిస్తుంది. జెర్సీ ఛాతీకి కుడి వైపున స్పాన్సర్ లోగో కనిపిస్తుంది. ముంబై ఇండియన్స్ లోగో ఎడమ వైపున కనిపిస్తుంది. ఐపీఎల్ 2025 వేలానికి ముందు ముంబై ఇండియన్స్ 5 మంది ఆటగాళ్లను నిలుపుకుంది. ఇందులో జస్ప్రీత్ బుమ్రా,



రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్, తిలక్ వర్మ పేర్లు ఉన్నాయి. గత ఏడాది నవంబర్ లో జెడ్డాలో జరిగిన రెండు రోజుల మెగా వేలంలో ముంబై ఇండియన్స్ 18 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసి తన జట్టులో చేర్చుకుంది. ఐపీఎల్ 18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తొలి మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈ రెండు జట్లు మార్చి 23న సీఎస్కే సొంత మైదానం చెపాక్ స్టేడియంలో తలపడతాయి.

# బెన్ డకెట్ కళ్లు చెదిరే సెంచరీ

## ఆస్ట్రేలియా ముందు 352 పరుగుల లక్ష్యం


ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతోన్న మ్యాచ్ లో ఇంగ్లాండ్ అదిరే దూకుడు ప్రదర్శన చేసింది. బెన్ డకెట్ (143 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్ ల సాయంతో 165) సెంచరీ తోడవ్వడంతో ఆస్ట్రేలియా ముందు ఏకంగా 352 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బెన్ డకెట్ తో పాటు జో రూట్ (78 బంతుల్లో 4 ఫోర్ల సాయంతో 68 పరుగులు) కూడా మంచిగా రాణించి అర్ధ శతకంతో మెరిశాడు. చివర్లో లియామ్ లివింగ్ స్టోన్(14), జోఫ్రా ఆర్చర్ (21) పర్వాలేదనిపించారు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో బెన్ ద్వార్ షూయిస్ 3 వికెట్లు పడగొట్టగా.. అడం జంపా, మార్నస్ లబుషేన్ తలో రెండు వికెట్లు తీశారు. గ్లెన్ మ్యాక్స్ వెల్ ఓ వికెట్ దక్కించుకున్నాడు.




# గుజరాత్, కేరళ సెమీఫైనల్‌లో వివాదాస్పద అవుట్

కేరళ క్రికెట్ జట్టు 2024-25 రంజీ ట్రోఫీ ఫైనల్లోకి ప్రవేశించడం ద్వారా కొత్త చరిత్ర సృష్టించింది. కేరళ రంజీ ఫైనల్‌లోకి ప్రవేశించడం చరిత్రలో ఇదే తొలిసారి. ఫిబ్రవరి 26 నుంచి ప్రారంభమయ్యే ఫైనల్ మ్యాచ్‌లో విదర్భతో తలపడనుంది ఆ జట్టు. సెమీ-ఫైనల్స్‌లో కేరళ గుజరాత్‌తో హోరాహోరీగా తలపడి డ్రా చేసుకుంది. కానీ మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఉన్నందున కేరళను ఫైనల్‌కు పంపించారు. గుజరాత్ చివరి వికెట్ విషయంలో భారీ వివాదం చెలరేగింది. దీంతో ఈ మ్యాచ్ హాట్ టాపిక్ అయింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కేరళ 457 పరుగులు చేసింది. కేరళ తరపున మహ్మద్ అజారుద్దీన్ 177 పరుగులతో అజేయంగా నిలిచాడు. 458 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 9 వికెట్ల నష్టానికి 455 పరుగులు చేసింది. అప్పుడు మూడు పరుగులు చేస్తే గుజరాత్ గెలుస్తుంది ఒక వికెట్ తీస్తే కేరళ విజయం సాధిస్తుంది. ఇక్కడ రంజీ ట్రోఫీలో మ్యాచ్ డ్రా అయితే, మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జట్టు గెలుస్తుంది. గుజరాత్ కేరళపై కనీసం ఒక పరుగు ఆధిక్యం పొందేలా చూసుకోవాలి. కానీ గుజరాత్ స్కోరు 455/9గా ఉన్నప్పుడు నాగవాస్వాలా క్రీజులో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతను షాట్ కొట్టాడు. బంతి 'సిల్లీ మిడ్-ఆన్'లో ఉన్న ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి పైకి లేచింది. గాల్లో ఉన్న బంతిని మరోవైపు ఉన్న సచిన్ బేబీ క్యాచ్ పట్టాడు. బంతి గాల్లో ల్యాండ్ కాలేదు కాబట్టి కేరళ ఆటగాళ్లు క్యాచ్ అవుట్ కోసం గట్టిగా అప్పీల్ చేశారు. నాగ్‌వాస్వాలా అవుట్ అయినట్టు అంపైర్ కూడా ప్రకటించేశాడు. దీంతో గుజరాత్ 455 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో కేరళకు తొలి ఇన్నింగ్స్‌లో 2 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ ఆధిక్యం ఆధారంగా, కేరళ ఫైనల్‌లోకి ప్రవేశించగలిగింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2017 సంవత్సరంలో ఒక కొత్త రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం బంతి ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి క్యాచ్ పట్టినా రన్ అవుట్ చేసినా అది అవుట్‌గాని చూస్తారు. ఈ రూల్ ప్రకారం కేరళ జట్టు 74 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. కేరళ క్రికెట్ జట్టు 1950 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ జట్టు రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకోలేదు. ఇప్పుడు తొలిసారి ఫైనల్‌లో ఆడబోతోంది.

# సోఫీ ఖాన్ తో ధావన్ చెట్టా పట్టాల్



భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ తాజాగా మిస్టరీ విమెన్ తో తారాస పడ్డాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న ధావన్.. తాజాగా భారత్, బంగ్లాదేశ్ తో మ్యాచ్ కు హాజరయ్యాడు. భారత ప్లేయర్లను కలిసి, పేరుపేరునా పలకరించి ఉత్సాహంగా గడిపాడు. అనంతరం వీఐపీ బాక్స్ నుంచి మ్యాచ్ ను వీక్షించాడు. అయితే అతనితోపాటు విదేశీ యువతి ఉండటంపై చాలా గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలోనే ఆమెతో కలిసి చాలాసార్లు ధావన్ కనిపించాడని తెలుస్తోంది.ఐర్లాండ్ కు చెందిన సోఫీ ఖాన్ ఆమె పేరని తెలుస్తోంది. అయితే వీరిద్దరి రిలేషన్ పై మాత్రం ఇప్పటివరకు ఎలాంటి అప్డేట్ లేదు. 39 ఏళ్ల ధావన్ కు ఇప్పటికే పెళ్లై, విడాకులయ్యాయి. ఆస్ట్రేలియాకు చెందిన ఆయేషా ముఖర్జీని పెళ్లాడగా, ఈ జంటకు జోరావర్ అనే బాలుడున్నాడు. అయితే ధావన్ కంటే పదేళ్లు పెద్దదైన ఆయేషాకిది రెండో వివాహం కావడం విశేషం. మొదటి భర్తతో ఆమెకు ఇద్దరు కూతుర్లున్నారు. విడాకుల అనంతరం తన కొడుకుని కలవలేకపోతున్నట్లు సోషల్ మీడియాలో చాలాసార్లు ధావన్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. తాజాగా సోఫీతో బహిరంగంగా చెట్టాపట్టాలు వేసుకోవడంపై సోషల్ మీడియాలో అభిమానులు నానా రకాలుగా పోస్టులు చేస్తున్నారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని మూడోసారి సాధించాలని భావించిన భారత్ కు ఆదిలోనే ఎదురుదెబ్బ తాకింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. అతడు లేని లోటు పూరించలేనదని, ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని ధావన్ కొనియాడాడు. అతను దూరం కావడంతో భారత విజయవకాశాలపై గండి పడినట్లు వ్యాఖ్యానించాడు. అయితే బుమ్రా దూరమైన వేళ, యువ పేసర్లు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించాడు. వెటరన్ పేసర్ మహ్మద్ షమీకి తోడుగా హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్ లను టీమిండియా కోసం ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ తో తొలి వారంలో జరిగిన వన్డే సిరీస్ లో అరంగేట్రం చేసిన హర్షిత్ సత్తా చాటిన సంగతి తెలిసిందే. దీంతో ఏకంగా అతడిని మెగాటోర్నీకి ఎంపిక చేశారు. బంగ్లాదేశ్ తో జరిగిన మ్యాచ్ ద్వారా తొలి ఐసీసీ టోర్నీ ఆడిన హర్షిత్ .. మూడు వికెట్లతో సత్తా చాటాడు. హర్షిత్ లోని అగ్రెసివ్ నెస్ తనకు బాగా నచ్చిందని, తనో వికెట్ టేకింగ్ బౌలరని కొనియాడాడు. ఇంగ్లాండ్ సిరీస్ లో నిరూపించుకుని జట్టులోకి వచ్చిన అతడు, అదరగొడుతున్నాడని వ్యాఖ్యానించాడు. ఈ టోర్నీలో తను సత్తా చాటిన భారత్ కు ఒక ఎక్స్ ఫ్యాక్టర్ రూపంలో తను ఉపయోగపడగలడని వ్యాఖ్యానించాడు. ఇక మెగా టోర్నీలో బంగ్లాదేశ్ తో తొలి మ్యాచ్ ఆడిన ఇండియా.. ఆరు వికెట్లతో ఘన విజయం సాధించింది. రెండో మ్యాచ్ లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో ఆదివారం దుబాయ్ వేదికగా లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఇక తొలి మ్యాచ్ లో న్యూజిలాండ్ చేతిలో చిత్తుగా ఓడిన పాక్.. ఒత్తిడిలో ఉంది. భారత్ చేతిలోనూ ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది.

# స్పోర్ట్స్



## భారత్‌పై గెలిస్తేనే టోర్నీలో నిలుస్తారు

క్రికెట్ ప్రపంచం అంతా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న భారత్, పాకిస్థాన్ రైవల్రీకి రంగం సిద్ధం అయ్యిది. ఆదివారం దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈమ్యాచ్ జరుగుతుంది. నిజానికి ఈ టోర్నీని పాక్ హోస్ట్ చేస్తోంది. చరిత్రలో తొలిసారిగా ఆతిథ్య జట్టు.. వేరే దేశానికి వెళ్లి మ్యాచ్ ఆడుతోందని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. ఇరుదేశాల మధ్య పొలిటికల్ టెన్షన్ల వల్ల ఇరు జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్ లు జరగడం లేదు. అలాగే పాక్ లో భారత్ పర్యటించలేదు. భద్రత కారణాలతో దుబాయ్ లోనే తమ మ్యాచ్ లను ఆడుతోంది. ఈ క్రమంలో బంగ్లాదేశ్ తో తొలి మ్యాచ్ ఆడిన ఇండియా.. ఆరు వికెట్లతో శుభారంభం చేసింది. ఆదివారం రెండో లీగ్ మ్యాచ్ లో విజయం సాధించి, సెమీస్ బెర్త్ ను దాదాపుగా కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు పాక్ మాత్రం చాలా ఒత్తిడిలో ఉంది. 2017 టైటిల్ నెగ్గి డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగిన పాక్.. తొలి మ్యాచ్ లో కివీస్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. దీంతో భారత్ పై గెలిస్తేనే టోర్నీలో నిలుస్తారు. లేకపోతే టోర్నీ నుంచి నిష్క్రమించిన తొలి జట్టుగా చెత్త రికార్డును మూటగట్టుకుంటుంది. వన్డే క్రికెట్ ఇటీవల గణాంకాలను పరిశీలిస్తే భారత్ పై పాక్ తేలిపోతుందన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇరు జట్ల మధ్య ఉత్కంఠ పోరు కాదు కదా, కొన్ని సార్లు కనీస స్థాయి పోటీ కూడా లేకుండా పోతోంది. 2010 నుంచి చూసుకుంటే ఇరుజట్ల మధ్య 17 వన్డేలు జరిగితే 12 మ్యాచ్ ల్లో భారతే విజయం సాధించింది. కేవలం నాలిగింటిలో ఓడిపోగా, ఒక మ్యాచ్ రద్దయ్యింది. అయితే ఓవరాల్ వన్డే రికార్డును చూసుకుంటే పాక్ కాస్త పైచేయిగా కనిపిస్తోంది. ఇరుజట్ల మధ్య ఓవరాల్ గా 135 వన్డేలు జరుగగా, 73 వన్డేల్లో పాక్ గెలవగా, 57 మ్యాచ్ ల్లో భారత్ గెలిచింది. అయితే అదంతా గతకాలపు ఘనతలే. ప్రస్తుతం పాక్ పరిస్తితి నానాటికీ తీసికట్టుగా ఉంటోంది. చివరిసారిగా 2023 వన్డే ప్రపంచకప్ లో భారత్.. పాక్ ను చిత్తుగా ఓడించింది. అహ్మదాబాద్ లో జరిగిన ఈ మ్యాచ్ లో పాక్ కేవలం 191 పరగులకు ఆలౌట్ అవగా, ఏడు వికెట్ల తేడాతో మ్యాచ్ ను భారత్ సొంతం చేసుకుంది. ఇక కేవలం ఐసీసీ టోర్నీల విషయానికొస్తే మాత్రం పాక్ కాస్త పైచేయిగా నిలిచింది. ముఖాముఖిపోరులో 3-2తో ముందంజలో నిలిచింది. చివరిసారిగా 2017 మెగాటోర్నీ ఫైనల్లో 180 పరుగుల భారీ తేడాతో పాక్ ఘన విజయం సాధించింది. అయితే ఆదివారం మ్యాచ్ లో గెలిచి, లెక్క సరి చేయడంతోపాటు ఏకంగా టోర్నీ నుంచే పాక్ ను బయటకు గెంటేయాలని భారత్ పట్టుదలగా ఉంది. అన్ని రంగాల్లోనూ అనుభవం, ఫామ్ రిత్యా భారత్ పటిష్టంగా ఉంది. 25వేల మందికిపైగా హాజరయ్యే దుబాయ్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది. అంతేకాకుండా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వివిధ రకాల ఉపకరణాలలో మ్యాచ్ ను వీక్షిస్తారు. అధికారికంగా ఇండియాలో జియో హాట్ స్టార్, స్పోర్ట్స్ 18 2లో ఈ మ్యాచ్ ప్రత్యక్ష ప్రసారం కానుంది.

## కెప్టెన్ రోహిత్ శర్మపై భారీ అంచనాలు

### క్రీజులో కుదురుకుంటే ఈజీగా సెంచరీ

రోహిత్?పై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్? కామెంట్స్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్?కు దుబాయ్ వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్? నేపథ్యంలో కెప్టెన్? రోహిత్ శర్మపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల ఇంగ్లాండ్?తో సిరీస్?లో ఫామ్?లోకి వచ్చిన హిట్?మ్యాన్ బంగ్లాదేశ్?తో మ్యాచ్?లో దూకుడుగా ఆడి ఆకట్టుకున్నాడు. దీంతో రోహిత్?పై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్? ఇంట్రెస్టింగ్ స్టేట్?మెంట్ ఇచ్చాడు. రోహిత్ తన ఫామ్?ను కొనసాగించాలని, అతడు క్రీజులో కుదురుకుంటే ఈజీగా సెంచరీ బాదేయగలడని అన్నాడు.'రోహిత్ శర్మ తన ఫామ్‌ను కొనసాగిస్తే కేవలం 60 బంతుల్లోనే సెంచరీ బాదేస్తాడు. అతడి ఆటతీరు అలా ఉంటుంది. ఒక్కసారి క్రీజులో కుదురుకున్నాడంటే అంతే ఇక. కేవలం ఫోర్లు, సిక్స్‌లతోనే పరుగుల వరద పారిస్తాడు. షార్ట్ పిచ్ బంతులను ఆడటంలో అతడు అత్యుత్తమం. అలాగే 145-150 కి.మీ. వేగంతో వచ్చే బంతిని కూడా ఈజీగా ఆడేస్తాడు. చాలా తేలికగా హుక్ చేసి బౌండరీగా మారుస్తాడు. ఒంటిచేత్తో మ్యాచ్‌ను గెలిపించే ప్లేయర్. రోహిత్?తోపాటు విరాట్ కోహ్లీకి ఫామ్‌తో సంబంధమే లేదు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో మరీ ముఖ్యంగా వన్డేల్లో వారిద్దరూ మ్యాచ్ విన్నర్లు. రోహిత్ ఇబ్బంది పడుతూనే పరుగులు చేస్తున్నాడు. అదే కాస్త కుదురుకుంటే ప్రత్యర్థికి మరింత ప్రమాదమే' అని యువీ పేర్కొన్నాడు. 'ప్రస్తుత టీమ్‌ఇండియాలో ప్రతి ఆటగాడు అద్భుతమైన ప్లేయర్ అని అనడంలో అనుమానమే లేదు. ముఖ్యంగా విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జట్టు విజయాల్లో గత రెండు దశాబ్దాలుగా ప్రభావం చూపిస్తున్నారు. ఒకవేళ వాళ్లిద్దరు త్వరగా ఔటయ్యారంటే టీమ్‌ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఆందోళన పరిస్థితి ఉంటుంది. అలా అని మిగతా ఆటగాళ్లు సరిగ్గా ఆడరని కాదు"పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ పెవిలియన్ చేరినా, మా జట్టులోనూ ఇలాంటి పరిస్థితే ఉంటుంది.

# ఆర్సీబీ వరుస విజయాలకు చెక్

## ముంబై ఇండియన్స్ ఉత్కంఠ భరిత విజయం

డబ్ల్యూపీఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) వరుస విజయాలకు బ్రేక్ పడింది. ఒక్కరోజు విరామం తర్వాత శుక్రవారం ప్రారంభమైన లీగ్ మ్యాచ్ లో ఆర్సీబీపై 4 వికెట్లతో ముంబై ఇండియన్స్ ఉత్కంఠ భరిత విజయం సాధించింది. బెంగళూరులో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 167 పరుగులు చేసింది. ఎలీసా పెర్రీ విధ్వంసకర ఫిఫ్టీ (43 బంతుల్లో 81, 11 ఫోర్లు, 2 సిక్సర్లు)తో సత్తా చాటింది. అమన్ జ్యోత్ కౌర్ ఆల్ రౌండ్ షో (34 నాటౌట్, 3-22)తో సత్తా చాటడంతో టార్గెట్ ను 19.5 ఓవర్లలో ఆరు వికెట్లకు 170 పరుగులు చేసి పూర్తి చేసింది. బౌలర్లలో జార్తియా వారెహమ్ మూడు వికెట్లతో సత్తా చాటింది. ఆల్ రౌండర్ గా రెండు విభాగాల్లో రాణించిన అమన్ జ్యోత్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. శనివారం మ్యాచ్ లో ఢిల్లీ క్యాపిటల్స్ తో యూపీ వారియర్జ్ తలపడతారు. బ్యాటింగ్ ఫస్ట్ చేసిన ఆర్సీబీకి మంచి ఆరంభం దక్కలేదు. 48 పరుగులకే ఓపెనర్లు స్మృతి మంధాన , డాని వ్యాట్ వికెట్లను కోల్పోయింది. ఈ దశలో పించ్ హిట్టర్ గా బరిలోకి దిగిన పెర్రీ.. ఆద్యంతం బౌండరీలతో ఆకట్టుకుంది. 11 ఫోర్లు, 2 సిక్సర్లతో ప్రత్యర్థి బౌలర్లను ఓ ఆటాడుకుంది. దీంతో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి



చేసుకుంది. పెర్రీతో పాటు రిచా ఘోష్ (28) ఫర్వాలేదనిపించగా, మిగతా బ్యాటర్లు అంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. తాను ఉన్నంత వరకు స్కోరు బోర్డును పరుగులెత్తించిన పెర్రీ.. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ ఐదో బంతికి ఔటయ్యింది. బౌలర్లలో షబ్నిం ఇస్మయిల్, నాట్ స్కివర్ బ్రంట్, హేలీ మాథ్యూస్, సంస్కృతి గుప్తా తలో వికెట్ సాధించారు. కీలకమైన మ్యాచ్ లో ముంబై కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ (38 బంతుల్లో 50, 8 ఫోర్లు, 1 సిక్సర్) రాణించింది. ఓపెనర్లు యస్తిక భాటిక, హేలీ మథ్యూస్ విఫలమైనా బ్రంట్ (21 బంతుల్లో 42, 9 ఫోర్లు) తో కలిసి జట్టును నడిపించింది. ఆరంభంలో యాంకర్ రోల్ పోషించిన హర్మన్.. స్ట్రైక్ ఎక్కువగా బ్రంట్ కి ఇచ్చింది. దీంతో బ్రంట్ వేగంగా ఆడి బౌలర్లపై ఒత్తిడి పెంచింది. తను ఔటయ్యాక గేర్ మార్చి 36 బంతుల్లో ఫిఫ్టీ పూర్తి చేసుకుంది. అయితే టార్గెట్ కు సమీపంచిన దశలో కీపర్ క్యాచ్ ఇచ్చి అనూహ్యంగా హర్మన్ ఔటయ్యింది. ఈ దశలో అమన్ జ్యోత్ చివరికంటా నిలిచి జట్టును విజయ తీరాలకు చేర్చింది. స్లో ఓవర్ రేట్ కారణంగా చివరి ఓవర్లో ఒక ఫీల్డర్ సర్కిల్ లోపలే ఉండటం కూడా ముంబైకి కలిసొచ్చింది. బౌలర్లలో కిమ్ గార్త్ కు రెండు, ఏక్తా బిస్త్ కు ఒక వికెట్ లభించింది.

# విశ్వేజి

# అమ్మాయిలను కాపాడుకుందాం...



గ్రామీణ మహిళలను నిత్యం కలుస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తూ పరిష్కారాలను సూచిస్తూ మహిళా రైతుల అభివృద్ధికి చేయూతనిస్తున్నారు డాక్టర్ రుక్మిణీ రావు. ఏళ్ల తరబడి సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు ఆమె. డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ డైరెక్టర్‌గానూ, వందకు పైగా మహిళా రైతు సంఘాలతో కూడిన జాతీయవేదిక మకాం సహ వ్యవస్థాపకులుగానూ ఉన్నారు. నారీ శక్తి పురస్కార గ్రహీత, హైదరాబాద్ వాసి, సామాజిక కార్యకర్త రుక్మిణీరావుతో మాట్లాడినప్పుడు స్త్రీ సంక్షేమానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె ఇలా మనముందుంచారు. "ఒక మార్గాన్ని ఎంచుకున్నప్పుడు ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా, ఆపకూడదు, ఆగకూడదు. ఈ రోజుల్లో మన అమ్మాయిలను కాపాడుకోవాల్సిన అవసరం చాలా ఉంది. మేం తెలంగాణలోని నల్లగొండ జిల్లాలో 50 గ్రామాల్లోని 8 నుంచి 17 ఏళ్ల వయసు లోపు అమ్మాయిల సంక్షేమానికి గ్రామ్య రిసోర్స్ సెంటర్‌లో భాగంగా వర్క్ చేస్తున్నాం. మహిళల సంక్షేమానికి కృషి చేద్దామని చేసిన ప్రయత్నంలో ఎన్నో సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల 15 -16 ఏళ్ల లోపు అమ్మాయిలు తెలిసిన, తెలియని అబ్బాయిల మాటలు నమ్మి ఇల్లు వదిలి వెళ్లిన ఘటనలను ఎక్కువ చూస్తున్నాం. దీంతో స్కూల్ నుంచి డ్రాపౌట్ అయిన వాళ్లకు, ఇల్లు వదిలి బయటకు వెళ్లిన వాళ్లను తిరిగి వచ్చేలా, కౌన్సెలింగ్స్ చేస్తున్నాం. ఇద్దరు చిన్నపిల్లలను వారి తల్లిదండ్రులు అమ్మడం గురించి తెలిసి మా స్నేహితురాలు జమునతో కలిసి నేనూ అక్కడకు వెళ్లాను. ఆ అమ్మకం కార్యక్రమాన్ని అడ్డుకుని, వారికి సహాయం చేయాలనుకున్నప్పుడు 'గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్స్"ని ప్రారంభించాం. ఈ సంస్థకు 30 ఏళ్లు పూర్తయ్యాయి. ఆరు మండలాల్లో దాదాపు 800 మంది మహిళలు తమ జీవనోపాధిని మెరుగుపరచుకోవడానికి, ఆడపిల్లల పట్ల వారి వైఖరిని పునరాలోచించడానికి వర్క్ చేస్తున్నాం. ఏళ్లుగా ఆడ శిశుహత్యలతో పాటు అంతర్జాతీయ దత్తత ద్వారా కూడా ఆడపిల్లల అక్రమ రవాణాకు విస్తృతమైన నెట్‌వర్క్ ఉందని కనుక్కొన్నాం. ప్రచార పద్ధతిలో పని చేస్తూ, అనేక అక్రమ దత్తత కేంద్రాలను మూసివేయించాం. వివక్ష లేని చోట పెంపకం.. నా చిన్నతనంలో మా అమ్మమ్మ, అమ్మ, అత్తల మధ్య పెరిగాను. ఆ విధంగా ఇంటిని నడిపే సమర్థ మహిళల గురించి నాకు తెలుసు. మా ఇంట్లో అబ్బాయిలు, అమ్మాయిలు అనే వివక్ష ఉండేది కాదు. నేను బాగా చదువుకోవాలన్నది అమ్మ ఆలోచన. ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్స్ కాలేజీ నుండి సైకాలజీలో మాస్టర్స్ పూర్తి చేశాను. చదువు చెప్పాలనే ఆలోచనతో హైదరాబాద్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్స్ లో టీచింగ్ చేశాను. ఆ తర్వాత ఢిల్లీలో సైకాలజీలో పీహెచ్‌డీ చేశాను. 1970 1980ల మధ్య వరకు ఢిల్లీలోని నేషనల్ లేబర్ ఇన్స్ స్టిట్యూట్, పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ సెంటర్ ఫర్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్స్ లో కెరియర్ స్టార్ట్ చేశాను. అప్పుడే జీవితం ఒక మలుపు తీసుకుందనిపిస్తుంది. వరకట్న మరణాలు తీవ్ర సమస్యగా ఉన్న రోజులవి. ఇది సమాజానికే అనారోగ్యం అనిపించేది. మా స్నేహితులతో కలిసి ఎడతెగని చర్చలు జరిపేవాళ్లం. వరకట్న వ్యతిరేక ప్రదర్శనలలో విస్తృతంగా పాల్గొన్నాం. అప్పుడు 1981లో మహిళల కోసం 'సహేలీ రిసోర్స్' సెంటర్‌ను ఏర్పాటు చేశాం. అక్కణ్నుంచి ఈ మార్గంలో ఏళ్లుగా ప్రయాణిస్తున్నాను. నాతో పాటు ఎన్నో అడుగులు తోడయ్యాయి. సేవా కార్యక్రమాలు చేసేవారితో నేనూ కలుస్తున్నాను. సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా... పదేళ్లక్రితం ఒక విషయం మమ్మల్ని కదిలించింది. కౌమార దశలో గ్రామాల్లో ఉన్న అమ్మాయిలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఇచ్చారు. దానివల్ల వచ్చిన సైడ్ ఎఫెక్ట్స్ మీద ఎవరూ దృష్టి పెట్టలేదు. అక్కడ ఆ అమ్మాయిలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నారో మేం స్వయంగా చూశాం. దీంతో ఇది సరైన పద్ధతి కాదని మా ఇద్దరు ఫ్రెండ్స్‌తో కలిసి సుప్రీం కోర్టులో కేసు వేశాం. విదేశాలలో ఒక వ్యాక్సిన్ గురించి నిర్ణయం తీసుకుంటే వాళ్లు సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు. అలాంటిది మన దగ్గర లేదు. ఇప్పుడు వ్యాక్సిన్ ఖరీదు తగ్గిందన్నారు. వ్యాక్సిన్ వేయాలంటున్నారు. డాక్టర్లు చెప్పిన ఆలోచన కూడా బాగుంది. అయితే, ఆ తర్వాత వచ్చే సమస్యలపైన కూడా దృష్టి పెట్టమని, మెడికల్ సిస్టమ్‌ను కరెక్ట్ చేయమని ప్రభుత్వాలను కోరుతున్నాం. అప్పుడే, ఈ డ్రైవ్‌ను ముందుకు తీసుకెళితే బాగుంటుంది" అని తన అభిప్రాయలను వెలిబుచ్చారు రుక్మిణీరావు. గ్రామీణ మహిళలతో కలిసి...1989లో ఢిల్లీ నుంచి తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశాను. పుట్టిపెరిగిన ప్రాంతం, పరిచయమున్న సాంస్కృతిక నేపథ్యంలో సమర్థంగా పని చేయగలనని భావించాను. న్యాయం కోసం కోర్టులకు వచ్చే మధ్యతరగతి మహిళలకు సహాయం చేయడం ప్రారంభించాం. వారి స్థితి చూశాక ఇంకా ఎంతో చేయాల్సింది ఉందనిపించింది. అక్కణ్నుంచి గ్రామీణ మహిళల సంక్షేమానికి శ్రద్ధ వహించాల్సిన అవసరం గుర్తించి అటువైపుగా అడుగులు వేశాం. 30 ఏళ్లుగా మహిళా రైతుల హక్కులను ప్రోత్సహించడానికి డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీతో కలిసి పనిచేస్తున్నాను. సంస్థలో మహిళా నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం, వర్క్‌షాప్‌ల నిర్వహణ ముఖ్యంగా తీసుకున్నాను. సొసైటీలో డైరెక్టర్, బోర్డ్ మెంబర్‌గా ఉన్నాను. ఇవి కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న మహిళా రైతులతో 'మకాం' అనే వేదిక ద్వారా విస్తృత కార్యక్రమాలు చేస్తున్నాం. రైతు అనగానే ట్రాక్టర్‌పైన మగవాళ్లు ఉండటమే కనిపిస్తుంది. కానీ, ఇప్పుడు ఆడవాళ్లు కూడా ట్రాక్టర్లు నడపడం, వ్యవసాయం, ఆహార ఉత్పత్తుల తయారీలో అగ్రభాగాన ఉండేలా కృషి చేస్తున్నాం. ఒంటరి మహిళల కోసం సమాఖ్యను ఏర్పాటు చేశాం. ఇందులో సంఘాలున్నాయి. తెలంగాణలోని 10 జిల్లాల నుంచి కో ఆర్డినేషన్ చేస్తున్నాం. లెప్రసీ వ్యాధి అనేది దాదాపుగా కనుమరుగైందని అంతా అనుకుంటున్నారు. కానీ, లెప్రసీతో బాధపడుతున్న వారిని మేం గుర్తించాం. ఈ వ్యాధి ముదరకుండా ముందస్తు నివారణకు సాయం అందిస్తున్నాం.




## అన్నుక.. ద యోగా గురు!

దీపికా పదుకొణె, అనన్యా పాండే, కరీనా కపూర్, ఆలియా భట్ వీరందరి మధ్యా ఓ సారూప్యత ఉంది. అదే అన్నుక పర్వాని. యోగా టీచర్! అన్నుకకు చిన్నప్పుడు ఆస్తమా ఉండేది. ఈత నేర్చుకుంటే ఊపిరితిత్తులు బలంగా మారతాయని ఆమెకు ఇంట్లోవాళ్లు ఈత నేర్పించారు. ఈతలో చాంపియన్‌గా అవతరించిన అన్నుక దృష్టి తర్వాత కాలంలో విమానయానం మీదకు మళ్లింది. ఆకాశంలో పక్షిలా దూసుకుపోవాలనుకుంది. అనుకున్నది సాధించింది కూడా. సుశిక్షిత పైలట్‌గా చరిత్ర సృష్టించింది. ఇలాంటప్పుడే ఓ అనుకోని సవాలు ఎదురైంది. ఓ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అన్నుక, ఏకంగా ఎనిమిది నెలల పాటు మంచం మీదే ఉండాల్సి వచ్చింది. ఇక మీదట తను పైలట్‌గా కొనసాగలేనని అర్థమైంది. ఒకవైపు అనారోగ్యం, మరోవైపు చెదరిన కలలు. ఇలాంటి క్లిష్ట సమయంలో అన్నుకకు వాళ్ల అమ్మ యోగాను పరిచయం చేసింది. అందులోనూ లోతైన శిక్షణ తీసుకుందామె. యోగా ఓ గొప్ప వరం అంటారు అన్నుక. దాంతో అద్భుతాలు సాధించవచ్చని స్వీయ అనుభవంతో తెలుసుకున్నారు. ఆ నేర్పు ఇతరులకు అందించే ప్రయత్నంలో బాలీవుడ్ సెలబ్రిటీలు ఎందరో తన దగ్గర శిష్యులుగా మారారు.

## ప్రతి పదార్థానికీ ఎక్స్‌పైరీ డేట్..

### ఫ్రిజ్ ఉందికదా అని ఉన్నవన్నీ దాచేయొద్దు!

ఇంట్లో రిఫ్రిజిరేటర్ ఉంటే చాలు మిగిలిపోయిన ప్రతీ ఆహార పదార్థాన్నీ అందులో యుగాంతం వరకూ ఉంచేయవచ్చనే అపోహ కొందరిది. నిజానికి ఎంతలా గడ్డ కట్టించే ఫ్రీజర్లో ఉంచినా.. ప్రతి పదార్థానికీ ఎక్స్‌పైరీ డేట్ ఉంటుంది! ఇవిగో ఉదాహరణలు చేపలు: పెద్దగా కొవ్వు లేని చేపలు రెండునెలల వరకు నిలవ ఉంచొచ్చు. సాల్మన్, సారడైన్ లాంటి ఫ్యాట్ ఉండే చేపలను నెలకు మించి నిల్వ ఉంచకూడదు.మాంసం: రెడ్ మీట్‌ను ఫ్రీజర్‌లో రెండు నెలలకు మించి ఉంచితే పాడైపోతుంది. ఇక పౌల్ట్రీ మాంసం మూడు నెలల వరకు నిల్వ ఉంటుంది.వండిన ఆహారం: మిగిలిపోయిన ఆహార పదార్థాలను ఫ్రీజర్లో ఉంచితే%ెూ% కొన్ని వారాల పాటు నిల్వ ఉంటాయి. కానీ తినే ముందు వాటిని వేడి చేయకూడదన్నది నిపుణుల మాట. ఐస్‌క్రీం: మూత తెరిచిన తర్వాత రెండు నెలలలోపు ఫ్రీజర్ నుంచి ఐస్‌క్రీంను ఖాళీ చేయాల్సిందే! ఇవి కాకుండా పిజ్జా, బ్రెడ్, చీజ్%ెూ% ఇవన్నీ కూడా కొన్ని వారాలకు మించి ఫ్రీజర్లో ఉంచకూడదు.



## ఈ ఫుడ్స్‌కి దూరంగా ఉంటే మేలు!

సమ్మర్‌లో ఏదీ పడేతే అది తినకూడదు. సూర్యుడి భగ భగలకి దాహం దాహం అన్నట్లు ఉంటుంది. ఎక్కువ ఆహారం తినలేం. చల్లటి పానీయాలే తీసుకోవాలని పిస్తుంది. అలా అని కూల్‌డ్రింక్స్ వంటివి తాగితే ఇక అంతే సంగతులు. చేజేతులారా ఆరోగ్యాన్ని నాశనం చేసుకున్నవారవ్వుతారు. ఇలాంటి హాట్ సమ్మర్‌లో ఎలాంటి పదార్థాలు తింటే మంచిది, వేటికి దూరంగా ఉంటే బెటర్ తెలుసుకుందామా!. వేసవి అనగానే వాతావరణం ఉక్కపోతలతో చిరాకు తెప్పిస్తుంటుంది. దీంతో చాలా మంది చల్లదనం కోసం తహతహలాడు తుంటారు. ఈ సమయంలో ఎక్కువగా దాహం వేస్తుంది. అయితే కొందరు కారం, మసాలా ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల విపరీతమైన దాహం వేస్తుంది. దీంతో ఎక్కువగా నీరు తీసుకోవడం వల్ల డైజేషన్ సమస్యలు వస్తాయి. కుడుపు ఉబ్బరంగా ఉండి అలసట ఏర్పడుతుంది. అందువల్ల ఈ కాలంలో ఎక్కువగా స్పైస్ ఫుడ్ను అవైడ్ చేయాలి. సాధ్యమైనంత వరకు అవితీసుకోకుండా ఉండటమే మంచిది.వేసవి కాలంలో శరీరం ఎక్కువగా డీ హైడ్రేషన్ కు గురవుతుంది.అంటే టీ, కాఫీలు తగ్గించాలి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం తగ్గి మరింత సమస్యలు వచ్చే అవకాశం ఉంది. శరీరం తేమ కోల్పోయిన నిర్జీవంగా తయారై అనారోగ్యం ఏర్పడవచ్చు. ఇవి జీర్ణక్రియను మందగించడమే కాకుండా ఒక్కోసారి కడుపులో సమస్యలు వచ్చి విరేచనాలు రావొచ్చు. అలాగే వేపుళ్లు, పచ్చళ్లను సైతం ఈ కాలంలో అవైడ్ చేయాలి. వీటికి బదులు పెరుగన్నం, తక్కువ కేలరీలు కలిగిన ఆహారం తీసుకోవాలి. లేకపోతే అనేక అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉంది. వేసవిలో ఫ్రైడ్‌ఫుడ్స్, జంక్ ఫుడ్‌కి వీలైనంత దూరంగా ఉండాలి. అసలే ఎండాకాలంలో చర్మం జిడ్డుగా మారుతుందంటే.. ఇక వీటిని తింటే ఆ సమస్య మరింత తీవ్రమవుతుంది. చాలామంది ఎండలోంచి ఇంటికి రాగానే.. లేదంటే బయటికి వెళ్లినప్పుడు ఎండ వేడికి తట్టుకోలేక చల్లదనం కోసం ఐస్‌క్రీమ్స్, కూల్‌డ్రింక్స్.. వంటివి తీసుకుంటుంటారు. అయితే ఇవి వేసవి వేడి నుంచి తాత్కాలికంగా ఉపశమనం కలిగించినప్పటికీ శరీరంలో అత్యధికంగా వేడి ఉత్పత్తయ్యేలా చేస్తాయి.

# మార్కెట్

## హైదరాబాద్‌లో ష్నైడర్ మరో ప్లాంట్

న్యూఢిల్లీ : ఎనర్జీ మేనెజ్‌మెంట్ అండ్ ఆటోమేషన్ దిగ్గజం ష్నైడర్ ఎలక్ట్రిక్.. భారత్‌లో తన వ్యాపారాన్ని మరింత విస్తరించబోతున్నట్లు ప్రకటించింది. ఢిల్లీలో ప్రారంభమైన ఎలక్రామా 2025 సదస్సులో ష్నైడర్ ఎలక్ట్రిక్ సీఈవో ఒలివర్ బ్లూమ్ మాట్లాడుతూ..భారత్‌లో పెట్టుబడుల పరంపర కొనసాగుతున్నదని, భవిష్యత్తులో మరో మూడు ప్లాంట్లను నెలకొల్పబోతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం సంస్థకు దేశీయంగా 31 యూనిట్లు ఉండగా, కొత్తగా హైదరాబాద్‌తోపాటు కోల్‌కతా, అహ్మద్‌నగర్‌లలో కొతత ప్లాంట్లను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. వీటికి ఎంతమేర పెట్టుబడులు పెడుతున్న విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. ప్రస్తుతం భారత్..డిజిటలైజేషన్, సైస్టెనబిలిటీ, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. వచ్చే 25 ఏండ్లలో వాతావరణ కాలుష్యాన్ని 75 శాతం తగ్గించడానికి టెక్నాలజీ పరంగా కీలక చర్యలు తీసుకుంటున్నట్లు, ముఖ్యంగా డిజిటల్ గ్రిడ్లను ఏర్పాటు చేయడం, ఐవోటీ ఆధారిత విద్యుత్ సరఫరాను చేయడం ద్వారా ఇది సాధ్యమవుతున్నదన్నారు. వచ్చే ఏడాది చివరినాటికి కొత్తగా 12 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి రూ.3,200 కోట్ల మేర పెట్టుబడి పెట్టబోతున్నట్లు గతంలోనే ప్రకటించింది.




# ఈ మార్కెట్లకు ఏమైంది..



### కొనసాగుతున్న విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణ

రూ.లక్షల కోట్లలో కరిగిపోతున్న మదుపరుల సంపద వరుస నష్టాల్లో సూచీలు.. అదానీ, అంబానీలకు భారీ షాక్‌లు ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూ.2.5 లక్షల కోట్ల విలువను కోల్పోయిన బడా కార్పొరేట్ సంస్థలు ముంబై, ఫిబ్రవరి 22: భారతీయ స్టాక్ మార్కెట్లు.. మదుపరులకు షాక్ మార్కెట్లుగా తయారవుతున్నాయి. ప్రధాన సూచీలు వరుస నష్టాల్లో కదలాడుతుండటంతో లక్షల కోట్ల రూపాయల సంపద ఆవిరైపోతున్నది మరి. అటు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లోని సెన్సెక్స్, ఇటు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లోని నిఫ్టీ.. రెండింట్లోనూ నమోదైన కంపెనీల విలువ గతకొద్ది రోజులుగా దారుణంగా పడిపోతున్న పరిస్థితులు నెలకొన్నాయి. ఇదీ సంగతి.. దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలకు ముఖ్య కారణాల్లోకి వెళ్తే.. పలు దేశ, విదేశీ పరిణామాలు ప్రధానంగా కనిపిస్తున్నాయి. డాలర్‌తో పోల్చితే అంతకంతకూ పడిపోతున్న రూపాయి మారకం విలువ, పెరుగుతున్న బాండ్ ఈల్డ్స్, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతోపాటు ఇజ్రాయెల్-హమాస్ పరస్పర దాడులు, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న సుంకాలతో ఏర్పడ్డ వాణిజ్య యుద్ధం భయాలు, నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్, ఆశించిన స్థాయిలో లేని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్ల తగ్గింపులు, పడిపోతున్న భారత జీడీపీ, విజృంభిస్తున్న ద్రవ్యోల్బణం, పడకేసిన పారిశ్రామికోత్పత్తి వంటివి దేశీయ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులను పెద్ద ఎత్తున ప్రభావితం చేశాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటిదాకా సెన్సెక్స్ 2,827.95 పాయింట్లు, నిఫ్టీ 848.90 పాయింట్లు కోల్పోయాయి.

అదానీ టాప్ లూజర్

ఈ ఏడాదిలో ఇప్పటిదాకా గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ సంస్థల స్టాక్స్ విలువ భారీగా పడిపోయింది. 11.9 బిలియన్ డాలర్లు (రూ.లక్ష కోట్లపైనే) హరించుకుపోయింది. ఆ తర్వాత ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విలువ 2.94 బిలియన్ డాలర్లు (రూ.25వేల కోట్లపైనే) క్షీణించింది. దిలీప్ సంఘ్వీ, శివ్‌నాడార్, రవీ జైపూరియా వంటి బడా కార్పొరేట్ కంపెనీల విలువ సైతం బాగానే పతనమైంది. అందరిదీ కలిపితే రూ.2.5 లక్షల కోట్లదాకా నష్టం ఉంటున్నది. మరోవైపు ఈ దెబ్బకు బ్లూంబర్గ్ బిలియనీర్ ఇండెక్స్‌లో ముకేశ్ అంబానీ స్థానం 17 (87.7 బిలియన్ డాలర్లు)కు, గౌతమ్ అదానీ ర్యాంక్ 23 (66.8 బిలియన్ డాలర్లు)కు దిగజారాయి. అయితే ఇప్పటికీ ఆసియా దేశాల్లోని సంపన్నుల్లో అగ్రస్థానంలో ముకేశ్, ఆ తర్వాత అదానీయే ఉన్నారు. ఎఫ్ఐఐలు దూరం.. విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను వీలైనంత ఎక్కువగా వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. జనవరిలో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.78,000 కోట్ల పెట్టుబడులను ఉపసంహరించుకోవడం గమనార్హం. ఈ నెల్లోనూ రూ.40,436.17 కోట్లు తరలిపోయాయి. దీంతో ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా రూ.1,18,436.17 కోట్లు వెనక్కి పోయినట్టైంది. ఇక దేశీయంగా పెట్టుబడులు పెడుతున్న ఎఫ్ఐఐల్లో సుమారు 35 శాతం అమెరికాకు చెందినవారే. అగ్రరాజ్యాధినేత ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వీరి పెట్టుబడుల ఉపసంహరణలు ఇటీవలికాలంలో పెరిగాయని చెప్పవచ్చు. నిజానికి గడిచిన పదేండ్లలో భారతీయ స్టాక్ మార్కెట్లలో ఎఫ్ఐఐ పెట్టుబడుల వాటా 4 శాతానికిపైగా క్షీణించింది. 2015 జనవరిలో 20.2 శాతంగా ఉంటే.. ఈ ఏడాది జనవరిలో 16 శాతంగా ఉన్నది. ఇది 12 ఏండ్ల కనిష్ఠ స్థాయి కావడం గమనార్హం. గత ఏడాది అక్టోబర్ నుంచి ఎఫ్ఐఐలు తీవ్ర అమ్మకాల ఒత్తిడిలోనే ఉంటున్నారు. అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి దాదాపు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడుల్ని వెనక్కి తీసుకున్నారు.

# కొత్త రాజకీయ శకంవైపు జర్మనీ



కొత్త రాజకీయ శకానికి నాంది పలకడానికి దాదాపు 60 మిలియన్ జర్మన్లు ఆదివారం (ఫిబ్రవరి 23) ఎన్నికల్లో ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. 27 దేశాలతో కూడిన యూరప్ యూనియన్‌లో అత్యంత బలోపేతమైన దేశం జర్మనీయే నాటోకు నాయకత్వం వహిస్తోంది. రష్యాతో యుద్ధం సాగిస్తోన్న ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేసే ప్రధాన దేశాల్లో జర్మనీ రెండోది. మొత్తం 84 మిలియన్ జనాభా కలిగిన జర్మనీలో 59.2 మిలియన్ మంది ఓటర్లు ఉన్నారు. ఇంత ప్రాధాన్యం కలిగిన జర్మనీలో కొత్త రాజకీయ పరిణామాలు ఏర్పడనున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మిత్రదేశాలు జర్మనీ అంతర్జాతీయ పాత్రలో ఓటు విలువ ఏమిటో నిశితంగా పరిశీలిస్తున్నాయి. ఆర్థిక సంక్షోభంతోపాటు అక్రమ వలసలతో సతమతమవుతున్న జర్మనీలో ఈసారి ఎన్నికలు ఆయా పార్టీలకు అగ్నిపరీక్ష కానున్నాయి. 2010 దశకంలో జర్మనీలోకి వలసలు పోటెత్తడం రానురాను తీవ్ర సమస్యగా పరిణమించింది. దీంతో అక్రమ వలసలను అరికట్టడంతోపాటు శరణార్థుల గుర్తింపు నిబంధనలు కఠినతరం చేయాలన్న డిమాండ్లు తెరముందుకు వస్తున్నాయి. గత ఏడాది నవంబరు 6న జర్మనీ సంకీర్ణ ప్రభుత్వం కూలిపోయినప్పటి నుండి మైనారిటీ ప్రభుత్వానికి జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ నాయకత్వం వహిస్తున్నారు. డిసెంబర్‌లో జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ పార్లమెంట్ విశ్వాసం కోల్పోయిన సంగతి తెలిసిందే. 733 మంది సభ్యులున్న సభలో ఆనాడు ఓటింగ్ జరగ్గా, ఆయనకు అనుకూలంగా కేవలం 207 ఓట్లే వచ్చాయి. వ్యతిరేకంగా 394 మంది ఓటేశారు. 116 మంది గైర్హాజరయ్యారు. మెజారిటీకి 367 కావలసి ఉంది. నిర్ణీత సమయం కంటే ఏడు నెలల ముందుగా అంటే ఫిబ్రవరిలో ఎన్నికలు జరపడానికి ప్రధాన పార్టీలన్నీ అంగీకరించాయి. ఈ నేపథ్యంలో ఆదివారం (ఫిబ్రవరి 23) జర్మనీలో ఎన్నికలు జరపడానికి అంతా సిద్ధమైంది. ప్రధాన పార్టీలకు ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తయారయ్యాయి. ఈసారి క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్ (సిడియు) అధినేత ఫ్రిడిష్ మెర్జ్, సోషల్ డెమొక్రాటిక్ పార్టీ నేత, మాజీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్, ఎఎఫ్‌డి పార్టీ నాయకురాలు ఎలీస్ వీడెల్, ది గ్రీన్స్/ అలయన్స్ 90 పార్టీ సారథి రాబర్ట్ హబెక్, ది సారా వాగెన్ కనెక్ట్ రీజన్ అండ్ జస్టిస్ పార్టీ (బిఎస్‌డబ్లు) సహ వ్యవస్థాపకురాలు సారా వాగెన్ కూడా పోటీలో ఉన్నారు. వీరిలో ఎఎఫ్‌డి నాయకురాలు ఎలీస్ వీడెల్, బిఎస్‌డబ్లు సహ వ్యవస్థాపకురాలు సారా మహిళా అభ్యర్థులు, వీరిలో ఎఎఫ్‌డి నాయకురాలు ఎలీస్ వీడెల్‌కు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మద్దతు ఉంది. అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఇటీవల మ్యూనిక్‌కు వచ్చినప్పుడు ఈమెతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. యువతలో ఈమెకు పెద్ద క్రేజ్ ఉంది. వలసలు, ఇమ్మిగ్రేషన్‌కు విరుగుడుగా రిమిగ్రేషన్ (తిరిగి పంపేయడం) చట్టాన్ని తీసుకొస్తానని, జర్మనీపై రష్యా ఆంక్షలు ఎత్తివేసేలా కృషి చేస్తానని, ధ్వంసమైన నార్డ్ స్ట్రీమ్ పైప్‌లైన్‌ను పునరుద్ధరిస్తానని ఎన్నికల హామీలు గుప్పించారు. పర్యావరణ ఉద్యమ నేతగా ప్రఖ్యాతి వహించిన 55 ఏళ్ల రాబర్ట్ హబెక్, గతం లో షోల్జ్ ప్రభుత్వంలో వైస్ ఛాన్సలర్‌గా, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. పునరుత్పాదక ఇంధన విధానాలకు పట్టం కడతానని, అధికారంలోకి వస్తే ఉక్రెయిన్‌కు సాయం కొనసాగిస్తానని, అణువిద్యుత్ శక్తి ఉత్పత్తిని తగ్గిస్తానని, పవన విద్యుత్‌ను పక్కన బెడతానని ఎన్నికల ప్రచారం సాగించారు. రష్యాకు మద్దతు పలుకుతూ తూర్పు జర్మనీలో బలమైన ఓటు బ్యాంకు సాధించిన ది సారా వాగెన్ కనెక్ట్ రీజన్ అండ్ జస్టిస్ పార్టీ అభ్యర్థి సారా వాగెన్ కనెక్ట్ తమ పార్టీ ఎఎఫ్‌డికి అసలైన ప్రత్యామ్నాయ పార్టీ అని చెబుతున్నారు. అయితే ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు అనుకూలంగా తమ వైఖరి కనిపిస్తుండటంతో ఈ పార్టీ గెలుపు అవకాశాలు సందేహంగా తయారయ్యాయి. క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్ (సిడియు) అధినేత ఫ్రిడిష్ మెర్జ్ వైపు ఎక్కువ మంది మొగ్గు చూపే వీలుంది. 69 ఏళ్ల మెర్జ్ 2002లో ఏంజెలా మెర్కల్ ప్రభుత్వంలో పనిచేశారు, తరువాత రాజకీయాలను వదిలేసి అనేక పెట్టుబడుల బ్యాంకుల బోర్డుల్లో పనిచేశారు. తరువాత మళ్లీ సిడియు పార్టీలో చేరి పార్టీ నాయకత్వ పోరులో 2018లో మెర్కెల్, 2021లో ఆర్మిన్ లాసెట్ చేతిలో ఓటమి పొందారు. దేశ సరిహద్దులను పటిష్టం చేస్తానని, వలసలను కట్టడి చేసేలా శరణార్థి నిబంధనలను కఠినతరం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని, సంక్షేమ పథకాల కోసం 50 బిలియన్ యూరోలను ఖర్చు చేయిస్తానని ఎన్నికల హామీలు గుప్పించారు. సోషల్ డెమొక్రాటిక్ పార్టీ నేత అయిన ఓలాఫ్ షోల్జ్ ఇప్పటికి మూడేళ్లకు పైగా దేశ ఛాన్సలర్‌గా సేవలందించారు. అయితే కూటమి సర్కార్‌ను నిలబెట్టుకోలేకపోయారు. రెండు నెలల క్రితం బలపరీక్షలో ఓడిపోయారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రత్యక్షంగా జర్మనీ ఆర్థిక వ్యవస్థపై విపరీత ప్రభావం చూపించడంతో షోల్జ్ ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతింది. అది చివరకు కూలడానికి కారణమైంది. ఫ్రెడరిక్ మెర్జ్ సారథ్యంలోని క్రిస్టియన్ డెమొక్రాటిక్ యూనియన్ (సిడియు), మార్కస్ సోడర్ సారథ్యంలోని క్రిస్టియన్ సోషల్ యూనియన్ (సిఎస్‌యు) కూటమి ఈసారి ప్రజాభిమానంగా బరిలో దిగుతున్నాయి. ఈసారి ఈ కూటమికే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఇప్పుడు ఈ ఎన్నికల్లో వలసలు, ఆర్థిక వ్యవస్థ మాత్రమే ప్రధాన అంశాలుగా ఉన్నాయి. జర్మనీ పార్లమెంట్ పీఠం ( బండేస్టాగ్) పై కూర్చునేది ఎవరనే అంశం ఇప్పుడు జర్మనీ అంతటా తీవ్ర చర్చనీయాంశం అవుతోంది.

# కులమనే వ్యర్థవాదన దేనికి?

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, హార్వర్డ్ మెడికల్ స్కూల్, మన హైదరాబాద్‌లోని సిసిఎంబి సంస్థలు, జన్యుపరమైన పరీక్షల ద్వారా కులం చరిత్రను వివిధ ప్రజల్లో ఉన్న జన్యువులను పరీక్షించారు. అండమాన్, నికోబార్‌లోని ఆదివాసులలో మినహా మిగతా వారందరి లో పెద్దగా తేడాలు లేవని తేల్చారు. ఉత్తర, దక్షిణ భారత దేశ ప్రజల మధ్య కొన్ని తేడాలున్నట్లు గమనించారు. కాని కులాల మధ్య పెద్దగా చెప్పుకోదగ్గ మార్పులు లేవని గమనించారు. అంతేకాకుండా భారత దేశంలోని కులాలు అన్ని ఒక దానినొకటి కలిసిపోయాయని తమ అధ్యయనంలో పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం మీద యురేసియా ప్రభావం ఉంటే, దక్షిణ భారత దేశం మీద దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రజల జన్యువులతో కలుస్తున్నాయని తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు. రాహుల్ గాంధీ వంశం గురించి మాట్లాడితే లేదా ఆయన తల్లిదండ్రులు, తాత నాయనమ్మలు గురించి చెబితే ఒకప్పుడు గొప్పగా చెప్పుకునేవాళ్లు. ఎందుకంటే కులం, మతం పట్టింపులు లేకుండా వాళ్లు తమ జీవితాలను పంచుకున్నారని కొనియాడేవాళ్లు. రాజీవ్ గాంధీ క్రిస్టియన్ అయిన సోనియా గాంధీని, రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ కూడా క్రిస్టియన్‌ను వివాహం చేసుకున్నారు. ఇది భారత దేశంలో ఒక మార్గదర్శకమై న జీవన విధానం అభినందించాల్సిందే. అయితే ఇటీవల రాజకీయ ప్రయోజనా ల రీత్యా కులం, మతం స్వచ్ఛత, పవి త్రతల గురించి చర్చ ఎక్కువైంది. ప్రగ తిశీల జీవన విధానాన్ని తప్పుబట్టి ఒక మతాన్ని, కులాన్ని కించపరిచే చర్యలు ఎక్కువవుతున్నాయి. ఆచార్యదేవా ఏమంటివే మంటివి ? జాతి నెపమున సూత సుతునకిందు నిలువ అర్హత లేదందువా ఎంత మాట, ఎంత మాట ఇది క్షాత్ర పరీక్ష కానీ క్షత్రియ పరీక్ష కాదే ఈ డైలాగులు తెలుగు ప్రజలకు ప్రత్యేకించి సాహిత్యాభిలాషులకు సుపరిచితమే. ఈ డైలాగుల సారం, సారాంశం కూడా అందరికీ తెలిసినదే. ఇది పురాణం. కాని ఒక సంఘటన, సందర్భం మనకు ఇది వివరించగలదు. కౌరవులు, పాండవులు తమ అస్త్ర, శస్త్ర విద్య విన్యాసములను ప్రదర్శిసుండగా అక్కడే ఉన్న ఒక యువకుడు కర్ణుడు. కులాన సూతుడు. ఆ అస్త్ర, శస్త్ర పోటీలో పాల్గొనడానికి అనుమతిని అడగగా, కౌరవ, పాండవుల గురువు ద్రోణాచార్యుడు అభ్యంతరం తెలిపిన సందర్భంగా యువరాజు సుయోధనుడు తన ప్రతిఘటనను తెలియజేసిన సందర్భమిది. ఆ రోజుల్లోనే కులంపైన తన ధిక్కార స్వరం వినిపించిన గొప్ప ధీరోధాత్తుడు. అదే భారత దేశంలో కులం స్వచ్ఛతను, పవిత్రతను ప్రశ్నించి, ఈ కులాలన్ని ఏనాడో కలగలిసిపోయాయని, కులం తనకు తాను దడి గట్టుకొని లేదని, అవసరాల రీత్యా అందరూ ఒకరితో ఒకరు కలిసి పోయారని, అందువల్ల కులం, కులం అని కేకలు వేయడం వృథా ప్రయాస అని తన నిరసనను సుయోధనుడు వ్యక్తపరిచాడు. ఆ తర్వాత అనేక మంది ఇదే విషయాన్ని తమ అధ్యయనాలు, పరిశోధనల ద్వారా రుజువు చేశారు. ప్రస్తుతం ఈ పురాణం ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే, ఇటీవల తెలంగాణ రాజకీయాల్లో ఇటువంటి చర్చే మళ్లీ మొదలైంది. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వాళ్లు దీనిని లేవనెత్తారు. పేర్లు ప్రస్తావించడం అనవసరం. ఎందుకంటే, వ్యక్తులు ముఖ్యం కాదు. వాళు ్ళ ప్రస్తావించిన అంశం మనం చూడాలి. ఒక నాయకుడు పేరు ప్రస్తావించి ఆయనదే కులం, ఏ మతం అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని ఉద్దేశించి బహిరంగంగానే ఈ ప్రశ్నను వేశారు. ఆయన హిందువు కాదని, ఆయన తండ్రి పార్సి ముస్లిం అయినందు వల్ల ఆయన ముస్లిం అవుతారని కూడా స్పష్టంగా పేర్కొన్నారు. అయితే దానికి జవాబుగా, కాంగ్రెస్ నాయకులు మరొక చివరికి వెళ్లి రాహుల్ గాంధీ బ్రాహ్మణుడు అని వాదించారు. రాహుల్ గాంధీ వంశం గురించి మాట్లాడితే లేదా ఆయన తల్లిదండ్రులు, తాతనాయనమ్మలు గురించి చెబితే ఒకప్పుడు గొప్పగా చెప్పుకునేవాళ్లు. ఎందుకంటే కులం, మతం పట్టింపులు లేకుండా వాళ్లు తమ జీవితాలను పంచుకున్నారని కొనియాడేవాళ్లు. రాజీవ్ గాంధీ క్రిస్టియన్ అయిన సోనియా గాంధీని, రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ కూడా క్రిస్టియన్‌ను వివాహం చేసుకున్నారు. ఇది భారత దేశంలో ఒక మార్గదర్శకమైన జీవన విధానం అభినందించాల్సిందే. అయితే ఇటీవల రాజకీయ ప్రయోజనాల రీత్యా కులం, మతం స్వచ్ఛత, పవిత్రతల గురించి చర్చ ఎక్కువైంది. ప్రగతిశీల జీవన విధానాన్ని తప్పుబట్టి ఒక మతాన్ని, కులాన్ని కించపరిచే చర్యలు ఎక్కువవుతున్నాయి. గతంలో చాలా మంది జాతీయ స్థాయి నాయకులు, మేధావులు, రచయితలు, కళాకారులు తమ తమ మతాలతో సంబంధం లేకుండా భారతీయులంతా ఒక్కటేనని, అంతేకాకుండా మనమంతా విశ్వ నరులమని ప్రకటించుకున్నారు. కాని ఇటీవల రాహుల్ గాంధీ మీద చేసిన వ్యాఖ్యలు ఏ మాత్రం ఒక హెూదాను, స్థాయిని సూచించడం లేదు. రాహుల్ గాంధీ కులం భారతీయత, మతం సోదరత్వం అంటే తప్పేమీ కాదు. అయితే నాయకులు వాళ్ల వాళ్ల పుట్టుకల మీద, వంశ చరిత్రల మీద కంటే వారి విధానాలను, రాజకీయాలను విమర్శిస్తే బాగుంటుంది. అంతేకాని పుట్టుకల మీద చర్చ చేస్తే అది చవకబారు తనమే అవుతుంది. మనం భారతీయులం. భరతుడు పరిపాలించాడు కాబట్టే మనది భారత దేశం అయిందని ఇప్పటికీ మనం చెప్పుకుంటున్నాం. ఇది నిజం కాదు. అది వేరే సందర్భంగా మనం చర్చించుకోవచ్చు. ఇప్పటి వరకు మనం భరతుని వారసులమని ప్రకటించుకుంటున్నాం. అంటే మన మూల పురుషుడు భరతుడు. ఆయన పుట్టుక ఏమిటి? ఇది కూడా మనందరకు తెలిసిందే. రాజర్షి విశ్వామిత్రుడు పుట్టుకతో క్షత్రియుడు, కర్మేణ బ్రాహ్మణుడు, దేవ వేశ్య మేనకకు పుట్టిన ఆడబిడ్డ శకుంతల. క్షత్రియుడైన దుశ్యంతుడు, శకుంతలకు జన్మించిన వాడు భరతుడు. ఇప్పుడు భరతుడిది ఏ కులం. ఆ పరంపరలో వచ్చిన మనందరిది ఏ కులం? దీనికి కొనసాగింపుగానే ఇటీవల జన్యుపరమైన పరిశోధనల్లో ఇవే విషయాలు వెల్లడయ్యాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్, హార్వర్డ్ మెడికల్ స్కూల్, మన హైదరాబాద్‌లోని సిసిఎంబి సంస్థలు, జన్యుపరమైన పరీక్షల ద్వారా కులం చరిత్రను వివిధ ప్రజల్లో ఉన్న జన్యువులను పరీక్షించారు. అండమాన్, నికోబార్‌లోని ఆదివాసులలో మినహా మిగతా వారందరిలో పెద్దగా తేడాలు లేవని తేల్చారు. ఉత్తర, దక్షిణ భారత దేశ ప్రజల మధ్య కొన్ని తేడాలున్నట్లు గమనించారు. కాని కులాల మధ్య పెద్దగా చెప్పుకోదగ్గ మార్పులు లేవని గమనించారు. అంతేకాకుండా భారతదేశంలోని కులాలు అన్ని ఒక దానినొకటి కలిసిపోయాయని తమ అధ్యయనంలో పేర్కొన్నారు. ఉత్తర భారతదేశం మీద యురేసియా ప్రభావం ఉంటే, దక్షిణ భారత దేశం మీద దక్షిణాసియా, ఆగ్నేయాసియా ప్రజల జన్యువులతో కలుస్తున్నాయని తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు.

# పంచాయతీలు అస్తవ్యస్తం

గ్రామ పంచాయతీల పాలన బాధ్యతను ప్రత్యేకాధికారులకు అప్పగించి ఏడాది పూర్తయింది. అందుకే గ్రామ పంచాయతీలు



అస్తవ్యస్తమయ్యాయి. ఏ గ్రామంలో చూసి నా పారిశుద్ధ్య లోపం కనిపిస్తున్నది. మురుగు, చెత్తా చెదారం పేరుకుపోతున్నది. ఈ ప్రత్యేకాధికారులు తమకున్న రెగ్యులర్ బాధ్యతలతో పాటు ఈ ప్రత్యేక బాధ్యతలు నిర్వహించలేకపోతున్నారు. గ్రామాల్లో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన నర్సరీలకు కనీసం నీళ్లందించే పరిస్థితులు లేవు. కేసీఆర్ తీసుకువచ్చిన స్వచ్ఛత చర్యలను ఎవరూ పట్టించుకోవడం లేదు. వీధుల్లో దోమలు ప్రబలుతున్నాయి. పదేండ్లలో ఉళ్లల్లో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయటం ఊరు బయట చెత్త నిర్వహణను చేపట్టడం వంటివి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది. దీంతో గ్రామాలు పచ్చదనంతో, స్వచ్ఛంగా మారాయి. ట్రాక్టర్ల నిర్వహణ మూలకుపడింది. గ్రామ పంచాయతీ పాలక వర్గాల గడువు ముగిసిన వెంటనే ప్రత్యేకాధికారులను నియమించినప్పటికీ రెండు, మూడు గ్రామాలకు కలిపి ఒకే అధికారిని నియమించటం వల్ల చాలాచోట్ల అధికారులు సంతకాలు చేసి చేతు లు దులుపుకొంటున్నారు. వాళ్ల మాతృశాఖ బాధ్యతలకే పరిమితమై కనీ సం గ్రామ పంచాయతీలను సందర్శించడం లేదు. ట్రాక్టర్లకు చెల్లించాల్సిన రుణాలు సకాలంలో చెల్లించడం లేదు. పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాల నిర్వహణను గాలికి వదిలేశారు. చెత్త డబ్బాలు, ట్రీ గార్డులకు నిధుల్లేక వాటి నిర్వహణ అధ్వానంగా మారింది. పంచాయతీ చెత్త వాహనాలకు డీజిల్‌కు కూడా డబ్బులు చెల్లించలేకపోవటంతో అవి పంచాయతీ కార్యాలయాలకే పరిమితమయ్యాయి. అసలు పంచాయతీ ఖాతాల్లో ఒక్క పైసా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు కేటాయించక పోవడం శోచనీయం 129 మున్సిపల్ కౌన్సిల్స్, 9 కార్పొరేషన్ల పాలకవర్గాల గడువు గత జనవరి 26తో ముగిసింది. గ్రామాల్లో ఉన్న పరిస్థితి కంటే అధ్వానంగా పురపాలక సంఘాలున్నాయి. పారిశుద్ధ్య నిర్వహణ, చెత్త సమస్య పట్టి పీడిస్తున్నది. ఇలా ప్రత్యేకాధికారుల పాలన వల్ల నిధుల కేటాయింపుల్లోనూ స్థానిక సంస్థలకు అన్యాయం జరుగుతున్నది. కేంద్ర ఆర్థికసంఘం మార్గదర్శకాల ప్రకారం ఎన్నికైన పంచాయతీలకే నిధులు విడుదల చేస్తున్నది. 15వ ఆర్థిక సంఘం రాష్ట్రానికి రూ.7,201 కోట్లు కేటాయించింది. ఇందులో 2022లో రూ.1,365 కోట్లు, 2023లో 1,415 కోట్లు కేటాయించింది. 2023-24 ఏడాదికి రూ.1,430 కోట్లు కేటాయించినప్పటికీ రూ.715 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. ఈయేడు మొదటి విడత నిధులు ఇంకా విడుదల కాలేదు. ఈ నిధులు విడుదలవ్వాలంటే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగి పాలకవర్గాలు కొలువుదీరాలి. మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య నేతృత్వంలో రాష్ట్ర ఆర్థికసంఘాన్ని ఏర్పాటుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంఘం నివేదికను ఇప్పటివరకూ ప్రజల్లోకి తీసుకురాకపోవటంతో నిధుల కేటాయింపు జరగలేదు. మొదట అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలు నిర్వహిస్తామన్న రేవంత్ మొదటి ఆరు నెలలు వాటి ఊసే ఎత్తలేదు. ఆ తర్వాత కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు పెంచి నిర్వహిస్తామని చెప్పి ఆ తర్వాత మాట మార్చారు. కేంద్రం ఆమోదిస్తేనే బీసీ రిజర్వేషన్ల పెంపు సాధ్యమని తెలిసి కూడా కావాలనే తాత్సారం చేస్తున్నారు. ఇప్పుడు కులగణన నివేదిక బయటకు వచ్చాక మరో ఆరు నెలల వరకు ఎన్నికలు నిర్వహించే సూచనలు కనిపించడం లేదు. ప్రత్యేకాధికారుల పాలన ఆరు నెలలకు మించకూడ దు. కానీ, ఈ ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజా ప్రాతినిధ్యాన్ని నిరాకరిస్తున్నది. మార్చి, ఏప్రిల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్ సహా ఇతర ప్రవేశ పరీక్షల్లో అధికార యంత్రాంగం తలమునకలయ్యే అవకాశమున్నది. అంటే మరో 4 నెలల వరకు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం లేదు. ఇలాగే ప్రత్యేకాధికారుల పాలనలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కొనసాగితే వాటి పాలన పడకేస్తుం ది. కార్మికుల జీతాలు, పైపుల లీకేజీల మరమ్మతులు, నెల నెలా విద్యుత్తు బకాయిలు చెల్లించే పరిస్థితి లేదు. రాష్ట్రంలోని సుమారు 12,600 గ్రామ పంచాయతీల్లో సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు సహా గెజిటెడ్ అధికారులకు ప్రత్యేకాధికారులుగా బాధ్యతలు అప్పగించారు. వీరికి అసలు పంచాయతీరాజ్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో తెలియదు. అటు తమ బాధ్యతలు నిర్వహించాలా, లేక గ్రామాల్లో బాధ్యతలు చేపట్టాలా వారికి అర్థం కావడం లేదు. కాబట్టి, ప్రభుత్వం ఇప్పటికైనా పంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించాలి. గ్రామాల శుభ్రతకు సరిపడా నిధులు కేటాయించాలి. ఎన్నికలు నిర్వహిస్తేనే కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, నిధులు విడుదలవుతా యి. ఆలస్యం చేసిన కొద్దీ ఆ నిధులు మురిగిపోతాయి.

# ఆ ఘటనపై సిఎం రేవంత్‌కు ఫోన్ చేసిన రాహుల్‌గాంధీ

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంటలోని ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద జరిగిన ప్రమాద ఘటనపై రాహుల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలపై ఆరా తీశారు. కార్మికులు సురక్షితంగా బయటకు వచ్చే వరకు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి రాహుల్ సూచించారు. ఘటన జరిగిన వెంటనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు ఘటనాస్థలికి వెళ్లారని రాహుల్‌గాంధీతో రేవంత్ తెలిపారు. ఎస్‌డిఆర్ఎఫ్ ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొన సాగుతున్నాయని సిఎం రేవంత్ వివరించారు. మరోవైపు ఎస్ఎల్‌బిసి టన్నెల్లో సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతు న్నాయని సిఎం పేర్కొన్నారు. ఇందులో 24 మందితో కూడిన ఆర్మీ బృందం పాల్గొందని రాహుల్‌తో సిఎం రేవంత్ తెలిపారు. సంఘటనా స్థలంలో కూలిన మట్టి, నీటితో సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## జగన్ రాకతోనే మిర్చి రైతుల సమస్యలు తెలిసాయి

విశాఖపట్నం : ఏపీలో కక్ష సాధింపు రాజకీయాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి, వైసీపీనేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. జగన్ నేరుగా వెళ్లి మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారని తెలిపారు. ఆ పర్యటన తర్వాతే మిర్చి రైతులు సమస్య ప్రభుత్వానికి తెలిసిందని అన్నారు. ఢిల్లీలో సంబంధిత మంత్రి లేకపోయినా మిర్చి రైతుల సమస్యలు కోసం మాట్లాడటానికి వెళ్తున్నామని సీఎం చంద్రబాబు ఎలా చెబుతారని ప్రశ్నించారు. జగన్ వెళ్తే కానీ మిర్చి రైతులు ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియలేదా అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి రైతులు, వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. మిర్చి రైతుల సమస్యలు తెలుసుకోవడానికి జగన్ వెళ్తే ఈల్లీగల్ యాక్టివిటీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తమరి మ్యూజికల్ నైట్‌కు వెళ్లడం ఏ ఆక్టివిటీ అవుతుందని నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ప్రాధాన్యం లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. భూ కుంభకోణాలపై వేసిన సిటీ నివేదికను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆది ఏ ప్రభుత్వ హయాంలో జరిగిన నివేదిక బయటపెట్టాలన్నారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యక్తిగత అజెండాతో మాట్లాడుతున్నారని విమర్శించారు. వ్యక్తిగత ఎజెండాలకు రాజకీయాల్లో తావులేదని చెప్పారు. జగన్మోహన్ రెడ్డికి మిర్చి యార్డ్‌కు వెళ్లవద్దని ఎన్నికల కమిషన్ ఏం చెప్పలేదని అన్నారు. కోడి కత్తి కేసులో జగన్మోహన్ రెడ్డి హాజరకాకపోతే కోర్టు నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. గ్రూప్ 2లో రోస్టర్ విధానంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. అభ్యర్థులకు ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ హామీలు పూర్తిగా అమలు చేయడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

## సజ్జల కుటుంబ సభ్యుల భూముల సర్వే

### 55 ఎకరాల వరకు ప్రభుత్వ, అటవీ భూముల ఆక్రమణ

కడప : వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యుల ఎస్టేట్ భూములపై అధికారుల బృందం సర్వే చేపట్టింది. ప్రభుత్వ, అటవీశాఖ భూములను ఆక్రమించారనే అభియోగాలపై సమగ్ర సర్వే నిర్వహించారు. వైఎస్ఆర్ జిల్లా సీకే దిన్నె మండలంలో చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారి పక్కన ఉన్న భూముల్లో రెవెన్యూ, అటవీశాఖ, ల్యాండ్ సర్వేయర్ల బృందాలు సర్వే చేపట్టాయి. సజ్జల కుటుంబానికి ఉన్న 146 ఎకరాల్లో 55 ఎకరాల వరకు అటవీ భూమి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు.సజ్జల కుటుంబ సభ్యులైన సజ్జల సందీప్‌రెడ్డి 71.49 ఎకరాలు, సజ్జల జనార్దన్‌రెడ్డి 16.85 ఎకరాలు, వై.సత్యసందీప్‌రెడ్డి 21.46 ఎకరాలతో సహా సజ్జల విజయకుమారి తదితరులకు మొత్తం 146.75 ఎకరాల భూమి ఉన్నట్లు లెక్కించారు. ఇందులో 55 ఎకరాల వరకు ప్రభుత్వ, అటవీ భూములను ఆక్రమించినట్లు గతంలో చేపట్టిన రెవెన్యూ సర్వేలో తేలింది. ఇందులో తమ శాఖ భూములు లేవని అటవీ శాఖ వాదిస్తోంది. రెవెన్యూ శాఖ మాత్రం ఉన్నట్లు రికార్డులు చూపిస్తోంది. సమగ్ర సర్వే చేసి హద్దులు గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో అధికారులు సర్వే చేపట్టారు.

## ఇంగ్లీష్ భాష పరీక్ష స్కోర్‌పై వ్యతిరేక ప్రభావం చూపుతుందన్న భావన

### పియర్సన్ సర్వే నివేదిక

న్యూఢిల్లీ : భారత్‌లో ఇంగ్లీష్ భాష పరీక్షకు హాజరయ్యేవారిలో 62 శాతం మందికిపైగా తమ భారతీయ యాస తమ భాషా పరీక్షపై వ్యతిరేక ప్రభావం చూపుతుందని భావిస్తుండగా, ఒక వ్యక్తి పాత్ర ఉన్నప్పుడు తమ ఆహార్యం తమ పరీక్ష స్కోర్‌ను ప్రభావితంచేయవచ్చునని 74 శాతం మందికిపైగా అభిప్రాయం వ్యక్తం చేశారని పియర్సన్ సర్వే నివేదిక వెల్లడించింది. అధ్యయనం, పని, వలస వీసాల కోసం పియర్సన్ ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించిన సామాజిక భావన సర్వే నుంచి నివేదిక ఆ ఫలితాలను వెల్లడించింది. ముఖ్యంగా చూపులు,యాసలు, ఆహార్యాలకు సంబంధించిన పరీక్షార్థుల భావనలను నివేదిక వెల్లడిస్తూ, అభ్యర్థుల పరిజ్ఞానం, సామర్థ్యాలపై ప్రధానంగా దృష్టి పెట్టే నిష్పాక్షిక విధానాలు అనుసరించవలసిన ఆవశ్యకత ఉందని నివేదిక సూచించింది. పని, చదువు లేదా వలస అవసరాలకోసం ఇంగ్లీష్ ప్రావీణ్యం పరీక్షకు హాజరైన లేదా హాజరు కావాలని అనుకుంటున్న వెయ్యి మంది అభ్యర్థులపై చేసిన సర్వే ఆధారంగా ఆ ఫలితాలు వెలువరించారు.ఒక వ్యక్తి ప్రమేంతో ఇంగ్లీష్ భాష పరీక్ష అనుభవం బాగుందని 96 శాతం మంది అభ్యర్థులు తెలిపారు. సర్వే ప్రకారం, 59 శాతం మంది అభ్యర్థులు తమ చర్మం రంగు ఆధారంగా తమ పట్ల విభిన్నంగా ప్రవర్తిస్తారని భావిస్తున్నారు. లేత రంగు చర్మం ఉన్నవారి పట్ల అనుకోకుండా సానుకూలత ప్రకటించవచ్చుననే భయాన్ని వారు వ్యక్తం చేశారు. తాము దుస్తులు ధరించే తీరు తమపై తప్పుడు అభిప్రాయం కలిగించగలదని దాదాపు 64 శాతం మంది భావిస్తున్నారు. ముఖ్యంగా మహారాష్ట్రలో పరీక్షార్థుల్లో ఈ భావనలు బలంగా ఉన్నాయి. అక్కడ 67 శాతం మంది ఆ భావనతో ఉన్నారు. ఉద్యోగ బాధ్యతలు, విద్య నేపథ్యం కూడా ప్రజల పట్ల ప్రవర్తనను ప్రభావితం చేస్తాయని భయపడుతున్నారు.ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్రలలో పది మంది అభ్యర్థుల్లో ఏడుగురు తమకు ప్రతిష్ఠాకర ఉద్యోగం లేదా గట్టి విద్యా నేపథ్యం ఉంటే తమను మరింత గౌరవంగా చూస్తారని విశ్వసిస్తున్నారు. సర్వే ప్రకారం, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, తమిళనాడులలో ఐదుగురిలో ముగ్గురికి పైగా (63 శాతం మంది)ఇంగ్లీష్ మాట్లాడేటప్పుడు తమ భారతీయ యాసలను తొలగించడం పరీక్ష స్కోర్లపై సకారాత్మక ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. బయటకు కనిపించే తీరు కూడా ఫలితాలను ప్రభావితం చేస్తుందని భావిస్తున్నారు. పంజాబ్‌లో ఆ భావన చాలా బలంగా ఉన్నది. ఆ రాష్ట్రం నుంచి 77 శాతం మంది అభ్యర్థులు తమ ఆహార్యం తమ మాట్లాడే పరీక్ష ఫలితాలను ప్రభావితం చేయగలదని భావిస్తున్నారు.



## త్రిషతోనే కాదు ఆమె కుమార్తెతోనూ సినిమా స్కూల్‌కు వెళ్తా

కమల్ హాసన్ సినిమా అనే స్కూల్‌కు హీరోయిన్ త్రిష తోనే కాదని, ఆమె కుమార్తెతో కూడా కలిసి వెళ్తానని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ అన్నారు. సినిమా అనే స్కూల్‌కు హీరోయిన్ త్రిష తోనే కాదని, ఆమె కుమార్తెతో కూడా కలిసి వెళ్తానని ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ అన్నారు. చెన్నైలో తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో కమల్ హాసన్, త్రిష పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'థగ్‌లైఫ్' మూవీలో కమల్‌తో కలిసి నటించిన అనుభవంపై త్రిష స్పందిస్తూ.. 'థగ్‌లైఫ్' చిత్రంలో నటించడం గొప్ప అనుభవంగా భావిస్తున్నా అన్నారు. కమల్ హాసన్ వద్ద అనేక విషయాలు నేర్చుకున్నానని, ఆయనతో కలిసి ఒక పాఠశాలకు వెళ్ళిన అనుభూతిని పొందానని త్రిష చెప్పారు. ఆ స్కూల్‌లో అనేక విషయాలు తెలుసుకున్నాని తెలిపారు. ఈ సందర్భంగా కమల్ స్పందిస్తూ.. 'నిజమే.. నేను త్రిషతో కలిసి స్కూల్‌కు వెళ్ళాను. అక్కడ అనేక విషయాలు నేర్చుకున్నాం. గురుస్థానం అనేది నాకొద్దు. అది దివంగత కే బాలచందర్‌తోనే ఉండిపోనివ్వండి' అన్నారు. తాను ఎల్లవేళలా ఒక విద్యార్థిగానే ఉండేందుకు ఇష్టపడతానని, త్రిషతో కలిసి స్కూలుకు వెళ్ళా నని కమల్ చెప్పారు. ఆ తరువాత ఆమె కుమార్తెతో కూడా పాఠశాలకు వెళతానని అన్నారు. సినిమా అనేది చాలా పెద్దదని, తాను 5వ తరగతి వరకు మాత్రమే నేర్పించగలనని వ్యాఖ్యానించారు. పీహెచ్‌డీ స్థాయికి నేను నేర్పించలేనని, ఆ స్థాయిలో నేను నేర్చుకోలేదని అన్నారు. సినిమా అనేది అనేక విషయాల సమ్మేళనమని పేర్కొన్నారు.





## సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో టబు

'కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను' అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంత మైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది.కథ విన్న వెంటనే... ఎలాంటి సందేహం లేకుండా సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రలో నటించడానికి అంగీకరించాను అంటోంది బాలీవుడ్ సీనియర్ నాయిక టబు. ఎంతో మంది అగ్రతారల సరసన నటించి మెప్పించిన ఈ భామ.. త్వరలో 'డ్యూన్:ప్రాఫెసీ' అనే హాలీవుడ్ వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. విజయవంతమైన 'డ్యూన్' వెబ్‌సిరీస్‌కి ప్రీక్వెల్‌గా డెనిస్ వి÷-లలెనెయువ్ రూపొందిస్తున్న సిరీస్ ఇది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ఇందులోని తన పాత్ర గురించి కొన్ని ఆసక్తికర సంగతులను పంచుకుంది. ఇందులో సిస్టర్ ఫ్రాన్సెస్కా పాత్రను పోషించడం మంచి అనుభవం. ఈ పాత్ర కోసం నన్ను సంప్రదించినప్పుడు ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా అంగీకరించాను. బలమైన, తెలివైన, ఆకర్షణీయమైన పాత్ర ఇది. ఒక నటికి ఇలాంటి పాత్రల్లో నటించినప్పుడు చాలా సంతృప్తిగా ఉంటుంది. మునుపెన్నడూ ఇలాంటి భిన్నమైన పాత్రను పోషించలేదు. ఇది ఈ సిరీస్‌కే ప్రధాన ఆకర్షణగా నిలుస్తుంది. ఇలాంటి ఓ గొప్ప కథతో ప్రేక్షకులను పలకరించడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చింది. మనిషి మనుగడకు ముప్పు తెచ్చే శక్తులతో హర్కొనెస్ సిస్టర్స్ ఎలా పోరాడారనే కథాంశం ఆధారంగా దీన్ని రూపొందించారు.





## ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో ప్రశంసలు

భారతీయ సినిమా స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పిన చిత్రం 'ఆర్ఆర్ఆర్'. ఈ సినిమాతో రామ్ చరణ్ , ఎన్టీఆర్‌లకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. పలువురు హాలీవుడ్ ప్రముఖులు గతంలో ఈ సినిమాను ప్రశంసించగా.. తాజాగా ఫ్రెంచ్ హీరో లూకాస్ బ్రావో.. రామ్ చరణ్‌ను మెచ్చుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియోను ఆయన అభిమానులు షేర్ చేస్తున్నారు. దీంతో ఎక్స్‌లో 'ఆర్ఆర్ఆర్' పేరు దేశవ్యాప్తంగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఆర్ఆర్ఆర్'లో మెయిన్ హీరో రామ్ చరణ్ నటన అద్భుతం. ఎంట్రీ సీన్, ఎమోషనల్ సన్నివేశాల్లో బాగా నటించారు. యాక్షన్ సీక్వెన్స్‌లలోనూ ఆకట్టుకున్నారు' అని ప్రశంసించారు. ఎస్.ఎస్.రాజమౌళి ( దర్శకత్వంలో రామ్‌చరణ్, ఎన్టీఆర్ కథానాయకులుగా నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా '2022లో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.1300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఆస్కార్ అవార్డుల్లోనూ సత్తా చాటిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో సిద్ధమవుతోంది. ఇందులో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నట్లు సమాచారం. కియారా అడ్వాణీ హీరోయిన్‌గా కనిపించనుండగా.. అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.



## మరో సినిమాపై చిరు దృష్టి

కథానాయకుడు చిరంజీవి ప్రస్తుతం 'విశ్వంభర'తో సెట్స్‌పై గడుపుతున్న సంగతి తెలిసిందే. వశిష్ఠ తెరకెక్కిస్తున్న ఈ సోషియో ఫాంటసీ థ్రిల్లర్ ఇప్పటికే ముగింపు దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలోనే దీని తర్వాత చిరు చేయనున్న ప్రాజెక్ట్ ఏదన్నది అందరిలో ఆసక్తి రేకెత్తిస్తోంది. అయితే ప్రస్తుతం సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం మోహన్‌రాజా దర్శకత్వంలో చిరు ఓ సినిమా చేసేందుకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. దీనికి బి.వి.ఎస్ రవి కథ అందిస్తున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ స్క్రిప్ట్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయని.. ఈ ఏడాదిలోనే ఈ చిత్రాన్ని పట్టాలెక్కించనున్నారని వార్తలొస్తున్నాయి. నిర్మాతగా చిరు తనయ సుస్మిత కొణిదెల వ్యవహరించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నెల 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌పై స్పష్టత వచ్చే అవకాశముంది.



## బాలివుడ్‌పై కన్నేసిన శ్రీలీల

కథల ఎంపికలో జోరు చూపిస్తోంది అందాల తార శ్రీలీల. ఇప్పటికే 'భగవంత్ కేసరి', 'గుంటూరు కారం' లాంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన ఈమె.. ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన నటనను నిరూపించుకోవడానికి సిద్ధమైంది. బాలీవుడ్ కథానాయకుడు సిద్దార్థ్ మల్హోత్రా 'మిట్టి' అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. బల్వీందర్ సింగ్ దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పుడీ సినిమాలో కథానాయికగా శ్రీలీల ఎంపికైనట్లు సమాచారం. 'కుటుంబ భావోద్వేగాలతో కూడిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రమిది. ఈ కథ విన్న వెంటనే సిద్దార్థ్ సరసన నటించడానికి అంగీకారం తెలిపింది శ్రీలీల. ఈ చిత్రంతో తన బాలీవుడ్ ప్రయాణం ప్రారంభం కాబోతున్నందుకు చాలా ఉత్సాహంగా ఉందీమె. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ దశలో ఉన్న ఈ సినిమా చిత్రీకరణను అక్టోబరులో మొదలు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నార'ని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం 'రాబిన్‌హుడ్', 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమాలతో బిజీగా ఉంది శ్రీలీల.



## తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన రజిషా విజయన్

తనదైన నటనతో తమిళంతో పాటు తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది రజిషా విజయన్. కోలీవుడ్ స్టార్ కార్తి హీరోగా నటించిన 'సర్దార్' చిత్రంలో ఆమె పోషించిన పాత్రకు మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం తెరకెక్కుతోన్న 'సర్దార్2'లోనూ రజిషా కీలక పాత్ర పోషిస్తోందని మేకర్స్ గురువారం ప్రకటించారు. ఆమెకు వెల్‌కమ్ చెబుతూ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పిఎస్ మిత్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఎస్ జే సూర్య మరో ప్రముఖ పాత్ర చేస్తున్నాడు. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ లక్ష్మణ్ కుమార్ నిర్మిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుగుతోందని, భారీ బ్జడెట్‌తో రూపొందిస్తున్నట్టు నిర్మాత తెలియజేశారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. రెండేళ్ల క్రితం వచ్చిన 'సర్దార్' సక్సెస్ అందుకోవడంతో సీక్వెల్‌పైనా అంచనాలు ఏర్పడ్డాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com